Vol. I

Book - 3

27th June, 1984
(Wednesday)
6 Ashadg, 1906, S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

		Pages
1.	Oral Answers to Questions	221
2.	Business of the House	248
3.	Matter Under Rule 329 Re: Non-Payment of Excise Rentals By The Arrack Contractor of Guntur	249
4.	Condolence Motion Re: Demise of Sri R. Venkateswara Rao, Former Member of the Andhra Pradesh Legislative Assembly	260
	Re: Demise of K. Anthaiah, Former Member of the Andhra Pradesh legislative Assembly	261
5.	Calling Attention Matter Re: Killing of Two Police Personnel by the Decoits on 14-6-1984 while trasit from Warangal jail to Nalgonda	261
6.	Business of the house	263
7.	Calling Attention Matter Re: Rise of Price of Milk by the Andhra Pradesh Dairy Development corporation.	269
8.	Papers laid on the table	279

(Contd. on 3rd Cover)

Printed by the Director of Printing, Government of Andhra Pradesh
At Janatha Printers, ONGOLE.

THE
ANDHRA PRADESH LAGISLATIVE ASSEMBLY
PRINCIPAL OFFICERS

Speaker :	......	Sri T . Satyanarayana
Deputy Speaker :	......	Sri A.Bheem Reddy
Panel of Chairman	......	1. Sri D. Narayana Swamy 2. Sri E. Vasudeva Rao 3. Sri M. M. J. Thomas Chowdary 4. kumari K. Prasuna 5. Sri Mandali VenKata Krishna Rao 6. Sri P. Ramachandra Reddy
Secretary	......	Sri E. Sadasiva Reddy
Deputy Secretaries	......	Sri C. VenKatesan Sri N. Pattabhi Rama Rao
Assistant Secretaries	......	1. Sri P. Satyanarayana Sastry 2. Sri P . V . K . LN. V . Raghava sarma 3. Sri K.V.N . Appa Rao 4. Sri V. V. Subrahmanyam 5. Sri V V. Bhaskara Rao 6. Sri S. Suryanarayana Murthy
Chief Reporter	......	Smt. M. V. S. JayalaKshmi

CONTENTS — (Contd.)

	Pages
Paper Placed on the Table	280
Presentation of the Report of the Select Committee on the Hindu Succession (Andhra Pradesh (Amendment) Bill. 1983.	280
Announcement	281
Re: Fixation of Time for the receipt of Amendments to the Hindu Succession (A.P. Amendment Bill, 1983	
Government Bills	
Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupation) Amendment Bill, 1983 (Passed)	281
Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1983 (Passed)	292
Code of Criminal Procedure (Andhra pradesh Amendment) Bill, 1984 (Referred to Select Committe)	308

—:—

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Third Day of the Fifth Session of
the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday the 27th June, 1984

The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

HYDEL POWER

21—

★1036-Q.—Smt. K Prabhavathamma (Rajampet) :— Will the Minister for the Finance and Power be pleased to state :

(a) the total Hydel Power generated during the peak period and during the lean period in our State during 1981-82 and 82-83 years ;

(b) the total power generated by sources other than Hydel generation ; and

(c) the various measures taken by our Government to step up power generation in our State in coming four years ?

విద్యుచ్ఛక్తి మరియు ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ నాదెండ్ల భాస్కరరావు) :—

(ఎ) 1981–82, 1982–83 సంవత్సరాలలో అధికోత్పత్తి కాలంలోను, అల్ప ఉత్పత్తి కాలంలోను ఉత్పత్తి అయిన మొత్తం జల విద్యుచ్ఛక్తి వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

అధిక ఉత్పత్తి కాలం (జూలై నుండి నవంబరు వరకు)		అల్ప ఉత్పత్తి కాలం (డిసెంబరు నుండి జూన్ వరకు)	
1981–82	1982–83	1981–82	1982–83
1852 మి. యూనిట్లు	2106 మి. యూనిట్లు	2132 మి. యూనిట్లు	25.67 మి. యూనిట్లు

(బి) 1981_82లో 5093 మి. యూనిట్లు, 1982_83లో 5564 మి.యూనిట్లు థర్మల్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అయింది.

(సి) 1983_84 నుండి 1986_87 వరకు అంటే 4 సంవత్సరాల కాలంలో, ఈ క్రింది పవరు స్టేషన్లలో పని ప్రారంభించడం ద్వారా 1155 మెగావాట్ల మొత్తం శక్తిని పెంచడానికి కార్యక్రమం రూపొందించడమయింది.

1983_84

శ్రీశైలం 3, 4 యూనిట్లు	220 మెగావాట్లు
నాగార్జునసాగర్ పంప్డ్ స్టోరేజి పథకం, రెండవ దశ 1 వ యూనిటు	100 మెగావాట్లు
నాగార్జున సాగరు కుడి కాల్వ పవర్ హౌస్, 2వ యూనిటు	30 మెగావాట్లు
డొంకరాయి పవర్ హౌస్	25 మెగావాట్లు

1984_85

నాగార్జునసాగర్ పంప్డ్ స్టోరేజీ పథకం 2వ దశ _ 2, 3 యూనిట్లు	200 మెగావాట్లు
బలిమెలలోని ఆంధ్రప్రదేశ్ పవర్ హౌస్	60 మెగావాట్లు

1985_86

శ్రీశైలం, 5, 6 యూనిట్లు	220 మెగావాట్లు

1986_87

విజయవాడ 2వ దశ _ 1 వ యూనిటు	210 మెగావాట్లు
శ్రీ శైలం 7వ యూనిటు	110 మెగావాట్లు

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్) :— అన్ని మెగావాట్లలోనన్నా చెప్పండి. లేదా మిల్లి యూనిట్లలోనన్నా చెప్పండి. మాకు అర్థం కావాలికదా?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— పర్వాలేదు. ఇలా చెప్పడానికి కారణం. రాబోయేకాలంలో మనం వేసుకున్న ప్రోగ్రామ్‌ను మెగావాట్లలో వేసుకున్నాము. ఇంత వరకూ 1981_82 లోనూ 1982_83లోనూ డిఫరెంటు సెక్షన్సు ఏ విధంగా ప్రొడ్యూస్ చేసింది. మిల్లి యూనిట్లలో వ్రాసి వుంది. రాబోయే నాలుగు సంవత్సరములలో వేసుకున్న ప్రోగ్రాము మెగావాట్లలో లెక్కలు ఇచ్చారు.

శ్రీ సి. జగన్నాథరావు (నర్సాపూర్) :— ఈ విద్యుత్ పంపిణీలో ప్రభుత్వం ప్రగతి సాధిస్తున్నదనేది ఎవరూ కాదనలేము. కానీ ఈ జల విద్యుత్ ఉత్పత్తి కానీ థర్మల్‌స్టేషన్ ఉత్పత్తి కాని రాష్ట్రం అంతటికి సమానంగా పంపిణీ చేయడానికి ప్రభుత్వం చేపట్టుతున్న కార్యక్రమాలు ఏమిటి? స్టేట్ గ్రిడ్ అనేది స్థాపితం అయింది. ప్రొడక్షన్ ఎక్కడయినా రాష్ట్రంలో అంతటికీ వ్యవసాయ అవసరాలకు, ఇండస్ట్రీ అవసరాలకు అందించడానికి కానీ, ఇటీవల లో వోల్టేజ్ వలన చాలా నష్టం జరిగిందని చాలా మంది సభ్యులు కూడా తెలియజేశారు. ముఖ్యంగా 5, 6 జిల్లాలకు తెలంగాణా రాయలసీమ జిల్లాల్లో అనేక లక్షల రూపాయలు నష్టం జరిగింది. స్టేట్ గ్రిడ్ అనే లైను నిజామాబాదు, వరంగల్, కరీంనగర్ జిల్లాలకు లేదు. దానికి ప్రభుత్వం దగ్గర ప్రతిపాదనలు ఉండే వివరాలు అందిస్తారా?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— మొన్న జరిగిన ఇబ్బంది ఇక ముందు రాదు అని ఆఫీసర్స్ చెబుతున్నారు. కనుక కొంత నమ్మడానికి వీలుస్తుంది. కారణం చెబుతాను. శ్రీశైలంలో వచ్చిన క్రస్ట్ గేట్ల వలన ఈ ప్రొడక్షన్ పెంచుకుంటున్న కారణంగా వి. టి. ఎస్.లో థర్మల్ స్టేషన్ రెండవ భాగం పెట్టుకోవడం కారణంగా, నాగార్జునసాగర్ కొత్త పథకం అమలు చేయడం కారణంగా మొన్న జరిగిన పొరపాటు మళ్ళీ జరగడానికి వీలు తక్కువగా వున్నదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. స్టేట్ గ్రిడ్‌లో ఉన్నది కదా, పంపిణీ విధం ఎలా ? డిమాండును బట్టి పంపిణీకి ఏ సంవత్సరం ఎన్ని పంపుసెట్లు ఇవ్వాలో, ఏ జిల్లాకు ఎంత ఇవ్వాలో, ఆలోచన చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా అన్నిటికంటే ఎక్కువ పంప్స్ తీసుకున్నారని చెబుతున్నారు. ఆంధ్ర ఏరియాలో, చిత్తూరు జిల్లాలో తీసుకున్నారు. ఆ యా ప్రాంతాలలో వున్న డిమాండును చూచి, ఎక్కడ అదర్ సోర్స్ లేవో, ఎక్కడ నీటి వనరులు లేవో ఆ ప్రాంతాలకు ఎక్కువ ప్రాధాన్యత నిచ్చి మొన్న జరిగిన పొరపాటు జరగకుండా వుండడానికి సాధ్యమయినంతవరకూ చూస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— వచ్చే నాలుగు మూడు సంవత్సరాలలో వుత్పత్తి ఎక్కువ వుంటుంది అని చెబుతున్నారు. మరొక విషయం. 1981-82 లో అధిక వుత్పత్తి కాలంకన్నా అల్ప వుత్పత్తి కాలంలో ఎక్కువ వుత్పత్తి అయినట్లుగా వుంది. అలా జరగడానికి కారణం ఏమిటి ? మన రాష్ట్రంలో తలసరి వాడకం చాలా తక్కువ వున్నది. దీనిని పెంచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ? నల్లగొండ జిల్లాలో 20 వేల వ్యవసాయ బావులకు 3, 4 సంవత్సరముల క్రిందట అప్లికేషన్స్ పెడితే ఈ సంవత్సరం 5 వేల బావులకు ఇస్తాము అన్నారు కానీ మెటీరియల్, ఇవ్వ లేని స్థితిలో వున్నారు. వాడకాన్ని పెంచడానికి పంపిణీ సక్రమంగా జరగడం లేదు. వుత్పత్తి వున్న స్థానంలో పంపిణీ వుండడం లేదు. దీనికి మంత్రిగారు తీసుకునే చర్యలు ఏమిటి ?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— వారు చెప్పిన దానిలో కొంత యదార్థం వుంది కాదనడం లేదు. వుత్పత్తి చేస్తున్న రీతిలో మనం పంపిణీ చేయడంలేదు అని చెప్పేదానిలో పూర్తిగా ఏకీభవించకపోయినా కొంత యదార్థం వుందని చెప్పక తప్పదు. దీనిని మెరుగుపరచడానికి సబ్‌స్టేషన్స్ పెట్టాలని నిర్ణయం చేసి మనం కేటాయించిన డబ్బును ఈ బోర్డువారు సబ్‌స్టేషన్ కండక్టర్సుకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి కనక్షన్స్ ఎక్కువ చేయాలనేవుద్దేశంతో ప్రభుత్వం ఇచ్చినఆర్డరును వారు అమలు చేస్తున్నారని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ప్రతి 15 రోజులకు ఒక్కొక్క సబ్‌స్టేషన్ ఓపెన్ చేయడానికి సిద్ధంగా వున్నాయని ఆఫీసర్సు చెప్పారు.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— సబ్‌స్టేషన్స్ ఎన్ని పెంచుతున్నారని కాదు తలసరి వాడకం పెంచమని. కనక్షన్సు ఎక్కువ ఇస్తే తలసరి వాడకం ఎక్కువ వస్తుంది. ఏ సంవత్సరానికి ఎన్ని పెంచబోతున్నారని నేను అడిగాను.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— భారతదేశంలో ఎలక్ట్రిసిటీ సప్లయి చేయడంలో మన రాష్ట్రం మూడవ స్థానంలో వుంది. క్రిందటి సంవత్సరం 40 వేల కనక్షన్సు వుంటే ఈ సంవత్సరం 65 వేలు చేస్తున్నాము. ఈ విధంగా మనకు వున్న వనరులను బట్టి, నిధులనుబట్టి సౌకర్యం కలుగజేస్తున్నాము. 40 వేలు నుంచి 65 వేలు చేస్తున్నాము. అంటే 25 వేలు పెరిగింది. ఇది తలసరి వాడకం కాదా?

శ్రీ యన్. వెంకటరత్నం (గుంటూరు-2) :— అధ్యక్షా, మనం విద్యుత్ వుత్పాదన చేసుకోవడంలో సరియైన పద్ధతిలో పెడుతున్నాము. అయితే మన విద్యుత్ కాకుండా సెంట్రల్ గ్రిడ్ నుంచే కొంత వాటా రావాలి. 1970 ఒప్పందం ప్రకారం ఏ రాష్ట్రంలో అయితే విద్యుత్ వుత్పత్తి అవుతుందో ఆ రాష్ట్రానికి ఒక 10 శాతం, తతిమ్మా రాష్ట్రాలకు కొంత పంపిణీ చేస్తారని తమిళనాడు వారు ఈ మధ్య చేస్తున్న ప్రకటనను బట్టి నైవేలీలోకానీ, కల్పాంకంలో కానీ ఫస్టు యూనిటు విద్యుత్ అంతా యిస్తామని, సెకండ్ యూనిట్‌లో ఒక 50 శాతం మాత్రం ఆ రాష్ట్రానికి ఇస్తామని ఇందిరాగాంధీగారు మనకు ప్రామిస్ చేశారని తమిళనాడువారు ప్రకటన చేశారు. స్పెషలిస్టులు కూడా వచ్చి క్లియర్ చేశారు. పైగా ఎన్. టి. పి. సి. మన రామగుండం దానిలో 1100 ల మెగావాట్లు రావాలని తమిళనాడు వారు క్లెయిమ్ చేస్తున్నారు. వారు ఇందులో 1100 మెగావాట్లు క్లెయిమ్ చేసినప్పుడు కేంద్ర ప్రభుత్వం గ్రిడ్‌నుంచి మనకు రావలసిన వాటా ఎంత? అందులో ఇప్పుడు ఎంత వస్తున్నది. తతిమ్మాది రావడానికి కృషి చేయవలసి వుంది..

శ్రీ ఎన్. భాస్కరరావు :— అధ్యక్షా, దీని విషయంలో అనేక వుత్తర ప్రత్యుత్తరాలు కేంద్రం వారితో నడిపించడం జరిగింది. వారు చెప్పినది యదార్థమే. పేపర్‌లో నేనుకూడా చూశాను. అక్కడ కేంద్ర మంత్రిగారు వున్న సభలో నైవేలిలో కల్పాకం యూనిట్ మొత్తం తమిళనాడుకే చెందాలి, ఇంక ఎవరికీ

చెందడానికి వీలులేదని వారన్నారని ఒక రెస్పాన్సిబుల్ 'హిందూ' పేపర్ వారు వ్రాసి నప్పుడు నేను చదివాను. అందుకు కారణంగానే మూడు రోజుల క్రితమో, నాలుగు రోజుల క్రితమో శ్రీ శివశంకర్‌గారు (ఎనర్జీ మంత్రిగారు), నేను ఇక్కడ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ స్కీమ్స్‌నొకదానిని ఓపెన్ చేస్తున్న సందర్భంలో నా ప్రిపేర్ ఉపన్యా సంలో మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యాన్ని కేంద్రంలో ఉన్న మంత్రికి తెలియజేయాలని ఈ రెండు విషయాలు మనవి చేయడం జరిగింది. కల్పాకం నుంచి మాకు షేర్ లేదని వారంటున్నారు. కేంద్రం ఇచ్చిన ఆ ఫార్ములా అందరికీ అప్లై అవుతుందిగదా. మాకు కట్టిన రామగుండానికి అప్లై అయినప్పుడు కల్పాకంకు ఎందుకు అప్లై కాదు ? మాకు అప్లై కావాలిగదా. సూపర్ థర్మల్ స్టేషన్స్‌కన్నిటికి అని చెప్పినప్పుడు ఫార్ములా ఈక్వల్‌గా అందరికీ అప్లై చేయడం జరుగుతుంది. కల్పాకంలో షేర్ ఆంధ్రకు రావలసి వస్తుందని వారు స్పష్టంగా చెప్పడం జరిగింది. అలాగే రేటు విషయంలో నేను వారిని అడిగాను. ఉత్తర భారతదేశంలో కొన్ని సూపర్ థర్మల్ స్టేషన్స్‌లో ఒక్కొక్క యూనిట్‌కు 30 పైసల చొప్పున కలెక్టు చేసి సప్లయి చేస్తున్నప్పుడు, ఇక్కడ మన రామగుండం నుంచి ఒక్కొక్క యూనిటుకు 50 పైసలో, 60 పైసలో కలెక్టు చేసి సప్లయి చేయడంలో అర్థంలేదు. మాకు ఎందుకు ఇలా చేశారు ? ఇది మంచిది కాదు. నేషనల్ ఇంటిగ్రేషన్ దానిలో ఆ విధంగా ఆలోచన చేసినా కూడా ఇది పొరపాటు అవుతుంది. సమన్వయంగా ఆలోచన చేసి కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణమైన సమాధానం చెప్పాలని అదే సభలో నేను అడగడం జరిగింది. వారు దానిని కూడా రెడ్యూస్ చేస్తామని చెప్పారు. కార ణం ఏమంటే ఆనాడు ప్రపంచ బ్యాంక్ వారిచ్చిన డబ్బును, ఇప్పుడు వారిచ్చిన కండి షన్స్‌నుబట్టి అక్కడ సూపర్ థర్మల్ స్టేషన్‌లో రేటును నిర్ణయం చేసాము. కనుక ఇప్పుడు ఈ విధంగా జరిగింది. కానీ దానిని మార్పుచేసి ఎంతవరకు రెడ్యూజ్ చేయాలనో అంతవరకు రెడ్యూజ్ చేస్తామని కూడా ఎనర్జీ మంత్రిగారు చెప్పడం జరిగింది. వారి దగ్గరనుంచి రావలసినది ఇక్కడ వస్తుంది. మన రామగుండం నుంచి కూడా అదే ఫార్ములా అప్లయి చేస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. పర్సెంట్ అడుగుతున్నారు. పర్సెంట్ లెక్కలు ఎగ్జాట్‌గా చూచి చెబుతాను. ఎక్కడ ఏ రాష్ట్రంలో పెట్టారో అక్కడ ఆ యూనిట్ నుంచి 15 శాతం వరకు వస్తుంది. సబ్జెక్టు టు కరెక్షన్. కనుక ఇవన్నీ లెక్కలు వున్నాయి. ఏ రాష్ట్రానికి ఎంత యివ్వ వలసింది, సౌత్‌కు ఎంత యివ్వవలసింది ప్రక్క రాష్ట్రాలకు ఎంత ఇవ్వ వలసింది గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— ఇప్పుడు తమిళనాడు ముఖ్యమంత్రిగారు మాకు

ప్రధానమంత్రిగారు ఈవిధంగా ప్రామిస్ చేశారు. ఆ ప్రామిస్ ప్రకారం మాకు రావాలని అంటున్నారు. కల్పాకం కానీ, నైవేలీ కానీ ఫస్టు స్టేజి అయిపోయింది. సెకండ్ స్టేజ్ ప్రోగ్రెస్ అవుతున్నది. ఫస్టు స్టేజ్‌లో వుత్పత్తి అయిన కరెంటు మనకు వస్తున్నదా? అసలు ఎంత పర్సంటేజ్ వస్తున్నది? ఇప్పుడు రామగుండంలో అన్ని యూనిట్లు కంప్లీటు కాలేదు. రామగుండం నుంచి వాళ్ళకు ఎంత ఇస్తున్నారు? మనకు ఎంత వస్తున్నది?

శ్రీ ఎన్. భాస్కరరావు :— అధ్యక్షా, ప్రధానమంత్రి గారితో వారికి ఏవిధమైన ఉత్తర ప్రత్యుత్తరాలు వున్నవో నాకు తెలియదు కానీ, పేపర్లో వారు అన్న మాట వాస్తవమే. వెంటనే కేంద్ర ప్రభుత్వంవారు, ఎనర్జి సెక్షనువారు దానిని ఖండించారు. ఇది కల్పాకంకు అప్లయి అవుతుందని కేంద్రం నుంచి ఎనర్జీమంత్రి గారు చెప్పారు. కనుక మన ప్రభుత్వంవారు మెదలకుండా వున్నారు. వాస్తవంగా చెప్పాలంటే కల్పాకం నుంచి మనకు కరెంటు ఇంతవరకు రాలేదు. పెద్దపెద్ద లైన్స్ కావాలి. రామగుండంలో ప్రొడ్యూస్ అవుతున్న కరెంటును ఇతర రాష్ట్రాలకు పంపలేక పోతున్నాము. ఇది మన చేతులలో లేదు. ఎన్. టి. పి. సి. వాళ్ళు పంపాలి. వాళ్లుకూడా పంపలేక పోతున్నారు. వాళ్ళకు లైన్స్ లేవు. మన లైన్స్‌లో నుంచి తీసుకువెళ్ళి యివ్వడానికి అవకాశం వుంది. దానిని కూడా ఈ సంవత్సరం వారు వుపయోగించుకోలేదు. రెండు వందల మెగావాట్ల యూనిట్లు మన రాష్ట్రానికి కావాలని అడిగారు కాబట్టి వుపయోగించడం జరిగింది.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— నైవేలీ నుంచి, కల్పాకం నుంచి కరెంటు రావటంలేదని మంత్రిగారు చెప్పారు. బాగానే వుంది....

శ్రీ ఎన్. భాస్కరరావు :— రెండింటినుంచి కూడా రావడంలేదు. మొన్న సభలో కేంద్రమంత్రిని అడిగినప్పుడు అన్ని సూపర్ థర్మల్ స్టేషన్సుకు కేంద్ర ఫార్ములా అప్లయి అవుతుందని నొక్కివక్కాణించటం జరిగింది.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట) :— అధ్యక్షా, ఇక్కడ తలసరి వుత్పత్తి పెరగకుండా వుండడానికి పవర్ స్టేషన్ నిర్మాణ లోపంతోపాటు కండెక్టర్స్, పోల్స్‌లాంటివి వుత్పత్తి చాలా తక్కువగావున్నది. దానిని పెంచడానికి ప్రత్యేకమైనచర్యలుతీసుకుంటే తప్పు లాభంలేదు. ప్రవేటు సెక్టార్‌లోను, పబ్లిక్ సెక్టార్‌లోను ప్రత్యేకమైన చర్యలు ఏమి తీసుకుంటారు? రెండవది మన రాష్ట్రానికే కాకుండా దక్షిణ భారతదేశానికి ఈ విద్యుచ్ఛక్తి వుత్పాదనలో చాలా హెచ్చింపు, లాభకరం కాగలిన అణువిద్యుత్ కేంద్రం నాగార్జున వద్ద నెలకొల్పాలనేది మనం చేస్తున్న ప్రతిపాదన. దానిపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఏమేరకు, ఏ రూపంలో వచ్చింది?

శ్రీ ఎన్. భాస్కరరావు :— అధ్యక్షా, ప్రపథమంగా అణువిద్యుత్ గురించి ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచాయి. నేనే కాకుండా ముఖ్యమంత్రిగారి చేత కూడా మన ప్రభుత్వ విధానాన్ని కోరుకుని వారికి తెలియజేయడం జరిగింది. ఇదివరకు ముఖ్యమంత్రులు కూడా అక్కడి చైర్మను తీసుకువచ్చి ఇక్కడ ఆ సైట్స్ చూపించారు. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ ప్రక్కన వున్న ఇంత మంచి సైట్ భారతదేశంలో ఎక్కడా లేదని వారు నిర్ణయం చేశారు. అయితే వారి నిపుణుల సంఘం వారు రిపోర్టు యిచ్చినా కూడా మరల ఒక నిపుణుల సంఘం వారిని వేస్తామని వారి రిపోర్టువరకు వేసివున్నామని చెబుతున్నారు. ఫండ్స్ కారణంగా స్లోగా వెడుతున్నారని కేంద్రంలోని ఆఫీసర్ చెప్పారు. ఇది నిర్ణయం జరిగితే మాత్రం ఇక్కడ పెట్టాలని వారికి వున్నది. అవకాశం వున్నదని తెలిసింది. మనకుమాత్రం ఇంతవరకు ఆర్డర్సు రాలేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మరి కండక్టర్సును పెంచాలని ఈ సంవత్సరం రెండు వందల కోట్ల రూపాయలు మన బడ్జెట్‌లో పెట్టినాము. వీటిని పూర్తిగా వినియోగించమని, కార్యక్రమాలు సంపూర్ణంగా చేయమని కోరడం జరిగింది. కండక్టర్సు ప్రొడ్యూస్ చేసే కంపెనీలు నిర్ణీత సమయంలో సప్లయి చేయలేకపోతున్నవి. తత్ కారణంగా కొంత యిబ్బంది అవుతున్నది. అయినప్పటికి కూడా ఈ సంవత్సరం పోల్స్‌కాని, కండక్టర్స్ కానీ ఇబ్బంది లేకుండా చేయడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పినారు. అవసరం అయితే మరొకసారి అపోజిషన్ లీడర్స్‌తో మీటింగు పెట్టుకుంటానని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రామచంద్రారెడ్డి (నల్లమడ) :— అధ్యక్షా, గౌరవనీయులయిన మంత్రిగారు డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ఎలక్ట్రిఫికేషన్‌లో అసంతృప్తి వెల్లడించారు. ప్రొడక్షన్ వల్ల లాభంలేదు. డిస్ట్రిబ్యూషన్ చాలా ముఖ్యం. డిస్ట్రిబ్యూషన్‌ను పటిష్టవంతం చేయడానికి ఒక చిన్న కమిటీని వేసి ఈ పనులు చేయిస్తే బాగుంటుంది. కొంచెము మంత్రిగారు ఆలోచన చేస్తే మంచిదని కోరుతున్నాము.

శ్రీ యన్. భాస్కరరావు :— గౌరవ సభ్యులు పెద్దలు ఇచ్చిన సూచనలను నిర్ణయం తీసుకున్నప్పుడు తప్పకుండా దృష్టిలో పెట్టుకొంటానని మనవి చేస్తున్నాము.

శ్రీ కె. పి. రెడ్డయ్య (పుయ్యూరు) :— ఇప్పుడు గౌరవనీయులయిన మంత్రిగారు ఈ హైడల్ థర్మల్ ప్రొడక్షన్ అంతా బాగానే వుందని చెబుతున్నారు. ఆ టార్గెట్ ఇంప్రూవ్ చేయడానికి ఏదో స్కీము అలాటివెంటు చేయవలసి వుంది. ముఖ్యంగా పెద్దలోపం ట్రాన్స్‌మిషన్‌లో వుంది. Even recently developed

countries also are not getting painted towers. ట్రాన్స్‌మిషన్‌లో బ్లాక్ టవర్స్ యిస్తున్నారు. 10 సంవత్సరాలకు ఆ గ్రిడ్ అంతా కూలిపోతుంది. అంటే రామారావుగారు వున్నన్నినాళ్లు ఈ గ్రిడ్సు పని చేస్తాయి, ఆ తరువాత పని చేయవనా ? తరువాత కూలిపోతాయా. Even in African countreis they are not go in for painted towers but they are go in for galvanised towers. Even in 'Visaka, area. a costal area where it is subjected to rush and from Madras to Srikakulam you are laying painted towers. The leaders should have a heart Millions of people have voted you and you should instruct the Electricity Board not to ept for painted towers but to go in for galvanised towers and the grids whatever it may be fore substations etc., That will also cost less Sir. So, is the Minister going to start that process ? Even in your Constituency in Tekkali, it is there and it is going to collapse within 5 years. నేను మనవి చేసేది ఏమిటంటే మంత్రిగారు వారిని పిలిపించి యిమ్మీడియేట్‌గా యిన్స్ట్రక్షన్స్ యివ్వవలసిన అవసరం వుంది. మినిష్టరుగారు అటువంటి ప్రోసెస్ ఏమైనా అవలంబిస్తున్నారా.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— అధ్యక్షా, అసలు యిది నిపుణులకు సంబంధించిన సాంకేతిక విషయము. గౌరవ సభ్యులు కాంట్రాక్టరు కనుక వారికికూడా ఈ విషయం తెలిసి వుండవచ్చు. ప్రవేశం వుండవచ్చు. వారు చెప్పిన విషయాలు దృష్టిలో పెట్టుకుని ఈ సారి డిస్కషన్ జరిగినప్పుడు ఈ విషయంలో వారి సలహా అడుగుతానని చెబుతున్నాను.

SRI K. P. REDDAIAH :— Not now, I am an Engineer more than a contractor. Sir, I am an Engineer first and then a Contractor.

SRI N. BHASKARA RAO :— Then, I am sorry I withdraw that word. He is an Engineer.

SRI S. JAILPAL REDDY :— Sir, He is an Engineer first Contractor later and a Legislator last.

(LAUGHTER)

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :— విద్యుదుత్పాదన శరవేగంతో ముందుకు సాగిపోతున్న మాట వాస్తవమే. మనం దాదాపు టేకాఫ్ స్టేజీలోవున్నాం. కాని ఈ డిస్ట్రిబ్యూషన్ వ్యవహారం వచ్చినప్పుడు ప్రతిసారి అసెంబ్లీ హాల్లో హామీలు యివ్వడమే జరుగుతోంది కాని నిర్దుష్టమైన కార్యక్రమం ఏమీ లేదు.

గత సంవత్సరం మహబూబ్‌నగర్ జిల్లాలో టార్గెట్ రీచ్ కాలేదని నేను చేసిన ఆరోపణకు, పూర్తిచేయడం జరిగిందని చెప్పారు. కాని వాస్తవంలో నేటికీ అసంపూర్తిగానే వుంది. ఈ రకంగా డిస్ట్రిబ్యూషన్ సామర్థ్యం లోపించి పనిచేస్తున్న దానికి ఎన్నిసార్లు నిరసనను వ్యక్తం చేసినా మీరు పట్టించుకోవడంలేదు. ఈ విషయంలో నిర్దుష్టమైన కార్యక్రమం ఏదయినా ప్రభుత్వం తీసుకుంటుందా, లేక కేవలం బోర్డు దయాదాక్షిణ్యాలమీద ఆధారపడాలా, ప్రభుత్వం కూడా యిన్‌వాల్వ్ అయి అవసరమయితే కన్‌సెర్న్‌డ్ లెజిస్లేటర్లను కూడా యిన్‌వాల్వ్ చేసి యీ పంపిణీ విధానాన్ని పటిష్టం చేయడానికి ప్రయత్నం చేస్తారా? ఇక రెండవది యీ పంపిణీ విధానంలో ప్రస్తుతం వ్యక్తం అవుతున్న ప్రధానలోపం యీ డిస్ట్రిబ్యూషన్ లైన్స్ లేకపోవడమేనన్ని రూఢిగా తెలిసింది. ప్రభుత్వంవారు యింతకు ముందు తాము సమర్పించిన వైట్ పేపరులో యీ రాష్ట్రంలో తెలంగాణా ప్రాంతంలో 220 కె.వి. లైను టేకప్ చేయడానికి ప్రత్యేక పథకం వున్నట్లు చెప్పలేదు. దయచేసి ఆ విషయం కూడా వివరిస్తారా.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— అధ్యక్షా, వారు మొదటి ప్రశ్నలో అడిగింది వాస్తవమేనని ఒప్పుకుంటున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో వున్న టార్గెటు పూర్తి కాలేదు. నేను మహబూబ్‌నగర్ రెండు నెలల క్రితం వెళ్ళినప్పుడు బహుశ జైపాల్ రెడ్డిగారు, వెంకటేశ్వరరావుగారు కూడా వున్నారనుకుంటాను. టార్గెటు పూర్తి చేయడానికి యెంత టైము తీసుకుంటారు, పూర్తి చేయండంటే, మెటీరియల్ తక్కువగా వుందన్నారు, వెంటనే లారీలలో మెటీరియల్ పంపించండని చెప్పాను. మీరు యింకా కాలేదని చెప్పారు కాబట్టి వెంటనే దాన్ని పూర్తి చేయడానికి నేను చర్యలు తీసుకుంటాను. ఇక రెండవది వారు చెప్పినట్లు ఈ ప్రాంతం, ఆ ప్రాంతం అనే భేదంలేదు అధ్యక్షా. ఎక్కడెక్కడ ఏవి అవసరమో అవి టేకప్ చేయడం జరుగుతుంది. అప్పట్లో ఫారెస్టు క్లియరెన్సు లేక ఆపబడింది, అదికూడా యిప్పుడు టేకప్ చేశారు, పని నడుస్తోంది. లైన్ పోతూ వుంది. కనుక అలాంటి యిబ్బందులు యికముందు జరక్కుండా చూస్తానని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ACQUISITION OF LAND BY N. T. P. C.

22 –

★2614—(G) Q – Sarvasri M. Narasaiah (Mydaram), V. Mohan Reddy (Siricilla), K. Raji Reddy (Huzurabad) and G. Madhava Reddy (Choppadandi) :—

Will the Minister for Finance & Power be pleased to state :

(a) whether it is a fact that the Management of N.T.P.C. have made agreement with the public who lost their lands, at the time of land acquisition by the N.T.P C. for its construction near Ramagundam to provide jobs in N.T.P.C. ;

(b) if so, whether jobs are provided as per the agreement for those who have lost their lands ; and

(c) if not, the reasons therefor ?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :—

(ఎ) కాదండీ.

(బి) నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషను తమ సిబ్బంది అవసరాలనుబట్టి భూమి కోల్పోయిన వారిలో 200 మందికి ఆ కార్పొరేషనులో ఉద్యోగాలు ఇచ్చింది.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ యం. నరసయ్య :—అధ్యక్షా, గౌరవనీయ మంత్రివర్యులు మొదటి ప్రశ్నకు లేదండి అన్నారు. అక్కడ యన్. టి. పి. సి. ఏర్పడుతున్నప్పుడు భూములు వున్నవాళ్ళంతా ఏ ఎగ్రిమెంటు లేకుండానే వారి భూములను యిచ్చారా ? తమ జీవనోపాధిని పోగొట్టుకోవడానికి ఎవరూ ఆలోచించరు. ఇది వ్రాత పూర్వకంగా కానీ లేక పదిమంది కలిసి ఎగ్రిమెంటుగా గాని చేసుకున్నది కాదు. ఇది ప్రభుత్వ సంస్థ. ప్రభుత్వం అబద్ధం ఆడుతూ మాయమాటలతో, ఉద్యోగాలు ఇస్తాము. మీ కోసమే పెడుతున్నాము, ఎంతోమందికి ఉద్యోగాలు దొరుకుతాయి అని మభ్యపెట్టి చెబుతూ వుంటే నమ్మారు. మన ప్రజల్ని మనం మోసం చేయడంతప్ప ఎగ్రిమెంటు గురించి మొదటి ప్రశ్నకు లేదని చెప్పడం శోచనీయం. మంత్రివర్యులు అక్కడికి వచ్చి పైవిధంగా ఆశలు చూపడం వల్లనే వాళ్ళు జీవనోపాధిని పోగొట్టుకున్నారు. తప్ప అడుక్కొని రోడ్డుమీద పడడం వారికేమీ యిష్టంకాదు. వారు తమకున్న యిల్లూ వాకిలీ, భూములూ మొత్తం ప్రభుత్వానికి ధారాదత్తం చేయడం జరిగింది. మొదటి ప్రశ్నకు అలాంటిది ఏమీ లేదని చెప్పడం శోచనీయం. ఇక రెండవది, భూములను పోగొట్టుకున్నవారికి ఒప్పందం ప్రకారం వుద్యోగాలు యివ్వబడ్డాయని చెబుతున్నారు. ఎంతమందికి యిచ్చారు, ఈ సభలో చెప్పడానికి సరిపోతుంది తప్ప.... నిజంగా అక్కడికి వచ్చి అక్కడి ప్రాంతీయులకు, భూములు పోగొట్టుకున్న వారికి యిచ్చామని నిరూపించగలిగితే చాలా సంతోషం. అలాంటిది ఏమైనా చేస్తారా ? ఎంతమందికి యిచ్చారో చెబుతారా ? ఎంతమందికి వుద్యోగాలు ఇచ్చారు ?

శ్రీ యన్. భాస్కరరావు:— అధ్యక్షా, అలాంటి ఎగ్రిమెంటు ఏమైనా వున్నదా? అని అడిగిన దానికి లేదని జవాబు చెప్పడం జరిగింది. వాస్తవం మాట్లాడాలి కదా.

శ్రీ యం. నరసయ్య:—ఎంతమందికి ఇచ్చారు, రెండు వందలమంది ల్యాండు వుంటే అంతమందికి మాత్రమే యివ్వడం సమంజసమా? నిజానికి ల్యాండ్ లూజర్స్ రెండు వేలకు పైనవుంటే రెండు వందల మందికి మాత్రమే యివ్వడం సమంజసమా. ఇంతకుముందు ఎన్. సి. ఐ.లో ల్యాండు పోతే వాళ్ళను ఎడ్జస్టు చేయడానికి ఇంటర్ మీడియట్, గ్రాడ్యుయేటులకు, డ్రాఫ్టస్‌మన్ అని, ఆపరేటర్స్ అని యివ్వడానికి ట్రైనింగ్ సెంటర్స్ ఓపెన్ చేసి అక్కడే ట్రయినింగ్ యిచ్చి అబ్జార్బ్ చేశారు. అలా కాకుండా యిక్కడ వాళ్ళకు ట్రయినింగ్ యిచ్చి తీసుకోకుండా దానికి బదులు బైటవాళ్ళను తెచ్చి పెడుతున్నారు. అక్కడి వాళ్ళనే అబ్జార్బ్ చేస్తారా? ప్రజలందరికి ఒక అనుమానం పట్టుకుంది. అది బయట హైదరాబాదులో, వరంగల్లులో ఏజంట్లు వున్నారని వారు పదివేల రూపాయల చొప్పున లంచాలు తీసుకొని వుద్యోగాలు బయట వారికి యివ్వడం జరుగుతోందని ఒక అపోహ వుంది. దానిని అరికట్టడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎన్. భాస్కరరావు:— అధ్యక్షా, ఆఖరి విషయం ఈ క్వశ్చన్ పర్వ్యూ 9 00 A.M.
లోకి రాదు. మొదటి విషయానికి ఇప్పటి వరకూ 1700 మందికి వుద్యోగాలు యిచ్చారు. వారంతా స్కిల్డు మరియు నాన్‌స్కిల్డు. అధికారులు మన రాష్ట్రం వారున్నారు. ఇతర రాష్ట్రంవారూ వున్నారు. లాండ్ పోయిన వారు (బోనఫైడీ లాండ్ ఊస్టర్స్) 2,601 మంది వున్నారు. 12 గ్రామాలలో అప్పుడు 4,400 ఎకరాల భూమి తీసుకున్నారు. 2,601 మందిలో 200 మందిని అన్‌స్కిల్డు వారిలో ఉపయోగించుకోవడం జరిగింది. ఇంకా చాలా మంది వున్నారు. వారిని కూడా అవసరాన్ని బట్టి తీసుకోవడం జరుగుతుంది. అక్కడవున్న షాప్సుని పేరేగా పెట్టుకొనేటట్లుగా అవకాశం కల్పించారు. ఇంకో విషయం ఏమంటే ఎన్. టి. పి. సి.కి కోల్ సింగరేణి కాలరీస్ నుంచి తీసుకోబడుతుంది. కోల్ మైన్స్‌వారు వీరిని ఉపయోగించుకుంటే బాగుంటుందని సలహా యిచ్చారు. అక్కడ లాండ్స్ వున్నవారికి ముందు యిచ్చి, తరువాత క్రొత్తవారి గురించి ఆలోచించడం మంచిదని అనుకోవడం జరిగింది. 12 గ్రామాలలో 4,400 ఎకరాలకు చెందిన 2,081 మందికి గాను 200 మంది అన్‌స్కిల్డు వారికిమాత్రమే ఇప్పటి వరకూ వుద్యోగాలు ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాము.

శ్రీ కె. రాజిరెడ్డి:— అధ్యక్షా, మన రాష్ట్రంలో ఎన్.టి.పి.సి. పెద్ద ఇండస్ట్రీ ... 2,081 మందికి గాను

200 మందికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చినట్లు కూడా చెప్పారు. ప్రస్తుతం అక్కడ వుద్యోగాలు చేసే వారు మన రాష్ట్రానికి సంబంధించిన వారేనా? మన రాష్ట్రానికి సంబంధించిన వారు ఎంత మంది వున్నారు? ఏ రాష్ట్రంలో అయినా కానీ ఏదైనా యిండస్ట్రి వుంటే, నిరుద్యోగ సమస్య తగ్గుతుందని, కొందరికయినా వుద్యోగాలు వస్తా యనే ఆశ ఎవరికయినా వుంటుంది. మన రాష్ట్రానికి సంబంధించిన వారికి 200 మందికి మాత్రమే వుద్యోగాలు యిచ్చి, మిగతా వారిని ఇతర రాష్ట్రాలనుండి ఎందుకు తెచ్చారు? ఆ మాత్రం నిపుణులయినవారు మన రాష్ట్రంలో లేరా? కనీసం ఇప్పు డయినా మంత్రిగారు విషయం పరిశీలించి, ఇతర రాష్ట్రాలవారిని తొలగించి, మనవారికి అవకాశం ఇచ్చే ఆలోచన చేస్తారా? ఎందుకంటే మన ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరుగుతోంది. మన రాష్ట్రంలో ఏ యింద్రస్ట్రీకి పెట్టినా ఇతర రాష్ట్రాలవారికే ఇస్తు న్నారు. మంత్రిగారు ఎంక్వయిరీ చేయించి, చర్య తీసుకోవాలి. ఇండస్ట్రీకి భూములను ఇచ్చిన వారికి వుద్యోగాలు యిచ్చే అవకాశం చూడాలి. ఎవరికయినా భూములు ఇచ్చిన వారికి ఆశ వుంటుంది. ప్రత్యేకమైన ఒప్పందం అవసరం లేదు. స్థానికులకు ఎక్కువ అవకాశం ఇవ్వడం మంచిది. ఇప్పుడయినా భూములు కోల్పో యిన వారికి ఇస్తారా?

శ్రీ యన్. భాస్కరరావు :— అధ్యక్షా, ఇది కేంద్రానికి సంబంధించినది. భారతదేశంలో ఎక్కడ ఏ యిండస్ట్రి పెట్టినా ఒక నిష్పత్తి ప్రకారం వుద్యోగాలు యివ్వడం జరుగుతుంది. స్కిల్డు అని అన్‌స్కిల్డు అని వుంటుంది. అన్‌స్కిల్డుని తీసుకోవడానికి అభ్యంతరం లేదు. స్కిల్డుకు ఒక నిష్పత్తి వుంటుంది, ఆ ప్రకారం చెయ్యాలి, గౌరవ సభ్యులు రాజకీయంగా అనుభవం గలవారు. 'సన్స్ ఆఫ్ ది సాయిల్' అనే థియరీని ప్రాక్టీసు చేస్తే, భారతదేశ సమగ్రతే దెబ్బతింటుంది. స్థాని కులకు ప్రాధాన్యం ఇవ్వవలసిందే కాదనడం లేదు. అన్‌స్కిల్డు లేబర్‌కి ఇవ్వకపోతే పొరపాటే. విచారిస్తాను.

శ్రీ బి. సమ్మయ్య (Parkal) :— అధ్యక్షా, భూములు కోల్పోయినవారి విషయంలో ఎన్.టి.పి.సి. వారు ఎటువంటి ఒప్పందం పెట్టుకోలేదని మంత్రిగారు స్పష్టం చేశారు. కానీ 2081 మంది అప్లయి చేస్తే, 200 మందికి మాత్రమే ఉద్యో గాలు ఎందుకు ఇచ్చారు? అంటే కేవలం 10 శాతం మాత్రమే ఫిలప్‌చేసినట్లు కదా? ఆ 200 వుద్యోగాలు కూడా ఎన్. టి. పి. సి. వారి దయా దాక్షిణ్యాల మీద ఇచ్చారా? ఒప్పందం లేదు కదా? మిగతా అప్లికేషన్‌ల గురించి ఏమి ఆలోచిస్తున్నారు? 200 మందితోనే సరిపెడతారా? ఏ ప్రాజెక్టు క్రింద భూములు కోల్పోయినా, అటువంటి

వారి విషయంలో కొంత కన్సిడరేషన్ వుండాలి. అటువంటి మానవతా దృష్టి వుంది. ఇప్పటికయినా ప్రభుత్వం మిగతావారికి కూడా ఉద్యోగాలు ఇచ్చే ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :— అధ్యక్షా, ప్రభుత్వం కాఠిన్యం చూపే సమస్య లేదు. డాక్టర్ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడ ఇండస్ట్రీ పెట్టినా భూములు నష్టపడిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని కాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. అప్పటి నుంచీ అమలు చేయడానికి చర్య తీసుకోవడం జరుగుతోంది. వాస్తవానికి ఎన్. టి. పి. సి. కి లాండ్ కోల్పోయిన వారికి మధ్య ఎటువంటి అగ్రిమెంటూ లేదు. అదే రికార్డులో వుంది. ఇది వాస్తవమైన సంగతి. అప్పుడు కలెక్టరు ఏమన్నారంటే లాండ్ పోయినా పరవాలేదు, ఉద్యోగాలు వస్తాయని వారితో ఒరలుగా చెప్పారు. స్థానిక శాసన సభ్యులు కూడా చెప్పకుండా ఉద్యోగాలు వస్తాయి, లాండ్ ఇస్తే అని చెప్పి ఉండవచ్చును. అందుకే కలెక్టరు గారికి వాకీదులు పంపాము. అన్‌స్కిల్డు వారిని స్థానికులనే తీసుకోవాలని అన్నాము. ఆ విధంగానే ఏర్పాట్లు జరుగుతున్నాయి. పర్సనలు మానేజరు 27 ఉద్యోగాలు లిస్టు అవుట్ చేశారు. ఇక్కడి వారికే ఇస్తున్నాము. ఇంకా అన్‌స్కిల్డు ఉద్యోగాలు రావాలి. ఈ పనికి ఫులుస్టాప్ పెట్టలేదు కామాగానే ఉందని సభ్యులకు మనవి చేస్తున్నాము.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి (కల్వకుర్తి) :— అధ్యక్షా, భూములు ఇచ్చినవారికి తప్పకుండా ఉద్యోగాలు ఇవ్వాలనే లీగల్ ఆబ్లిగేషన్ ఎప్పుడూ, ఎక్కడా లేదు. ప్రభుత్వం ఒక జనరల్ పాలసీగా పర్స్యూ చేస్తూ వచ్చింది. స్కిల్డు, అన్‌స్కిల్డే కాకుండా సెమీ స్కిల్డు ఉద్యోగాలు కూడా వుంటాయి. ఇటువంటి ప్రాజెక్టులలో ఆ కాటగిరీని జాబ్స్ చాలా ఉంటాయి. కనుక సెమీ స్కిల్డు ఉద్యోగాలలో భూములు కోల్పోయినవారిని వేసుకుంటే బాగుంటుంది. ఆ రకంగా చేసి, వారికి క్రాష్ ట్రెయినింగ్ ప్రోగ్రాం పెట్టే ఆలోచన ఉందా ? అటువంటి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :— అధ్యక్షా, సభ్యుల సూచనను సబ్జెక్టు డిస్కషన్‌కి వచ్చినప్పుడు మనసులో పెట్టుకుంటానని మనవి చేస్తున్నాను.

AERODROME AT KURNOOL

23—

★4407—Q—Sarvasri B. Narasimha Reddy (Koilkuntla), V. Rambhupal Chowdary (Kurnool), N. Prakash Jain (Adoni) :— Will the Minister for works be pleased to state :

(a) whether there is any propysal with the Government to construct an Aerodrome at Kurnool (the biggest city in Rayalaseema) to cater the needs of the businessmen and public of Kurnool city ; and

(b) if so, when will it be materialised ?

నిర్మాణాల శాఖామంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి) :—

అధ్యక్షా,

(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ. పి. రాంభూపాల్ చౌదరి :— అధ్యక్షా, ఎ ప్రశ్నకు మంత్రిగారు లేదని సమాధానం చెప్పారు. కర్నూలు ఆంధ్రప్రదేశ్‌కు మాజీ రాజధాని. రాయలసీమలో ముఖ్యమైన పట్టణము. అటువంటి దాని విషయంలోనే ప్రతిపాదన లేదనడం నిజంగా శోచనీయం. అసలే రాయలసీమవాసులు అసంతృప్తితో ఉన్నారు. ఈ సమయంలో ప్రతిపాదన లేదనడంకన్నా, ప్రతిపాదన ఉంది, ప్రయత్నం చేస్తామంటే కొంత తృప్తిగా వుండేది. ఇప్పటికయినా మంత్రిగారు కర్నూలుపట్టణానికి ఎయిర్డ్రోమ్ వచ్చే విషయంలో ప్రయత్నం చేస్తారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అధ్యక్షా, ఇప్పటివరకూ ఆ ప్రాంత వాసుల నుండి ఎయిరోడ్రం విషయంలో వినతిపత్రం అందినట్లు కానీ, కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం పంపినట్లుకానీ దాఖలాలు లేవు. వాయుదూత్ సర్వీసు పెట్టడానికి ఇండియాలో 23 కేంద్రాలను సెలక్టు చేయగా వాటిలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి కడప, వరంగల్, రాజమండ్రిలలో పెట్టడానికి సెలెక్టు చేశారు. అది డైరెక్టర్ జనరల్, సివిల్ ఏవియేషన్ నుంచి వచ్చింది. ఇంకా ఈ లిస్టుకి అడ్‌చేస్తే అవకాశం ఉందని కూడా వారి నుంచి వచ్చింది. రాయలసీమకు సంబంధించి కడపలో ఎయిర్ స్ట్రిప్ట్ వుంది. దానిని ఆవరో ఆపరేషన్స్ కట్టడానికి అనుకూలంగా మలచుకోవాలి. టర్మినల్ బిల్డింగ్స్ రిపైర్స్ కావాలి. ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ కావాలి. సుమారు 50 లక్షల ఖర్చు అవుతుంది. ఏడవ ప్రణాళికలో, అవైలబిలిటీ ఆఫ్ ఫండ్స్‌ని బట్టి ఖర్చుచేసే అవకాశం వుంది. రాంభూపాల్‌చౌదరిగారు కర్నూలు విషయంలో ఒక రిప్రజెంటేషన్ ఇస్తే కేంద్రానికి వ్రాయడానికి అభ్యంతరం లేదు.

గ్రవుండ్స్ బాగా పెట్టి, కర్నూలులో పెడితే ఈ సదుపాయం వుంటుందని, సభ్యుడు సంతకం పెట్టి ఇస్తే కేంద్ర ప్రభుత్వానికి తప్పకుండా వ్రాస్తాము.

శ్రీ బి. సమ్మయ్య :— అధ్యక్షా, ఆ మూడు ప్రాంతాలకు సంబంధించి సర్వే చేయడం జరిగిందా ? రాజమండ్రి, వరంగల్లు, కడపలలో ఫీజిబిలిటీ వుందనే రిపోర్టు వచ్చిందా ? ఇవి ఎప్పటిలోగా ప్రారంభిస్తారు ? ఇందులో రాష్ట్ర ప్రభుత్వం చేయవలసిన ప్రయత్నాలు ఏమిటి ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి చేస్తూ వుంది. కాని సివిల్ ఏవియేషన్ డిపార్టుమెంటువారు కొన్ని కండిషన్స్ పెడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు విమానాలలో పోవడానికి అవకాశం యివ్వవలసిందనీ, ఫ్యూయల్ టాక్స్‌లో ఎగ్జెమ్షన్ యివ్వాలని కోరుతున్నారు. ఈ కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేయడం తేలికగా కన్పించటం లేదు. ఈ కండిషన్స్ లేకుండా నడిపితే బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ బి. సమ్మయ్య :— ఈ సర్వీసులు ఎప్పుడు ప్రారంభం అవుతాయో రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ఐడియా వున్నదా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— మాకు అందిన సమాచారం ప్రకారం కేంద్రం 23 కేంద్రాలను ఎప్రూవ్ చేసిందని, అందులో ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించి మూడు కేంద్రాలు వున్నాయని.

శ్రీ నిశ్శంకరరావు వెంకటరత్నం :— గన్నవరం పట్టణానికి దూరంగా వుంది. పోయిన ప్రభుత్వం గన్నవరం విమానాశ్రయాన్ని రక్షణశాఖ వారికి అప్పగించి నాగార్జున యూనివర్శిటీ వద్ద మామూలు విమానాశ్రయం యేర్పాటు చేయాలనే ఆలోచించినట్లుగా తెలిసింది. ఇప్పుడు ఆ ఆలోచన కార్యరూపం దాల్చే అవకాశం వున్నదా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— వెంకటరత్నం గారు ఒక రిప్రజెంటేషన్ ఇస్తే మేము సివిల్ ఏవియేషన్ డిపార్టుమెంటుకు వ్రాస్తాము.

— : 0 : —

ప్రశ్న 24 పోస్టుపోన్డు :

MISAPPROPRIATION OF FUNDS BY HATINURU SARPANCH

25—

★ 2614 — (I) Q-Saivasri Mohd Rajob Ali (Sujatanagar) M. Ramakrishna Rao (Khammam), and V. Abbaiah (Burgampahad):— Will the Minister for Panchayati Raj be pleased to state :

a) whether it is fact that the village sarpanch of Hatinuru, Narasapur taluk, Medak district has misappropriated 50 thousand rupees of the panchayat funds collected by the panchayat towards house taxes, bun sess licence fees, water supply taxes, house construction fees etc., without crediting in to the Panchayat; and

(b) the reason for not taking any action against the Sarpanch and for not removing him from the said post till now ?

పంచాయితీరాజ్ శాఖామంత్రి (శ్రీ కె. రామచంద్రరావు) :—

ఎ, బి) మెదక్‌లోని పంచాయితీల విభాగం కలెక్టరు ప్రకారం, హతినూరు గ్రామ పంచాయితీ సర్పంచు భవనాల నిర్మాణానికి అనుమతి యిచ్చేందుకు చెల్లించే రుసుము, లైసెన్సు రుసుము క్రింద వసూలయిన 438 రూపాయల 90 పైసలమొత్తాన్ని పన్నుల క్రింద వసూలయిన 492 రూపాయల 8 పైసలు మొత్తాన్ని దుర్వినియోగం చేశారు. అంతేకాకుండా చేపలు వేలం వేయడం, విద్యుత్ బల్బులు కొనుగోలు చేయడం, నిర్మాణపు పనులపై నేరుగా ఖర్చు పెట్టటం వంటి విషయాలలో ఆయన ఇతర అవకతవకలను కూడా చేశారు. అందుచేత కలెక్టరు 13-4-1984 తేదీగల తన ప్రొసీడింగుల నెం. 851/83 లో జారీ చేసిన ఉత్తర్వుద్వారా ఆయనను తొలగించారు. ఆ ఉత్తర్వుపై సర్పంచు అప్పీలు దాఖలు చేశారు. 1964, ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీల చట్టంలోని 50 వ విభాగం, (4) వ ఉపవిభాగం క్రింద ప్రభుత్వం కలెక్టరు ఉత్తర్వులను నిలిపి వుంచింది. తుది పరిష్కారంకోసం ఆ అప్పీలుపై 30-7-1984 తేదీన స్వయంగా విచారణ జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి :— దాదాపు 50 వేల రూపాయలు దుర్వినియోగం చేసినప్పుడు ఇంతవరకూ ఎందుకు తొలగించలేదు?

శ్రీ కె. రామచంద్రరావు :— 50 వేలు కాదు. 432 రూపాయలు, 492 రూపాయలు దుర్వినియోగం చేశారనేది అభియోగం. దానిపై కలెక్టరు ఎప్రెల్ నెలలో అతనిని తొలగించారు. తనకు అన్యాయం జరిగిందని అతను అప్పీలు చేసుకున్నాడు. తుది విచారణ 30-7-84 న జరుగుతుంది. ఆ అవకాశం వారికి యిచ్చి తరువాత చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ వి. అబ్బయ్య :— ఈ సర్పంచు నిధులు దుర్వినియోగం చేసిన మాట వాస్తవం. గ్రామ పంచాయితీ యాక్టు ప్రకారం అతనివద్ద 50 రూపాయలకంటె ఎక్కువ వుండటానికి వీలులేదు. అంతకంటే ఎక్కువ వుంటే చెక్ పవర్ రద్దు చేయటానికి అధికారం వుంది. అది చేశారా ?

శ్రీ కె. రామచంద్రారావు :— చెక్ పవర్ రద్దు చేశాము. తొలగించడం జరిగాక అప్పీలుకు అవకాశం ఇచ్చాము. జూలైలో తుది విచారణ పూర్తిచేసి చర్య తీసుకుంటాము.

FINANCIAL AND TO BARBERS

26—

*4324-Q. Sarvasri A. Janardhana Rao (Tekkali), M. J. Thomas Chowdary (Dichpalli) :— Will the Minister for Social Welfare be pleased to state :

(a) whether it is a fact that the barbers have lost theier livelihood due to the growing of hippy style hair; the nature of and given by the Government ;

(b) whether it is also a fact that the Bengal Government are taking action against who are growing hippy hair; and

(c) whether the Government have decided to provide special facilities to them as is done in the case of S.Cs. & S.Ts. ?

సాంఘిక సంక్షేమ శాఖామంత్రి (శ్రీమతి కె. ప్రతిభా భారతి) :—

ఎ) లేదండి.

బి) ఈ విషయం గురించి పశ్చిమ బెంగాలు ప్రభుత్వానికి లేఖ వ్రాయడమైంది. వారి సమాధానం అందవలసి వుంది.

సి) లేదండి.

శ్రీ ఎ. జి. కృష్ణ (ఇబ్రహీంపట్నం) :— పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి ఎప్పుడు వుత్తరం వ్రాశారు ? ఎప్పుడు సమాధానం వస్తుందని ఆశిస్తున్నారు ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— వ్రాయడం వరకే మన బాధ్యతకాని సమాధానం ఎప్పుడు వస్తుందో మనం ఏమి చెప్పగలం ? 8-5-1984 న, 16-6-1984 న, 21-6-1984 న వుత్తరాలు వ్రాశాము.

శ్రీ బి. సమ్మయ్య :— వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం హిప్పీలపై చర్య తీసుకోవడం జరిగితే, వారు అలా పాసిటివ్ రిప్లయి ఇస్తే దానిని మన ప్రభుత్వం అనుసరించటానికి సిద్ధంగా వున్నారా ?

శ్రీ కె. ప్రతిభా భారతి :— అక్కడనుంచి ఇంకా ఎలాంటి సమాధానమూ రాలేదు. అయినా ఇప్పుడు హిప్పీలు ఎక్కడవున్నారు. అది ఓల్డు మోడల్, ఓల్డు ఫ్యాషన్ అయింది.

శ్రీ యస్. జైపాల్‌రెడ్డి :— బార్బర్స్‌కు అవసరమయితే ఫైనాన్షియల్ ఎయిడ్ ఇవ్వాలి కాని జుట్టు పెంచకూడదని ఆంక్ష పెడితే ఇక లిబర్టీ అంటూ వుండదు. కనుక అటువంటి ఆలోచనకు స్వస్తి చెప్పి బార్బర్స్‌కు అవసరమైన ఫైనాన్షియల్ ఎయిడ్ ఇవ్వటానికి ఆలోచించాలి.

శ్రీ యమ్. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, ఈ ప్రశ్నను ఎలా చేయకూడదు. ఇది ఆర్టికల్ 21 కి వ్యతిరేకం.

RECRUITMENT OF STAFF FOR HOSTELS

27 —

*4103—Q. Sarvasri N. Raghava Reddy, M. Ramakrishn Rao M. Omkar (Narasampet), M. Yerraiah Reddy (Bhadrachalam), and Smt. M. Swarajyam (Thungathurthy):— Will the Minister for Social Welfare be pleased to state :

(a) whether it is a fact that excess staff were appointed in the Tribal and Social Welfare Hostels in Nalgonda district without referring to the Employment Exchange disregarding the requirement:

(b) if so, the reasons therefor;

(c) is the Government, aware of the corrupt motives in the recruitment of the excess staf; and

(d) if so, the action taken on those responsible ?

సాంఘిక సంక్షేమశాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభాభారతి) :—

(ఎ) అవునండీ.

(బి), (సి), (డి) ఈ విషయంలో దర్యాప్తు జరుగుతున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఈ ప్రశ్న పంపి సంవత్సరం అయింది. నియమ నిబంధనలను ఉల్లంఘించి చేశారు. ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌చేంజ్‌నుండి వచ్చిన వారిని, సీనియారిటీ వున్నవారినికూడా తీసేశారు. ఈవిషయం ఎంతకాలంలో విచారణ పూర్తి చేస్తారు ? తీసివేసిన వారిని టెంపొరరిగా అయినా తీసుకుంటారా ? అట్లాగే సీని యారిటీ లిస్టు తెప్పించి ఎంప్లాయిమెంటు నుండి వచ్చిన వారిలో సీనియార్టీను వుంచి మిగతావారిని తీసే ఏర్పాటు చేస్తారా ? ఇకముందు ఎస్ సి, బి సి, ఎస్ టి హాస్టళ్ళలో వచ్చే ఖాళీలలో యిప్పుడు తీసివేసేవారికి ప్రయారిటీ యిచ్చి వారికి వుద్యోగాలు యిచ్చిన తరువాతనే ఇతరులకు యిచ్చేవిధంగా ఆలోచిస్తారా ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— గౌరవ సభ్యులు సూచించిన విషయాలు అన్ని తప్పకుండా పరిశీలిస్తాను. ముఖ్య అధికారి ఎవరయితే వున్నారో ఆయనను సస్పెండు చేయడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఆయన ఇంకా వుద్యోగములోనే వున్నాడు.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— ఆయన అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు వెళ్ళి తెచ్చుకోవడం జరిగింది. అందుకని తిరిగి రీయిన్‌స్టేటు చేశాము. దర్యాప్తు విష యంలో ఎ సి బి వారికి 15-11-1983 నాడు వ్రాయడం జరిగింది. ఈ విషయాన్ని ఎ సి బి వారు పరిశీలించి సిబి, సి ఐ డి దర్యాప్తు కొరకు పంపించండి అని తెలియ జేశారు. అందుకని దర్యాప్తు జరుగుతుంది. దర్యాప్తు త్వరగా పూర్తిచేయమని ఆదేశాలు యిస్తాము. పూర్తి అయిన వెంటనే తగిన నిర్ణయం తీసుకుంటాం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— 83 లో యిచ్చాము, ఏడాది గడిచింది. ఎ సి బి దర్యాప్తు పూర్తిచేయలేని పరిస్థితి అయితే ఎట్లా ? వారి తిండి సంగతి ఏమిటి ? కనీసం తీసివేసిన వారిని పనిమీద పెడతారా ? దానికి ఏమి చెబుతారు ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— ఈ విషయం పరిశీలిస్తాము.

శ్రీ బి. సమ్మయ్య :— అక్కడ వుద్యోగాల ఖాళీలనుబట్టి నియామకం జరుగ వలసి వుంది. కాని అట్లాగాకుండా అధికంగా నియామకాలు జరిగినట్లు తెలుస్తున్నది. ఎంక్వయిరీ చేస్తున్నారు. అదే పరిస్థితి యింకా ఎక్కడైనా తలయెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యగా ఏమి చేసింది ? ఇటువంటిది ముందు జరుగ కుండా చూడాలని లేకపోతే తగిన చర్య తీసుకోబడుతుందని స్పెసిఫిక్ యిన్‌స్ట్రక్షన్స్ అధికారులకు యిచ్చారా ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— డైలీ వేజెస్‌మీద ఎపాయింటు చేసుకోవద్దని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

శ్రీమతి యం. స్వరాజ్యం :— మనరాష్ట్రములోని హాస్టళ్ళలో ఎంతమంది వుద్యోగులు అవసరం వున్నారు, అందరిని ఫిలప్ చేశారా? లేకపోతే పోస్టులు ఖాళీగా ఉన్నవా? ఖాళీగా వుంటే వాటిని త్వరగా నింపడానికి పూనుకుంటారా? నల్గొండజిల్లాలో తీసివేసిన 300 మందిని యిప్పుడు ఖాళీగా వున్న వాటిలో నింపుతారా ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— రాష్ట్రము మొత్తంమీద ఎన్ని ఖాళీగా వున్న వనే ఇన్ఫర్మేషనులేదు. గౌరవసభ్యులకు తరువాత తెలియజేస్తాను. అయితే ఇక్కడ రిమూవ్‌చేసిన వారిని వేరే జిల్లాలో వేసే ప్రసక్తిలేదు. ఈ జిల్లాకు సంబంధించి ఖాళీలు వచ్చినప్పుడు తప్పకుండా వేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

TAKING OVER OF FILM DEVELOPMENT CORPORATION LANDS

28—

*1933—Q.—Sri Indrasena Reddy (Malakpet) :— Will the Minister for Information be pleased to state :

(a) whether the site alloted for the Film Development Corporation at Hyderabad has been taken back and given to Industrial Infrastructure Corporation; and

(b) if so, the reasons therefore ?

సమాచారశాఖమంత్రి (శ్రీ సిహెచ్. వెంకటరామ జోగయ్య) :—

ఎ, బి :— చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థను రద్దు చేయాలని నిర్ణయించినందున, ప్రభుత్వం ఆ భూమిని వాపసు తీసుకొని, సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఉంచింది. దానిని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థకు ఇవ్వలేదు.

శ్రీ యం. ఓంకార్ :— చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి యిచ్చిన స్థలమును తిరిగి వాపసు తీసుకోవలసిన అవసరం ఏమి వచ్చింది ? పౌర సమాచార శాఖకు అప్పగించవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది ? ఏ వుద్దేశముకొరకు తీసుకున్నారు. ఏమి చేయబోతున్నారు ?

శ్రీ సి హెచ్. వెంకట రామజోగయ్య :— కార్పొరేషన్సును రీ ఆర్గనైజ్ చేసినప్పుడు ఫిల్మ్ డెవలప్‌మెంటు కార్పొరేషనును కూడ రద్దు చేయడం జరిగింది. ఈ ఫిల్మ్ డెవలప్‌మెంటు కార్పొరేషను ఫంక్షన్సును అన్నింటిని కూడ యిన్ఫర్మేషను డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫరు చేస్తూ ఆరోజు నిర్ణయం చేయడం జరిగింది. ఇన్ఫర్మేషను డిపార్టుమెంటు అంటే ప్రభుత్వము. ఆ ఫంక్షన్సును అన్నింటిని యిన్ఫర్మేషను డిపార్టుమెంటు చూడబోతుంది. ప్రభుత్వం ఒకసారి ఆ కార్పొరేషనుకు సైట్ యిచ్చారు గాబట్టి దానిని యిన్ఫర్మేషను డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫరు చేస్తూ ఆర్డర్సు యిష్యూ చేశారు. దానిలో పెద్ద తేడాలేదు. ఫిల్మ్ డెవలప్‌మెంటు కార్పొరేషను ఏదైతే యిన్‌ఫ్రాస్ట్రక్చరు డెవలప్ చేయబోతుందో దానిని అంతా యికముందు యిన్ఫర్మేషను డిపార్టుమెంటు చేయబోతుంది.

శ్రీ ఎం. ఓంకార్ :— మంత్రిగారు కొస్త అర్థం అయ్యేట్లు చెప్పాలి. ఫిల్మ్ డెవలప్‌మెంటు కార్పొరేషనును రద్దుచేశారు, దాని ఫంక్షన్సును యిన్ఫర్మేషను డిపార్టుమెంటు నిర్వహిస్తుందన్నారు. ఏ పర్పస్‌కొరకు అయితే యీ భూమి తీసుకోబడిందో ఆ పర్పస్‌కొరకే వుపయోగించడం జరుగుతుంది, మార్పే సమస్య లేదుగదా. దాని విషయములో కేటగారికల్‌గా హామీ యిస్తారా ?

శ్రీ సి హెచ్. వెంకట రామజోగయ్య :— ఈ భూమిని ఒకప్పుడు ఫిల్మ్ డెవలప్‌మెంటు కార్పొరేషనుకు యిచ్చారు. ఇన్ఫర్మేషను డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫరు చేసినప్పుడు కేవలం యిన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంటు గురించే యివ్వడం జరిగింది. మొత్తం 50 ఎకరాలు ఇచ్చారు. దానిలో 12 ఎకరాలు పైచిల్లర 13 ఎకరాల వరకు రోడ్స్ గురించి లేఅవుట్‌లో పెట్టారు. 9 ఎకరాల 51 సెంట్లు పద్మాలయ స్టూడియోస్‌కు ఫిల్మ్ డెవలప్‌మెంటు కార్పొరేషను వుండగానే యివ్వడం జరిగింది. రామానాయుడు గారికి స్టూడియో నిమిత్తం 5 ఎకరాలు యివ్వడం జరిగింది. 22 ఎకరాల పైచిలుకు వున్నది కూడ రికార్డింగు థియేటర్సుకు డబ్బింగు థియేటర్సుకు మరి ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఫెసిలిటీస్ ఇవ్వడం గురించి మాత్రమే ఎలాట్ చేయడం జరిగింది. ఇన్ఫర్మేషను డిపార్టుమెంటుకూడ అదే ఫంక్షన్సును చేస్తున్నది.

శ్రీ ఎం. ఓంకార్ :— ప్రశ్నలో ఏముందంటే, చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థకోసం కేటాయించిన స్థలాన్ని వాపసు తీసుకొని ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషనుకు ఇచ్చిన మాట వాస్తవమా అని, ఫిల్మ్ డెవలప్‌మెంటుకు సంబంధించిన ఇన్‌స్ట్రక్చర్ డెవలప్ చేయడానికి వుపయోగిస్తామని మంత్రిగారు చెప్పారు.

మిస్టరు స్పీకరు :— అది యిండస్ట్రియేగదా.

శ్రీ ఎం. ఓంకార్ :— ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చరు వేరే అవుతుంది. అనుమానం, లేకుండా చెప్పాలి.

శ్రీ సి.హెచ్. వెంకట రామజోగయ్య :— మొట్టమొదట దానిని రద్దు చేసినప్పుడు, 50 ఎకరాలు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడానికి ఇవ్వాలని, మిగతా అన్ని ఫంక్షన్సు ఇన్ఫర్మేషను డిపార్టుమెంటుకు యివ్వాలని నిర్ణయం చేయడం జరిగింది. అయితే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషను చేసే పని ఏమంటే, ఆ 50 ఎకరాలలో రోడ్స్ వేయడం, డ్రైనేజ్ వేయడం, ఎలక్ట్రిసిటీ ప్రొవైడ్ చేయడం. ఇవి అన్నిచేసిన తరువాత ప్లాట్సు కావాలన్నప్పుడు ఎవరెవరికి యివ్వాలో మళ్లీ ఇన్ఫర్మేషను డిపార్టుమెంటే ఎలాట్ చేస్తుంది. ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషనువారు చేసే పనినే ఇంచుమించుగా మునిసిపల్ కార్పొరేషనువారు చేస్తారు వారికి చార్జెస్ యిస్తే. రోడ్స్ వేయడం, డ్రైనేజి వేయడం, ఎలక్ట్రిసిటీ ఇవ్వడంలాంటి అన్ని పనులు అది చేస్తుంది. మునిసిపల్ కార్పొరేషను చేసిన తరువాత యిన్‌ఫ్రాస్ట్రక్చర్‌వారు చేసేపని ఏమీలేదు గాబట్టి టోటల్‌గా అన్ని ఫంక్షన్సును ఇన్ఫర్మేషను డిపార్టుమెంటుకే ట్రాన్స్‌ఫర్ చేయాలనే వుద్దేశముతో ఆ 50 ఎకరాలను యిన్ఫర్మేషను డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫర్ చేశారు.

శ్రీ ఎ. జి. కృష్ణ :— ఆ ఏరియా యిండస్ట్రియల్ జోనుకు సంబంధించినదా; రెసిడెన్షియల్ జోనుకు సంబంధించిందా లేకపోతే మార్కెటుయార్డుకు సంబంధించిందా ?

శ్రీ సి.హెచ్. వెంకట రామజోగయ్య :— ఇండస్ట్రియల్ జోను క్రింద వాడాలని ప్రభుత్వం నిర్ణయించేస్తూ ఆ 50 ఎకరాలను ఇన్ఫర్మేషను డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫరు చేయడం జరిగింది.

శ్రీ ఎ. జి. కృష్ణ :— మంత్రిగారు చెప్పాలా వద్దా అనే ధోరణిలో ఆలోచిస్తూ, ఆలోచిస్తూ ఇండస్ట్రియల్ జోను అని చెబుతున్నారు. స్పెసిఫిక్‌గా అది ఇండస్ట్రియల్ జోను క్రింద వుందని ఖచ్చితంగా చెప్పగలరా ?

శ్రీ సి.హెచ్. వెంకట రామజోగయ్య :— ల్యాండు యూస్ ఖచ్చితంగా ఇండస్ట్రియల్ యూజ్ క్రింద వుంది.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— ఫిల్ము డెవలప్‌మెంటు కార్పొరేషను రద్దు అయినట్లు ఆ ల్యాండును ఇన్ఫర్మేషను డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫరు చేసినట్లు చెబుతున్నారు. అసలు ఫిల్ము డెవలప్‌మెంటు కార్పొరేషను రద్దు కాలేదు, నడుస్తున్నది, అది వాస్తవము కాదా ? అలాగైనట్లయితే ట్రాన్స్‌ఫరు ఎలా చేశారు ?

శ్రీ సి.హెచ్. వెంకట రామజోగయ్య :— ఫిల్మ్ డెవలప్‌మెంటు కార్పొరేషను కంపెనీస్ యాక్టు క్రింద రిజిస్టరు చేయడం జరిగింది. కంపెనీస్ యాక్టుక్రింద డిస్సాల్వ్ కావాలంటే కొన్ని ఫార్మాలిటీస్ అబ్జర్వ్ చేయవలసి వుంటుంది. ఇప్పుడు ఆ ఫార్మాలిటీస్ అబ్జర్వ్ చేస్తున్నారు. దానికి సంబంధించిన రెజల్యూషను, పబ్లికేషను మొదలైనవాటికి టైము వుంది.

అందుకని యీ టైములో పూర్తి అయ్యేలోగా ఫంక్షన్సు ఉన్నంతకాలం కొద్దో గొప్పో దానిలో ఫంక్షన్సు జరుగుతూనే ఉన్నాయి. లాస్ట్ రిజల్యూషన్ అయిన తర్వాత కానీ అది పూర్తిగా రద్దు అయినట్లుకాదు. ఈలోగా కొన్ని ఫంక్షన్సు యిన్‌ఫర్మేషన్ డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫర్ చేస్తూ ఆ ఫంక్షన్సు పూర్తిగా ఆగిపోకుండా మొత్తంమీద అన్నీ ఫంక్షన్ చేయడానికి చూస్తాము.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్న 9-30 A.M.
కాలంలో బ్రహ్మానంద చిత్రపురి అని యిక్కడ విజయవాడకు వెళ్ళే రోడ్డుప్రక్కనే కొంత స్థలం కేటాయించినారు. ఇక్కడేదో ఆ చిత్రపురి డెవలప్ అవుతుందని ఆ చుట్టుప్రక్కల ప్లాట్సుకొని తీసుకోవడం జరిగింది. మంత్రిగారు చెప్పే స్థలము, బ్రహ్మానంద చిత్రపురికి ఎలాట్ చేసిన స్థలం రెండూ ఒకటేనా ? ఇప్పుడు ఆ చిత్రపురిది షెల్వ్‌చేసినారా ? ఇప్పుడు దానిగురించి ఆలోచన ఉందా ? దానిని యేమైనా డెవలప్ చేస్తున్నారా ?

శ్రీ సి.హెచ్. వెంకట్రామజోగయ్య :— బ్రహ్మానంద చిత్రపురికి యేనాడో విజయవాడ రూటులో ఒక సైటు ప్రభుత్వం ఎలాట్‌చేయడం జరిగింది. ఆతర్వాత ఫిల్మ్ ఇండస్ట్రీస్‌కు సంబంధించిన వారిని అందరినీ యిక్కడకు రప్పించి సైట్సు యిస్తామని చూపించడం జరిగింది. ఆ రోజుల్లో వారందరూకూడా అప్పటికే అన్నపూర్ణ స్టూడియో జూబ్లీహిల్స్‌లో కడితే అది చూసి బ్రహ్మానంద చిత్రపురికన్నా యీ జూబ్లీహిల్స్‌లోనే బాగుంటుందని, జూబ్లీహిల్స్‌లోనే కావాలని అడగడంవల్ల బ్రహ్మానంద చిత్రపురిలో వున్న సైట్సును యివ్వడం మానివేసి, జూబ్లీహిల్స్‌లో పూర్తిగా డెవలప్‌చేయాలని యిప్పుడు యిక్కడనే ప్రయత్నం చేయడం జరుగుతోంది.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— బ్రహ్మానంద చిత్రపురికి సంబంధించిన సైటు యేమి అయింది ? దీనిని యింకా యెవరికయినా ఎలాటుచేసినారా ? లేకపోతే గవర్నమెంటు తీసుకొని యిండస్ట్రీస్ డెవలప్ చేస్తున్నారా ?

మిస్టర్ స్పీకర్ :— అది వేరే ప్రశ్న కదా.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— వారు యిప్పుడే చెప్పినారు. ఇప్పుడు ఆ స్థలం సంగతి ఏమిటి ?

శ్రీ సి. హెచ్. వెంకట్రామజోగయ్య :— అస్థలం యెప్పుడూ మన ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంటుక్రింద కానీ, ఫిలిం డెవలప్‌మెంటు కార్పొరేషను క్రిందకాని లేదు. అది రెవెన్యూ డిపార్టుమెంటుక్రింద ఉంది.

FACILITIES TO THE EMPLOYEES OF ENDOWMENTS DEPARTMENT

29 —

★1592 - Q. Sri A. Lokeswara Rao (Jaggayyapet) :— Wil the Chief Minister be pleased to state .

(a) whether it is a fact that the State High Ccurt has given directicns to treat the employees of the religious and charitable endowments department as Government employees and to extend to them all the facilities like provident fund, leave, dearness allowance and travelling allowance now provided to the Government employees;

(b) whether it is also a fact that when the case was referred to the Supreme Court by the Government, the Supreme Court has confirmed the High Court decision and asked to implement the same;

(c) if so, why the Government have failed to implement the High Court's decision; and

(d) whether necessary steps will be taken at least now ?

ముఖ్యమంత్రి గారి తరపున సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి (శ్రీమతి కె. ప్రతిభాభారతి) :—

(ఎ) లేదండీ. దేవాలయ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించవలసిందని రాష్ట్ర హైకోర్టు ఎట్టి ఆదేశాలను ఇవ్వలేదు. అయితే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల విషయంలో వారిని ప్రభుత్వోద్యోగులుగా పరిగణించి వారు సర్వీసులో చేరిన తేదీనుండి రాష్ట్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా వారికి అన్నిసౌకర్యాలను కల్పించవలసిందిగా హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఆ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీలు దాఖలుచేయడమయింది. ఆ కేసు ఇంకా పెండింగులో ఉంది.

(బి) రాష్ట్ర ప్రభుత్వం దాఖలుచేసిన అప్పీలు ఇంకా సుప్రీంకోర్టులో పెండింగులో ఉంది,

(సి), (డి) ఈ ప్రశ్నలకు తావులేదు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :— ఇది చాలా ముఖ్యమయిన విషయం. ఇప్పుడు రాష్ట్ర శాసనసభ ఒక బిల్లును ఆమోదించి, దేవస్థానంలో వుండేటటువంటి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అందరూ ప్రభుత్వోద్యోగుల క్రిందకు వస్తారని చట్టం చేసిన తర్వాత ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్ళి హైకోర్టు తీర్పు తప్పు అని చెప్పడంలో అర్థంలేదు. మంత్రిగారికి దాని బేగ్‌రౌండు విషయం తెలిసినట్లు లేదు. ఈ చట్టం మన రాష్ట్ర శాసనసభ అమోదించింది. i. e. that they should be treated as Govt employees. రెండవది గవర్నమెంటు దానిని యింప్లిమెంటు చేయలేదు. అ యింప్లిమెంటు చేయకపోతే the employees have gone to the High Court హైకోర్టు యేమి చెప్పిందంటే మీరు యింప్లిమెంటు చేయండి, There is an Act and you implement it... అని ప్రభుత్వానికి డైరెక్షన్ యిచ్చింది. దానిమీద సుప్రీంకోర్టుకు వెడితే, సుప్రీంకోర్టు కూడా దానిని గౌరవించండని యింటరిం డైరెక్షన్ యిచ్చినట్లుగా నాకు తెలిసింది. ఒక వేళ సుప్రీం కోర్టు జడ్జిమెంటు పెండింగులో వున్నప్పటికీ మన అసెంబ్లీ చట్టం చేసిన తర్వాత ఆ చట్టాన్ని అమలు పరచకుండా కన్సాలిడేటెడ్ ఫండులో నుంచి వారి జీతభత్యాలు యిమ్మని చెప్పి వుంటే అది అమలు పరచకుండా ప్రభుత్వం యీ విధంగా కాల యాపన చేయడం మంచిదికాదు. దీనిమీద పాత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి స్థాయిలో ఒక మీటింగు కూడా జరిగింది. నేనుకూడా ఆ మీటింగుకు వెళ్ళినాను. అప్పుడు దీనిని స్థూలంగా వారు అంగీకరించడం కూడా జరిగింది. ఇప్పుడు మంత్రి గారు తిరిగి ఈ ఫైల్స్ అన్నీ చూచి వీలయినంత తొందరలో వీరిని ప్రభుత్వోద్యోగులుగా గుర్తించి జీతభత్యాలు కన్సాలిడేటెడ్ ఫండ్సులో యిచ్చేదానికి యేర్పాటు చేస్తారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— సుప్రీం కోర్టులో పెండింగులో ఉందనేటువంటి యిన్ఫర్మేషను నా దగ్గర ఉంది. ఏది ఏమైనప్పటికీ గౌరవ సభ్యులు సూచించిన సూచనలు తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— పరిశీలించేదేమిటి ? కొత్తమంత్రులు బాగా ట్రయినింగు అయినట్లు వుంది.

మిస్టర్ స్పీకర్ :— చర్యతీసుకొనే ముందు పరిశీలించాలికదా.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— పరిశీలన అయిపోయింది. ఈ అసెంబ్లీ బిల్లు పాస్ చేసింది. అది గెజిట్‌లో పబ్లిష్ అయిన తర్వాత గవర్నరు సంతకం అయి వచ్చింది. ఆ విధంగా వచ్చిన తర్వాత పరిశీలన చేయవలసిన సమస్య ఎక్కడ

వుంది. You have no option. ఆ యాక్టు మరల రిపైలుచేసి అమెండుమెంటు అయినా చేయాలి లేకపోతే దానిని అమలు పరచాలి కాని పరిశీలిస్తానంటే అది సమాధానం యెట్లా అవుతుంది. ఈ ప్రశ్న వచ్చి ఇప్పటికి 4 సార్లు అయింది. నేను 1978 లో ఎం. ఎల్. ఎ. అయిన తర్వాత దీనిని ఇప్పటికి 4 సార్లు అసెంబ్లీలో లేవదీస్తే అప్పుడు పరిశీలించడం, పరిశీలించిన ప్రతి మంత్రి తిరిగి మంత్రి కాకపోవడం జరిగింది. నా వుద్దేశ్యం యేమిటంటే పాపం మంచి మంత్రిణి చక్కగా సమాధానం చెబుతున్నారు, పైకి రావలసిన అమె, ఈ పరిశీలన యెందుకు పెట్టుకుంటారు. పరిశీలన పెట్టుకుంటే మరల ఆ పరిస్థితి యేర్పడుతుందేమోనని, అందువలన ఇంతకుముందే ఈ చట్టాన్ని అమలు జరపాలని కోరినాను. అమలుపరుస్తానని స్పష్టమైన హామీ ఇవ్వమని కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అధ్యక్షా, నేను గౌరవ సభ్యులకు మనవి చేసేదేమిటంటే ప్రభుత్వం కోర్టుకు వెళ్ళడం జరిగింది. ఇంతకుముందు బేగ్రౌండ్ యేదయితే వుందో అది గౌరవ సభ్యులు తెలియజేసినారు. ఇప్పుడు యే విధంగా కోర్టుకు వెళ్ళినారు. అనే విషయం నేను ముందు స్టడీచేసిన తర్వాత తగు నిర్ణయం తీసుకోవాలి. గౌరవ సభ్యులు ఈ విషయంలో వేరొక ఉద్దేశ్యం పెట్టుకోవద్దు. దీనిని వెంటనే పరిశీలించి తగు చర్య తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ గురించి మాత్రమే ఇప్పుడిచ్చిన సమాధానంలో వుంది. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ కాక, యితర సిబ్బంది అనేక తరగతులవారు వున్నారు. వారందరూ చాలాకాలంగా తమ డిమాండ్సును పూర్తి చేయాలని ప్రభుత్వానికి విన్నపాలు చేసుకున్న తర్వాత 15 సంవత్సరాలకు ఒప్పుకుంటున్నారు. ఇంతవరకు వారి విషయం పట్టించుకోలేదు. ఇప్పటికయినా వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ యిస్తారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అధ్యక్షా, దేవాలయాలలో పనిచేసేటటువంటి వుద్యోగస్తులు 1981లో ఒక సమాఖ్యను యేర్పాటు చేసుకొని తమ యిబ్బందులను గురించి ప్రభుత్వానికి వినతి పత్రాన్ని ఇచ్చినారు. ఆ వినతి పత్రాన్ని యిచ్చిన ఉద్యోగుల ఇబ్బందులను పరిశీలించి రికమెండు చేయటానికి అప్పటి రెవిన్యూ శాఖ ఒక కార్యదర్శి తరపున 21-10-1981 న ఒక సంఘాన్ని యేర్పాటు చేయడం జరిగింది. ఈ సంఘం ఆ వుద్యోగుల యిబ్బందులను పరిశీలించి ఆ సమాఖ్య ప్రతినిధులతో చర్చలు జరిపి 10 సూచనలు చేసింది. ప్రభుత్వం యీ 10 సూచనలను అంగీకరించడం జరిగిందని మనవి చేస్తున్నాను. మరి వారేమయినా సమస్యలు తెలియజేస్తే, అవి జెన్యువన్‌గా వున్నట్లయితే ఆ విషయంలో తప్పకుండా పరిష్కరించేదానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

BAR IN CLUB AT BANJARA HILLS

30—

*617-Q. Sarvasri A. G. Krishna, J. Prasada Rao (Satupalli):— Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that a bar is functing in a club in Banjara Hills without licence;

(b) whether the club is situated in residential locality;

(c) the authorities that have permited for functioning the said bar; and

(d) number of bars functioning in twin-cities without licences?

ముఖ్యమంత్రిగారి తరపున, ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి (శ్రీ ఎన్. భాస్కరరావు) :—

ఎ) లేదండి.

బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

డి) ఏవీ లేవు.

శ్రీ ఎ. జి. కృష్ణ :— అధ్యక్షా, ఈ ప్రశ్నవేసి ఒక సంవత్సరం అయింది. శ్రీ బి. వి. మల్లిగారు, ఎక్స్. ఐ. ఎ. యస్, ఆఫీసరు పెట్టిన ఆ క్లబ్, బంజారా హిల్స్‌లో అన్నపూర్ణా స్టూడియోస్‌కు కొంత దూరంలో పెట్టడం జరిగింది. ఈ ప్రశ్న నేను వేసినప్పుడు ఆ బార్‌కు లైసెన్సు లేదు. ఆ క్లబ్‌కు వెళ్ళాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— లైసెన్సులేని క్లబ్‌లకు శాసన సభ్యులు వెళ్ళవచ్చునా ?

శ్రీ ఎ. జి. కృష్ణ :— అది కూడా చెబుతాను. ఆ క్లబ్‌కు లైసెన్సు వుంది. కాని ఆ బార్‌కు లైసెన్సు లేదనే సంగతి తెలిసిన తర్వాతనే నేను ఈ ప్రశ్న వేయడం జరిగింది. ఇప్పుడు భాస్కరరావు గారిని యాక్టింగ్ ముఖ్యమంత్రి అనాలో ఏమనాలో కాని వీరు సంవత్సరం క్రితం సంగతినిబట్టి జవాబు ఇస్తున్నారా? లేక యిప్పటి జవాబును బట్టి ఇస్తున్నారా ? తెలపాలని కోరుతున్నాను.

శ్రీ యన్. భాస్కరరావు :— అప్పటిది, ఇప్పటిదికూడా యిస్తాము. నాకేమీ అభ్యంతరం లేదు.

BUSINESS OF THE HOUSE

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, 329 నోటీసుకు వెళ్ళేముందు, ఒక సీరియస్ ఇష్యూని తమరి పర్మిషన్‌తో సభ దృష్టికి తేదలుచుకున్నాను. చీఫ్ కన్‌సెర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు, మాతూర్‌గారు 30వ తేదీన రిటైర్ కాబోతున్నాడు. రిటైర్ అయిన అధికారికి ఎక్స్‌టెన్‌షన్ ఇస్తూ స్పెషల్ సి. సి. ఎఫ్. గా చేయదలచడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఇదొక క్రొత్తరూపం అయినటువంటిది. స్పెషల్ సి. సి. ఎఫ్. బోర్డు పెట్టడం బాగులేదు. ఆయన మూలంగా ఇదివరకే ఆఫీసులో నానా గొడవలు వచ్చి అడ్మినిస్ట్రేషన్ అంతా దెబ్బతినింది. అటువంటి వారికి ఎక్స్‌టెన్షన్ యివ్వడం ఏమాత్రం బాగులేదు. సీనియర్ మంత్రిగారు ఉన్నారు. వారికి ఎక్స్‌టెన్షన్ ఇవ్వడం న్యాయం కాదని అంటున్నాము. సీనియర్ మంత్రి గారిని సమాధానం యివ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— నోటీసు ఇవ్వండి.

శ్రీ ఎ. జి. కృష్ణ :— అధ్యక్షా, నిన్న ఇదే హౌస్‌లో ఒకమాట మనవి చేశాను. ఈరోజు 11 గంటలకు డిస్ట్రిక్టు ప్లానింగ్ కమిటీ మీటింగు వుంది. సంబంధించిన మినిష్టరు జానారెడ్డిగారు అసెంబ్లీ జరుగుచున్న సమయంలో 11 గంటలకు మీటింగుకు పెడితే నేను ఎలా ఎటెండ్ కావాలి.

మిస్టర్ స్పీకర్ :— తెలియజేస్తాను.

శ్రీ కె. పి. రెడ్డయ్య :— అధ్యక్షా, ఒక ముఖ్యమైన విషయం. ఎ.పి.ఎస్. ఇ.బి. ఇంజనీర్లు స్టేట్‌వైడ్‌గా స్ట్రయిక్ చేయడమనేది ఒక పెద్ద ఆందోళనకరమైన విషయంగా ఏర్పడింది. ఈ సమస్యపై స్పెషల్‌గా జీరో అవర్ పెట్టి....

మిస్టర్ స్పీకర్ :— నోటీసు ఇచ్చారా ?

శ్రీ కె. పి. రెడ్డయ్య :— ఇచ్చాను. రేపు అడ్మిట్ చేయండి.

మిస్టర్ స్పీకర్ :— నోటీసు ఇచ్చివుంటే రేపుగాని ఎల్లుండిగానీ వస్తుంది.

Mr. SPEAKER : At the request of the Minister for Education, I am postponing this matter under Rule 389 : re : collection of donations by T. T. Is and I. T. Is. to tommorrow. He has informed that he did not get adequate information on the matter.

MATTERS UNDER RULE 329

re : non-payment of Excise rentals by the Arrack contractor of Guntur.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఎక్సైయిజు మంత్రిగారు సభలో లేరు. సభకు యీ దుస్థితిపట్టడం ఎమిటి ? క్వశ్చన్ టేకప్ చేసినప్పుడు మంత్రిగారిని పిలుపడం ఏమిటి ? అది బాగులేదు. రేపు యింకొక మంత్రిగారు లేకపోతే యిదే జరుగు తుంది. మంత్రి గారిని గట్టిగా మందలించవలసినదిగా తమరిని కోరుతున్నాను. The House should not be taken for a ride

SRI A. MADAN MOHAN :— Mr. Speaker, Sir, I gave a notice under 329 about the strike going on in Vijayawada. They have entered into 38th day What is the position, Sir ?

Mr SPEAKER : It is admitted It will come. రేపుగాని ఎల్లుండిగాని వస్తుంది.

SRI M. VENKAIAH NAIDU :— Let the House be adjourned to facilitate the Minister to come and answer the 329 matter.

MR. SPEAKER — I have sent a word for him.

SRI A MADAN MOHAN :— This is highly reprehensible and objectionable. We have been lodging protests time and again Inspite of that, the Ministers are not conducting themselves in the manner in which it required. He must give unconditional apology.

(ఎక్సైయిజ్ శాఖామాత్యులు ఇంతలో సభలో ప్రవేశించిరి)

మిస్టర్ స్పీకర్ :— గౌరవ సభ్యులు, మంత్రిగారు సభలో లేరని అంటు న్నారు. (మంత్రిని ఉద్దేశించి) The House cann t wait for you.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :— లేనందుకు క్షమాపణ కోరుతున్నాను. I am sorry, Sir.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :— అధ్యక్షా, గుంటూరు పరిసర ప్రాంతాలలో ఎరాక్ కంట్రాక్టర్ గత 4 నాలుగు మాసాలుగా ప్రభుత్వానికి కట్టవలసిన రెంటల్స్ చెల్లించకుండా కోర్టులో స్టే తీసుకొని రావడం జరుగుచున్నది. గతములో ఇదే కంట్రాక్టరు అతని బావమరిది పేరుతో ఖమ్మంజిల్లాలో 23 లక్షల రూపాయలు ప్రభుత్వానికి చెల్లించలేదు. ఆ విషయం ఎక్సైజు మినిష్టరుగారి దృష్టికి వచ్చిందనుకుంటాను మొత్తము అక్కడ రెంటల్స్ పే చేయకుండా ఎగవేయాలనే ఉద్దేశముతో కోర్టు షెల్టరుతో కార్యక్రమం నడుపుతున్నాడు. ఈ మధ్య సుప్రీం కోర్టునుండి ఆగస్టు 15వ తేదీ వరకు స్టే తీసుకొని వచ్చినట్లుంది. అతను చెప్పే కారణం ఏమిటంటే, గుంటూరులో తీవ్రమైన వర్షాలు వచ్చి, వరదలు వచ్చినవి. సేల్స్ లేనందువల్ల పే చేయలేక పోతున్నానని కుంటిసాకులు చెబుతున్నాడు. అయితే మే వరకు దాదాపుగా 9,56,000 లీటర్ల ఏల్.జి.క్యు. వుంటే దానిలో 50 లక్షల లీటర్లు డ్రా చేయకుండా 8 లక్షల లీటర్సు డ్రా చేయడం అమ్మటంకూడా జరిగింది. ఈ రోజు దాదాపు అక్కడున్న రేట్ల ప్రకారం 5 కోట్ల 75 లక్షల రూపాయలు వసూలు అయ్యేది వుంది. అందులో పే చేసిందికూడా కోటి 30 లక్షల రూపాయలు మాత్రమే. 3 కోట్ల 40 లక్షలు ఖర్చుల క్రింద పోయినా, ఇంకనూ కోటి చిల్లర అతని దగ్గర వుండడానికి అవకాశముంది. కావాలని పే చేయకుండా ఎగవేయాలనే ఉద్దేశముతో వున్నాడు. దానికి కారణం ఎక్సయిజ్ డిపార్టుమెంటువారు కూడా కుమ్మక్కయి వున్నారు. ఈ విషయంపై గుంటూరులో పెద్ద ఆందోళనగా వుంది. ఆనాడు ఎక్సయిజు సూపరిన్‌టెండెంట్ ఏ నెలకు ఆ నెల రెంటల్స్ వసూలు చేసివుంటే ఈ ప్రాబ్లం వచ్చివుండేది కాదు. అప్పుడున్న అధికారి ఒక నెల బ్యాంక్ గ్యారెంటీ విత్‌డ్రాకు పర్మిషన్ ఇచ్చారు; అంటే అధికారులు ఏ విధంగా కుమ్మక్కవుతున్నారో ఆలోచించండి. కర్నూలులో వున్న ఎ. ఇ. ఎస్. కూడా ఈ కంపెనీలో భాగస్తుడుగా వున్నాడు. వాళ్ళంతాకూడా హైదరాబాదుకు వచ్చి ఇక్కడ అధికారులను, లేక క్రింది స్థాయిలో వున్నవారిని లోబరుచుకొని కోర్టులు చర్యలు తీసుకోకుండా వాళ్ళ నిర్లోధిస్తున్నారనేది ఒక వాదనగా వుంది. తగిన చర్య తీసుకోకపోతే ప్రభుత్వానికి కోట్ల రూపాయలు నష్టము వచ్చే అవకాశముంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన ఆదాయం సకాలంలో రాకపోవడంవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక ప్రక్క నాచురల్ కెలామిటీస్ వల్ల నష్టము ఏర్పడు

తున్నది. రావలసిన పన్నులు సకాలంలో వసూలు చేయక పోవడంవల్ల ప్రభుత్వా దాయము తగ్గుతున్నది. ఆ కాంట్రాక్టరు ఎవరయినాగానీ రెండుకోట్ల పైచిలుకు కట్టవలసిన పన్ను సకాలంలో కట్టకుండా ఎక్స్‌టెన్షన్ పొందుతున్నాడంటే డిపార్టు మెంటు సపోర్టు లేకపోతే ఇది జరగదనేది స్పష్టంగా కనబడుతున్నది. ఈనాడు జరుగుచున్నది ఏమిటంటే సుప్రీం కోర్టుకు గాని, హైకోర్టుకుగాని వెళ్ళడం స్టే తేవడం అనేక కేసులలో మనము చూస్తున్నాము. డిపార్టుమెంటు అఫీషియల్స్ కొల్యూడ్ అయి ఇండైరెక్టుగా సపోర్టులేకపోతే ఇది ఈ స్థితి వచ్చేదికాదు. భూమిశిస్తు కట్టక పోతే నెల్లూరు జిల్లాలో బ్యాంకు అధికారులు రైతుల ఇండ్లను జప్తు చేస్తున్నారు. 500 - 1000 రూపాయలు ఇవ్వవలసినవారిని ఈరకంగా ఇబ్బందులు పెడుతున్నప్పుడు ప్రభుత్వ అధికారులు కొంతయినా వసూలుచేయక బకాయిపడిన వ్యక్తులకు ఈ విధంగా అవకాశమిచ్చారు. ఎక్సయిజు డిపార్టుమెంటు బాగా లాభాలు గడిస్తున్నాయని సంతోష పడిపోతున్నప్పటికి మనకు రావలసిన డబ్బులు సకాలంలో రావడం లేదు. ఆ కంట్రాక్టరు బాగా బకాయిలు పడినతరువాత ఆయన ఆస్తులను వేరేవాళ్ళ పేరుతోమార్చి, ఇంకొక కాంట్రాక్టు వచ్చినప్పుడు మరొకచోట మరొకరి పేరుతో కాంట్రాక్టు పని చేస్తు న్నాడు. ఈ కాంట్రాక్టరు ఖమ్మం జిల్లాలో - పేరు ఎవరిదయినప్పటికీ - వారే కాంట్రాక్టుతీసి ప్రభుత్వానికి 25 లక్షలదాకా డబ్బు కట్టకుండా పోయారని పేపర్లోకూడా వచ్చింది. మంత్రిగారి దృష్టికి ఈపాటికి వచ్చివుండునని అనుకుంటున్నాను. ప్రత్యేకంగా యీ కేసులో మంత్రిగారు జోక్యము చేసుకొని దీనిని ఆపుదల చేస్తారా? లేక ఆ కాంట్రాక్టరు ఎక్సైజు డిపార్టుమెంటు అధికారులతో కొల్యూడ్ అయి యీ కల క్షన్స్ ఆపుచేసారా అనేది మంత్రిగారు స్పష్టంగా ప్రకటన చేయాలి. ఆ విధంగా ఆయన చెప్పిన తరువాత దీనిమీద ఏవిధంగా పరిష్కారం చేయాలనేది నేను డిమాండు చేస్తాను. తరువాత యీ కేసు మొత్తాన్ని ధర్మ మహామాత్రకు రిఫర్ చేయాలి. ఆ విధంగా నేను డిమాండు చేస్తున్నాను. అసలు యీ డబ్బుకట్టడం నిలిచిపోతే ప్రభు త్వము ఎందుకు అలసత్వము చూపుతున్నది? కాంట్రాక్టరు హైకోర్టుకు, సుప్రీం కోర్టుకు వెళ్లారు. ఈ విధంగా రెంటల్ ఎరియర్స్ ఉన్నప్పుడు వారు కోర్టుకు వెళ తారని ముందుగా ప్రభుత్వం తెలుసుకొని వారు కోర్టునుంచి స్టేలు తెచ్చుకోకుండా చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. అలా జరగకపోతే యీ ప్రభుత్వశాఖలు ఎందుకు? ఈ ఎడ్వకేట్లు ఎందుకు? వారు చేస్తున్న పని ఏమిటని నేను అడుగు తున్నాను. ఇపుడు సభ్యులు చెబుతున్నారు. 9 లక్షల లీటర్ల సారాయిని తీసుకొని

అందులో 8 లక్షం లీటర్లు సారాయి అమ్మివేసారని చెబుతున్నపుడు ఆ కాంట్రాక్టరుకు రెంటల్స్ కట్టడానికి ఉన్న డిఫికల్టీ ఏమిటి ? సారాయిమీద ప్రభుత్వం ఇచ్చే 'రేటుకు' కాంట్రాక్టరు ప్రజలనుంచి వసూలుచేసే రేటుకు చాలా డిఫరెన్సు ఉంది. అట్లా డిఫరెన్సు లేకపోతే కెండర్సుమీద వచ్చే ఎమౌంటు పెరగదుగదా అని ప్రభుత్వం అంటున్నది. అది వేరే విషయం. ఆ విషయం ఇక్కడ చర్చించడానికి సబ్జక్టు మేటర్ కాదు. ఇపుడు విషయం ఏమిటంటే ఆ కాంట్రాక్టరు తనకిచ్చిన స్టాకు అమ్ముకున్న తరువాత ఆ డబ్బు ఎందుకు గవర్నమెంటుకు కట్టలేదు ? అందుకు ఏ ఏ స్థాయిలో ఏ అధికారులు వారిపైన ఏమిచర్యలు తీసుకున్నారు ? యీ విషయం మీ దృష్టికి ఎపుడు వచ్చింది ? వాటిమీద మీరు తీసుకునే చర్యలు ఏమిటో సభకు తెలియచేస్తారా ?

అబ్కారీ శాఖా మంత్రి (శ్రీ టి. జీవన్‌రెడ్డి) :— అధ్యక్షా, శ్రీ ఆర్. జగన్నాధరావు తదితరులు గుంటూరులోని 110 సారాయి దుకాణాలను రూ. 27,81,512-26ల నెలసరి అద్దెకు, మంగళగిరిలోని 94 సారాయి దుకాణాలకు రూ. 14,17,512-28 ల నెలసరి అద్దెకు, ప్రత్తిపాడులోని 31 సారాయి దుకాణాలను రూ. 3,01,512-16 ల నెలసరి అద్దెకు పాడుకున్నారు. నియమావళి క్రింద అవసరమైన లాంఛనాలను పూర్తి చేసాక లైసెన్సుదారులు లైసెన్సులను పొందారు. 1969, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (సారాయి, కల్లు లైసెన్సుల సాధారణ షరతులు) నియమావళి 28వ నియమం ననుసరించి లైసెన్సుదారులు నెలసరి అద్దెను ప్రతినెల 20వ తేదీలోగా చెల్లించాల్సి వుంటుంది. లైసెన్సుదారులు నెలాఖరులోగా అద్దెలను చెల్లించకపోయినా జారీచేసిన షోకాజు నోటీసులకు జవాబు ఇవ్వకపోయినా లైసెన్సులను సస్పెండు చేయవచ్చును, లేదా రద్దు చేయవచ్చును.

పైలైసెన్సుదారులు కౌలు సంవత్సరం ఆరంభంనుండి అద్దెలను చెల్లించడంలో బకాయిపడ్డారు. 1983 అక్టోబరు నెల అద్దెల విషయంలో లైసెన్సుదారులు 1983, అక్టోబరులో హైకోర్టుకు వెళ్ళారు. గుంటూరు, అబ్కారీ సూపరింటెండెంటు 7-11-83 తేదీన కౌంటరును దాఖలు చేశారు. 31-12-83 లోగా 1983 అక్టోబరు అద్దెను చెల్లించవలసిందిగా లైసెన్సు దారులకు హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది, అయితే, లైసెన్సు దారులు 31-12-83 తేదీ నాటికి అక్టోబరు నెల అద్దెలను చెల్లించలేదు. అందుచేత గుంటూరు, అబ్కారీ సూపరింటెండెంటు 1969, ఆంధ్రప్రదేశ్, అబ్కారీ (సారాయి, కల్లు లైసెన్సు సాధారణ షరతుల) నియమావళి 40వ నియమం ప్రకారం లైసెన్సు దారులు ఇచ్చిన బ్యాంకు హామీ రూ. 19,26,000/- లను 25-1-1984 తేదీన ప్రభుత్వ

ఖాతాకు జమ చేశారు. 31-1-1984 తేదీన గుంటూరు, అబ్కారి సూపరింటెండెంటు తిరిగి హామీలను ఇవ్వవలసిందిగా లైసెన్సుదారులకు నోటీసులను ఇచ్చారు. లైసెన్సుదారుల నుండి ఏట్టి జవాబు అందలేదు. తిరిగి పూర్తి బ్యాంకు హామీని 15 రోజుల లోగా చూపాలని కోరుతూ పార్టీలకు నోటీసులను జారీచేశారు.

1983 నవంబరు నెల అద్దె చెల్లింపుకు సంబంధించి లైసెన్సు దారులు నవంబరు నెల అద్దెను 9-11-1983 నుండి చెల్లించడం ప్రారంభించారు. 20-11-1983 తేదీ నాటికి గుంటూరు గ్రూపుకుగాను 7 లక్షల రూపాయలను, మంగళగిరి గ్రూపుకుగాను 2 లక్షల 50 వేల రూపాయలను ప్రత్తిపాడు గ్రూపుకుగాను 50 వేల రూపాయలను వారు చెల్లించారు. మిగిలిన మొత్తం రూ. 35,00,536-68 పైసలు చెల్లించాల్సి వుంది. నవంబరు నెల అద్దెను చెల్లించనందుకుగాను 1969, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (సారాయి, కల్లు లైసెన్సుల సాధారణ షరతుల) నియమావళి లోని 28వ నియమం క్రింద లైసెన్సుదార్లకు సంజాయిషీ నోటీసు జారీచేయడం జరిగింది. తుదిగా లైసెన్సుదారులు నవంబరు నెల అద్దెను గుంటూరుకు సంబంధించి 3-1-1984 తేదీన, మంగళగిరి గ్రూపుకు సంబంధించి 3-1-1984 తేదీన, ప్రత్తిపాడుకు సంబంధించి 14-12-1983 తేదీన పూర్తిగా చెల్లించారు.

1983, డిసెంబరు నెల అద్దెను లైసెన్సుదారులు 20-12-83 లోగా చెల్లించలేదు. అందువల్ల 1969 ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (సారాయి, కల్లు) లైసెన్సుల సాధారణ షరతుల) నియమావళిలోని 28 వ నియమం క్రింద సంజాయిషీ నోటీసులు జారీచేయడం జరిగింది. లైసెన్సుదారు డిసెంబరు నెల అద్దెను 2-1-84 నుండి చెల్లించడం ప్రారంభించారు. గుంటూరు అబ్కారీ సూపరింటెండెంటు 8-2-1984 తేదీన లైసెన్సులను సస్పెండు చేశారు. బ్యాంకు వారికి వారు యిచ్చిన రూ. 42,50,536-68 పైసల హామీమేరకు మొత్తాలను జమ చేయవలసిందిగా 10-2-84 తేదీన లేఖలు వ్రాశారు. లైసెన్సుదార్లు అబ్కారీ కమీషనరుకు 11-2-1984 తేదీ లేఖలో 10-2-1984 తేదీన డిసెంబరు నెల అద్దె పూర్తిగా జమకట్టినట్లు 11-2-84 నుండి 1984 జనవరి నెల అద్దె చెల్లించడం ప్రారంభించినట్లు 1984 జనవరి నెల అద్దెను చెల్లించడానికి 20-3-1984 వరకు గడువు ఇవ్వవలసిందిగా కోరారు. అయితే, గుంటూరు అబ్కారీ సూపరింటెండెంటు 12-2-184 తేదీ ఆర్‌సి 118/84/బి-5 నెంబరులో 1969, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (సారాయి, కల్లు సాధారణ షరతుల) నియమావళిలోని 31 వ నియమం ఉల్లంఘిస్తూ దాని ప్రకారం కౌలుదార్లు ఆ తేదీవరకు బకాయివున్న కౌలును

చెల్లించినట్లు దాఖలుచేసిన చలాన్లను పరిశీలించకుండానే సస్పెన్షను ఉత్తరువులను తొలగించారు.

1984, జనవరినెలకు సంబంధించిన అద్దెను లైసెన్సుదారులు సకాలంలో చెల్లించలేదు. వారికి సంజాయిషీ నోటీసులు జారీచేయడం జరిగింది. వారు జనవరి నెల అద్దెను 11-2-1984 నుండి జమకట్టడం ప్రారంభించి ప్రత్తిపాడు గ్రూపు మొత్తాలకు 20-3-1984 తేదీన, మంగళగిరి గ్రూపు మొత్తాలను 1-5-1984 తేదీన గుంటూరు గ్రూపు మొత్తాలను 12-5-1984 తేదీన పూర్తిగా చెల్లించారు.

1984, ఫిబ్రవరి నెల అద్దెకు సంబంధించి వారు చెల్లించవలసిన మొత్తం రూ. 45,00,536-78 పైసలు కాగా వారు 28-5-1984 తేదీ నాటికి కేవలం రూ. 16,26,512-26 పైసలు చెల్లించారు. ఇంకా వారు రూ. 28,74, 024-52 పైసలు చెల్లించవలసి వుంది.

1984, మార్చి, ఏప్రిల్, మే నెలలకు చెల్లించవలసిన అద్దె మొత్తాలకు సంబంధించి లైసెన్సు దారులు ఇంతవరకు అద్దె మొత్తాలను చెల్లించలేదు. జూన్ 1వ తేదీవరకు చెల్లించవలసిన మొత్తం బకాయి సుమారు రూ. 1,71,32 824-68 పైసలు కాగా జూన్ 20 వ తేదీ నాటికి బకాయిపడి జూన్ 30వ తేదీ నాటికి చెల్లించవలసిన అద్దె రూ. 45,00,536-68 పైసలు. ఇందులో భర్తీచేయని బ్యాంకు గ్యారంటీతో సంబంధం లేకుండా చెల్లించిన బ్యాంకు హామీ మొత్తాలతో సహా మొత్తం జమలు రూ. 1.2 కోట్ల మేర వున్నాయి. లైసెన్సుదారు హైకోర్టులో 21-5-84 తేదీన నెం. 40602, 40605, రిట్ మిసలేనియస్ ధరఖాస్తులను దాఖలు చేశారు. అబ్కారీ సూపరింటెండెంటు లైసెన్సులను సస్పెండు చేయకూడదని, రద్దు చేయకూడదనీ అయితే వారికి సారాయి సరఫరా చేయవలసిందని 24-5-84 తేదీన ఆదేశిస్తూ తాత్కాలిక ఉత్తరువులను హైకోర్టు జారీచేసింది. 28-5-84 తేదీన హైకోర్టులో స్టే తొలగింపు ధరఖాస్తు దాఖలు చేయగా 30-5-1984 తేదీన హైకోర్టు తన ఉత్తరువులో ఈ క్రిందివిధంగా ఆదేశించింది.

1. డిపాజిట్లలో ఉన్న మొత్తాలను బ్యాంకు హామీ క్రింద వున్న మొత్తాలను 1984, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే నెల బకాయిల క్రింద సర్దుబాటు చేయాలి. ఆ విధంగా సర్దుబాటు చేసిన తర్వాత యింకా బకాయి వున్నట్లయితే ఆ మొత్తాన్ని కంట్రాక్టరు యీ రోజు నుండి ఒక మాసం లోపల చెల్లించాలి.
2. కాంట్రాక్టరు అద్దెను క్రమంగా చెల్లించాలి.
3. ఇకమీదట కట్టవలసిన అద్దెను చెల్లించడములో బకాయిలకు తక్కువ మొత్తము చెల్లించినట్లయితే రెస్పాండెంటు లైసెన్సును రద్దు చేయవచ్చు. ధరఖాస్తుదారు బకాయి పడినందువల్ల ధరఖాస్తుదారు బకాయిలు తిరిగి చెల్లించనందున తిరిగిజరిపిన వేలంపాటలో శాఖకు నష్టమువచ్చినట్లయితే ఆమొత్తాన్ని కూడా లైసెన్సుదారునుండి రాబట్టుకోడానికి శాఖ హక్కు కల్గిఉంటుంది.

30-5-84 తేదీన హైకోర్టు చేసిన ఉత్తరువుపై శాఖ నెం. 840/84 రిట్ అప్పీలు దాఖలుచేసింది. శాఖ సమర్పించిన వివరణ ప్రకారం కంట్రాక్టరునుండి అద్దెక్రింద రావలసిన బకాయిలు రు. 1,72,97,167 ల మొత్తాన్ని ఈ క్రిందతెల్పిన పద్ధతిలో ఆయా తేదీలలోగా చెల్లించాలని 13-6-84 హైకోర్టు ఉత్తరువుచేసింది.

1. 18-6-1984 రు. 50,00,000/లు

2. 29-6-1984 రు. 50,00,000/లు

3. 15-7-1984 రు. 72,97,167/లు

1984 జూన్ నెలకు చెల్లించాల్సిన అద్దెను 20-6-1984 తేదీనగాని, ఆ తేదీలోగా గాని కంట్రాక్టరు చెల్లించివేయాలి. 16, 18 నియామకాల క్రింద చెల్లించిన డిపాజిట్టులను 30వ నియమంలో నిర్దేశించినవిధంగా సర్దుబాటుచేయడం జరుగుతుంది. పైన తెల్పిన నిబంధనలను వేటినైనా కంట్రాక్టరు ఉల్లంఘించినట్లయితే ఈ ఉత్తరువు రద్దు అవుతుంది. ఆ తరువాత చట్టంప్రకారం శాఖ చర్యతీసుకోవచ్చు.

కంట్రాక్టర్లు 18-6-1984 తేదీ సాయంత్రం 5 గంటల వరకు అద్దెపైకం చెల్లించలేదు. అందువల్ల సాయంత్రం 5 గంటలతర్వాత అబ్కారీ సూపరింటెండెంటు రద్దు వుత్తర్వులు జారీచేశారు. గుంటూరు సబ్ ఇన్‌స్పెక్టరు 18-6-1984 తేదీ సాయంత్రం 6-30 గంటల సమయంలో కంట్రాక్టరు నౌకరుకు ఉత్తరువులు అందజేశారు. గుంటూరు సారా గోదాములలో వున్న నిల్వలను జప్తుచేసి ఆ రాత్రి 10 గంటలప్పుడు ఆ నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. 18-6-1984 తేదీన పంపిన టెలిగ్రాంలో సుప్రీంకోర్టు అర్జీదారైన ఆర్. జగన్నాధరావు 29-6-1984 తేదీన లేదా ఆ తేదీలోగా రు. 50,00,000/లు (యాభై లక్షలు) 16-8-1984 తేదీన లేదా ఆ తేదీలోగా రు. 1,00,00,000 (ఒక కోటి), 15-9-1984 తేదీన లేదా ఆ తేదీలోగా మిగతా పైకాన్ని అంతటిని డిపాజిట్టు చేయాలని ఆదేశించింది. గుంటూరు, మంగళగిరి, ప్రత్తిపాడులలోని సారా దుకాణాలు నడపడానికి సంబంధించి 18-6-1984 తేదీనవున్న పరిస్థితిని యథాతథంగా కొనసాగించాలనికూడా సుప్రీంకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు వుత్తర్వు అందకముందే లైసెన్సును రద్దుచేసి గోదామును మూసివేసినందున సుప్రీంకోర్టు వుత్తర్వులు అందే సమయానికి ఉన్న పరిస్థితిని యథాతథంగా కొనసాగించడం జరిగింది.

అయితే 18-6-84 తేదీన గుంటూరులోని ఆబ్కారీ సూపరింటెండెంటు జారీ చేసిన ఉత్తరువులను సుప్రీంకోర్టు 19-6-84 తేదీన టెలిగ్రాఫిక్ ఉత్తర్వులద్వారా సస్పెండుచేస్తూ 18-6-84 తేదీ ఉదయం వున్న యథాపూర్వస్థితిని కొనసాగించవలసిందని ఉత్తర్వు చేసింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలుపరచడం జరిగింది.

ఆ స్టే ఉత్తర్వులను తొలగించవలసిందని వెంటనే సుప్రీంకోర్టును కోరుతూ రిట్ అపీలు నెం. 840/84 తో హైకోర్టు యిచ్చిన ఉత్తర్వులపై అప్పీలు దాఖలుచేయవలసిందని, ఈ కేసులో అటార్నీజనరలు సేవలను కూడా వినియోగించ వలసిందని సుప్రీంకోర్టులోని అడ్వకేటు-ఆన్-రికార్డును కోరడమైనది.

పై కేసులో 22-6-84 న సుప్రీంకోర్టులో స్పెషల్ లీవు పిటీషను దాఖలు అయిందని, అది ఏ సమయంలోనైనా విచారణకు రావచ్చునని అడ్వకేటు ఆన్ రికార్డు ఫోనులో ఆబ్కారీ కమీషనరుకు తెలియజేశారు. స్టే ఉత్తర్వులను సత్వరంగా తొలగించేందుకు వత్తిడి చేయవలసిందిగా కూడా ఆయనను కోరడమయింది.

ఈ విషయానికి బాధ్యులయిన అధికార్లకు సంబంధించి, ఆబ్కారీ సూపరింటెండెంటు శ్రీ కె. ఎస్. మీనయ్య 26-10-83 నుండి 22-2-84 వరకు గుంటూరులో ఆబ్కారీ ఇన్‌చార్జి సూపరింటెండెంటుగా వున్నారు. ఆబ్కారీ సహాయ సూపరింటెండెంటు శ్రీ డబ్ల్యు. జె. ఏ. మనోరంజన్ 23-2-84 నుండి 10-5-84 వరకు ఇన్‌చార్జి సూపరింటెండెంటుగా వున్నారు. శ్రీ. కె. ఎస్. మీనయ్య తన ఆదాయ వనరులకు మించి ఆస్తులు కలిగివున్నట్లు అవినీతి నిరోధకశాఖవారు పెట్టిన మరో కేసుకు సంబంధించి ఆయన ప్రస్తుతం సస్పెన్షనులో వున్నారు. ఈ కేసుకు సంబంధించి ఆయనపై నేరాలు ఆరోపించడం జరుగుతున్నది. ప్రభుత్వ రాబడిని పరిరక్షించలేక పోయినందుకు శ్రీ మనోరంజన్‌ను ఆబ్కారీ కమీషనరు సస్పెండు చేశారు.

1984 మార్చి వరకు గుంటూరులో డెప్యూటీ కమీషనరు అదనపు బాధ్యతలు వహించి ప్రస్తుతం రంగారెడ్డిజిల్లా డెప్యూటీ కమీషనరుగా వున్న శ్రీ హరివదన్ లాల్‌ను ప్రస్తుతం గుంటూరు డెప్యూటీ కమీషనరుగా వున్న శ్రీ వెంకటేశ్వర్లును ఈ విషయంలో సంజాయిషీలు కోరడం జరిగినది.

సంబంధిత సర్కిలు ఇన్‌స్పెక్టరుపైన, సబ్ఇన్‌స్పెక్టరుపైన చర్య ప్రారంభించవలసిందిగా కూడ గుంటూరు డెప్యూటీకమీషనరును కోరడం జరిగింది.

10-00 a.m

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— మధ్యలో సూపరింటెండెంటు లైసెన్సును రద్దు చేశారు. ఎవరు దానిని రెన్యూ చేశారు అంటే సూపరింటెండెంటే దానిని రెన్యూ చేశారన్నారు. సూపరింటెండెంటు అప్పుడు రెన్యూ చేస్తే అప్పుడు సస్పెండు చేయకుండా చాలా జాప్యము చేసి సస్పెండు చేయవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది? 1 కోటి 72 లక్షలు బకాయి వుంటే ఆ కాంట్రాక్టరు ఎవరో-ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో అనుకొంటాను-గుంటూరుకు సంబంధించిన వార్తలో ప్రముఖముగా పత్రికలలో వచ్చే వరకు తెలియదు. వారికి నెల సమయం ఇచ్చినందుకు కొంప మునిగిపోదు. హైకోర్టుకు, సుప్రీమ్ కోర్టుకు రెండుసార్లు వెళ్ళి పిటీషన్ దాఖలుచేస్తూ వుంటే ప్రభుత్వ అడ్వకేట్స్, ఎక్సయిజ్ డిపార్టుమెంటు అడ్వకేట్స్ ఏమిచేస్తున్నారు. హైకోర్టు 24 న స్టే యిస్తే 25న రిట్ అపీలు దాఖలు చేశారు. 24వ తేదీన కోర్టు స్టే ఇవ్వక ముందే కేవియట్ పిటీషన్ దాఖలు చేసి వుండవలసింది. మంత్రిగారు కాదంటే హైకోర్టు, తరువాత సుప్రీమ్ కోర్టు రూటిన్ ప్రొసీజర్ వుండనేవుంది. ఈ విషయాలలో డిపార్టుమెంటుకు అనుభవం వుంది. ఎందుకు ఈ విషయంలో దర్యాప్తు చేయలేదు? ఈ కేసుకు సంబందించి యే యే స్థాయిలో ఎప్పుడు జాప్యం జరిగింది? దీన్ని గురించి డిపార్టుమెంటు స్థాయిలో చేసే విచారణ వలన న్యాయము జరగదు. డెప్యూటీ కమీషనర్ గారిని సంజాయిషీ కోరమంటున్నారు. విషయమంతా బయటకు తీయడానికి మహామాత్రకు రిఫర్ చేస్తారా? ఇది ఎప్పుడు వీరి దృష్టికి వచ్చింది?

శ్రీ టి. జీవనరెడ్డి :— తప్పక మహామాత్రకు రిఫర్ చేయడం జరుగుతుంది. ప్రభుత్వం తరపునుంచి ఎవరి జోక్యములేదు. అధికారుల విల్లిపతమూలముగా ఈ విధమయిన జాప్యము జరిగింది. మార్చి, ఏప్రెల్, మే ఈ మూడు నెలల్లో ఎక్స యిజ్ సూపరింటెండెంటు ఇన్‌చార్జి సరియైన నిర్ణయం, చర్య తీసుకోకపోవడం వలన ఈ అవకాశం కాంట్రాక్టరుకు జరిగిన మాట వాస్తవము. ఎక్సయిజ్ సూపరింటెండెంటును సస్పెన్షన్‌లో వుంచడం జరిగింది. వేరే విధంగా విచారణ చేయించడం గాని, ధర్మమహామాత్రకు రిఫర్ చేయడానికి గాని ఎలాంటి అభ్యంతరం లేదు. వన్ మంత్ రెంటల్స్ వసూలు చేయడానికి అవకాశం యిచ్చారనేది నిజము కాదు. ఎక్సయిజ్ రేంటల్స్ గవర్నమెంటుకు రెమిట్ చేయాలని నోటీసు యిస్తే గవర్నమెంటుకు రెమిట్ చేయకుండా పార్టీకి ఇవ్వడం జరిగింది. బ్యాంకు అధికారులు ఆ పార్టీకి ఫేవర్ చేసి నట్లు కన్పిస్తున్నది. స్టేటు బ్యాంకు హైదరాబాదు అధికారుల పైన క్రిమిల్ మరియు సివిల్ కేసు పెట్టడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. ఇప్పటి వరకు 1,87,28, 974 రూపాయలు ఆ కాంట్రాక్టరు బకాయి వున్నారు. దాన్ని గురించిబ్యాంకు గ్యారంటీ 1 కోటి 20 లక్షలు. సుప్రీమ్ కోర్టు స్టే వెకేషన్‌కు చర్యలు తీసుకొంటున్నాం.

కమీషనర్‌గారు రెండుసార్లు ఢిల్లీకి వెళ్ళారు. సుప్రీమ్ కోర్టు అటర్నీ జనరల్ అపియర్ అయితే బాగుంటుందని డేట్ కొరకు చూస్తున్నాం. ఈ 4 రోజులలో డబ్బు రికవరీ చేయడానికి చర్యలు తీసుకొంటున్నాము. నేను పేపర్స్‌లో చూడగానే కమీషనర్ గారిని నెటరుద్వారా ఇది ఏ విధంగా, ఎందుకు జాప్యము జరిగింది. దీనికి బాధ్యులు ఎవరు అని అడగడం, వారు ఇన్ఫర్మేషన్ పంపడం జరిగింది. I am in touch practically with this affair.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— బ్యాంకు గ్యారంటీ ఏదయితే ఉందో అది డ్రా చేసి కంట్రాక్టరుకు పే చేసినప్పటికి అది 20 లక్షలు వుండటానికి అవకాశం లేదు. కంట్రాక్టరు లీటరు రు. 60/ లకు అమ్ముతున్నారు. డిపార్టుమెంటు వారు లెక్కలు చూపించేటపుడు క్రింద లెవెల్‌లో వున్న సి. ఐ. లీటరు రు. 30 లకు అమ్మారని సర్టిఫికేట్ యిస్తారు. వినియోగదారులు దోపిడీకి గురవుతున్నారు. సేల్స్‌టాక్స్ పోతుంది, ఈ సర్టిఫికేట్ యిచ్చేటప్పుడు మోసము జరుగుతోంది. ప్రభుత్వానికి రావలసిన డబ్బు రావడంలేదు. కోట్ల రూపాయలు సంపాదించే ప్రతి ఫరమ్ నష్టాలు చూపిస్తున్నారు. ప్రతి జిల్లాకు ఒక సీల్డ్ ప్యాకేజి సిస్టమ్ రాకపోతే కల్తీని ఆపడం గాని, దోపిడీని తగ్గించడం గాని సాధ్యము కాదు. కర్నాటకలోను, ఇతరచోట్ల పెట్టిన విధంగా మన దగ్గర కూడ ఒక సీల్డు ప్యాకేజి సిస్టమ్ పెట్టవలసిన అవసరం వుంది. లేకపోతే దళారులు బాగుపడుతున్నారు. ప్రజలు దోపిడీకి గురవుతున్నారు. ప్రభుత్వానికి రావలసిన డబ్బు రావడంలేదు. దీనిపైన విచారణ చేయించాలి. 9వ నెలలో అక్షన్స్ వస్తాయి. వారు పే చేసేదేమీ వుండదు. కనుక తీవ్రమైన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. జీవనరెడ్డి :— బ్యాంకు గ్యారంటీ ఏదయితే వుందో ఆ డబ్బు బ్యాంకు అధికారులు తమ పెర్సనల్ రిస్క్‌తో పార్టీకి యివ్వడం జరిగింది. దానికి బ్యాంకు అధికారులు బాధ్యులవుతారు కాని ప్రభుత్వం ఏ విధంగాను నష్టపోదు. రాష్ట్రము మొత్తముమీద 99 శాతం కలెక్షన్స్ వున్నాయి. రెంటల్ కలెక్షన్స్ ఏ విధంగాను నిర్లిప్తత జరగడం లేదు. ఎక్కడా కూడ గ్యారంటీకి మించిగాని, టైము కాని యివ్వడం లేదు. అన్ని కలెక్షన్స్ సక్రమముగా జరుగుతున్నాయి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఈ విషయంలో పేపరులో పడిన రోజున మంత్రిగారు తన దృష్టికి వచ్చిందన్నారు. కమీషనర్ గారికి తెలియజేశాను అన్నారు. I am not here to doubt the bonafides or the honesty of the Commissioner, because the Commissioner is also a man with good reputation.

మంత్రిగారి దృష్టికి వచ్చినప్పటినుండి టచ్‌లోవుండి శ్రద్ధతో చూస్తూంటే ఈ విషయంలో ఆలస్యం ఎందుకు జరిగింది ? It is good that he has accepted that it has come his notice after it is being published in the papers. దానిపైన వారు ఏమి చర్య తీసుకొన్నారు. క్రిందవున్న సూపరింటెండెంటు లిక్కర్ డ్రా చేయకుండా వుండి అప్పీలు పెట్టుకొంటే అవకాశం ఇచ్చినా అర్థము వుంది. మొత్తము డ్రా చేశారని ఇన్‌ఫర్మేషన్. 90 శాతముపైన డ్రా చేసినతరువాత మెర్సీ చూపించవలసిన అవసరం లేదు. The entire thing is revolving on one Superintendent of Excise That Superintendent is already under A C B trap. కేసులో కేసు అవుతుంది. ఏమి మునిగిపోతుంది ? అందువల్ల ఈ మొత్తమును వ్యవహారం అంతా మహామాత్రకు రిఫర్ చేస్తారా ? అటర్నీ జనరల్‌కు ప్రభుత్వమే స్వయముగా ఉత్తరం వ్రాసి అర్జంటు విషయం. ఆక్షన్స్ స్టార్ట్ అయితే కలెక్ట్ కావడం కష్టము. అదనముగా 60 లక్షలు వసూలు కావాలి. దీని విషయంలో ఇంట్రెస్ట్ తీసుకోవాలని అటర్నీ జనరల్‌గారిని రిక్వెస్ట్ చేయాలి. బ్యాంక్ మేనేజిమెంటునుండి ప్రీవియస్ కేసెస్‌లో ఈ విధంగా జరిగింది. ఈ విషయంలో పొరపాటు అని సర్దుకోడానికి ప్రయత్నం చేశారు. Rs. 60 lakhs also is not a small amount. Even the State Bank of Hyderabad also must be informed about the fraud.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :— అధ్యక్షా, గౌరవసభ్యులు కోరిన విధంగా ఈకేసును ధర్మమహామాత్రకు నివేదించడానికి ఒప్పుకోవడం జరిగింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు జనరల్ మేనేజర్‌గారికి ఈ విషయంలో మీ అధికారులు పొరపాటు చేయడం జరిగిందని ఇదివరకే ప్రభుత్వం నివేదించడం జరిగింది. జనరల్‌మ్యానేజర్ ద్వారా అప్పటి సంబంధిత స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు అధికారులను కూడా తొలగించడం జరిగింది. పేపర్లో రాకముందే ఈ ట్ర్యాప్ జరిగింది. పేపర్లో వచ్చిన తరువాత పూర్తిగా పరిశీలనచేసి హైకోర్టులో రిట్ అపీల్ దాఖలు చేసినప్పటినుంచి వెకేషన్‌కొరకు దాని అప్పీల్‌కొరకు వెంటనే చర్య తీసుకోవడం జరిగింది. సుప్రీం కోర్టుకు పోయినప్పుడు కూడా కమీషనర్ గారిని ప్రత్యేకించి దీని విషయమై చర్య తీసుకోవడానికి ఢిల్లీకి పంపడం జరిగింది. మీసయ్యామీద ఒక కేసు ఉన్నది. ఆ తరువాత వచ్చిన మనోరంజన్ ఎక్సయిజు సూపరింటెండెంటు దీనికి బాధ్యుడు. ఇతని కాలంలో మూడు మాసాలు మార్చి, ఏప్రిల్, మే నెలలో డ్యూ పడింది. అతనినికూడా సస్పెన్షన్లో పెట్టడం జరిగింది. వీళ్ళపైన సంబంధిత డెప్యూటీ కమీషనర్‌కు కూడా

బాధ్యత ఉంటుంది కనుక ఈ కేసును ఎందుకు నిలిపి వేస్తారని వారి దగ్గరినుంచీ ఎక్స్‌ప్లనేషన్ కోరడం జరిగింది. ఎక్స్‌ప్లనేషన్ వచ్చిన తరువాత వారిపైన తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది. దీనిలో ఏవిధమైన జాప్యం ప్రభుత్వం నుంచీ జరగడంలేదు. ఒక్కరినీ వదిలిపెట్టకుండా ఖచ్చితంగా ఎటువంటి చర్యఅయినా తీసుకుంటాము. ఒకరిని వదిలిపెడితే మిగతావారు కూడా ఎడాప్ట్‌చేసేపని జరుగుతుంది కనుక గట్టి చర్య తీసుకుంటాము.

— 0 —

CONDOLENCE MOTIONS

re : Demise of Sri R. Venkateswara Rao, former Member of the Andhra Pradesh Leglsiative Assembly.

MR. SPEAKER :— "This House places on record its deep sense of sorrow at the demise of Sri R. Venkateswara Rao, former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

Sri R. Venkateswara Rao was elected from Medak constituency in 1952 and 1957 General elections. He was born in 1921 at Tekmal, Andole Taluk, Medak district.

He was a Lawyer and a Social Worker. He was a staunch nationalist and courted imprisonment when he offered Satyagraha during struggle for liberation.

He served people in many ways. He founded Libraries and organised Schools for Adults in rural areas. May his soul rest in peace.

MR. SPEAKER :— The question is :

"The House places on record its deep sense of sorrow at the demise of Sri R. Venkateswara Rao, former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympahy to the members of the bereaved family.

The House adopted the motion nem con.

— 0 —

re : Demise of Sri K Anthaiah, former member of the Andhra Pradesh Legislative Assembly.

MR SPEAKER :— "This House places on record its deep sense of sorrow at the demise of Sri K. Anthaiah, former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

Sri K. Anthaiah was elected from Sanga Reddy Constituency in 1957. He was very simple and honest He served for the upliftment of down-trodden

He endeavoured to improve the Social and Economic conditions of the people in the countryside particularly these of Harijans and Girijans May his soul rest in peace.

MR. SPEAKER :— The question is :

"This House places on record it deep sense of sorrow at the demise of Sri K Anthaiah, former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

The House adopted the motion nem con.

CALLING ATTENTION TO MATTER

re : Killing of two police personnel by the dacoits on 14-6-84 while transit from Warangal Jail to Nalgonda.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు):— అధ్యక్షా, ఉత్తర భారతదేశంలో పేరు మోపిన బందిపోటు దొంగల ముఠాకు చెందిన సదానందస్వామి, అజాద్‌సింగ్, అశోక్‌కుమార్ మెహ్రా, సుచాసింగ్, ప్రేంజిత్‌సింగ్‌లు 23-7-1983 తేదీ రాత్రి చిట్యాల, కోదాడ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో బందిపోటు దొంగతనాలు చేశారు. వారిని మధిర పోలీసులు, మధిర రైల్వే స్టేషనులో 24-7-1983 తేదీన అరెస్టు చేశారు. 38 రివాల్వర్ ఒకటి, దేశవాళీ రివాల్వర్లు మూడు, తూటాలు, దొంగిలించిన నగలు మొదలగు వాటిని వారినుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారిని వరంగల్లు లోని సెంట్రల్ జైలులో వుంచారు.

నల్గొండలోని అసిస్టెంటు సెషన్స్ జడ్జి ఎదుట హాజరు పరచేందుకు 14-6-1984 తేదీ ఉదయం 8-15 నిమిషాలకు పోలీసు ఎస్కార్టు పార్టీతో వరంగల్లు సెంట్రలు జైలునుండి ఈ అయిదుగురు నేరస్థులను తరలించడం జరిగింది. డ్రైవరుతోపాటు ఈ పోలీసు ఎస్కార్టు పార్టీతో ఒక రిజర్వు సబ్ యినస్పెక్టరు, ఒక హెడ్ కానిస్టేబులు, ఆరుగురు కానిస్టేబుళ్లు వున్నారు. సదానందస్వామి, అజాద్‌సింగ్‌లు ఇద్దరికీ కలిపి ఒకే చెయినుతో బేడీలు వేశారు. అదే విధంగా సుచాసింగ్, అశోక్‌కుమార్ మెహ్రాలు ఇద్దరికీ కలిపి ఒకే చెయిన్‌తో బేడీలు వేశారు. కాగా ప్రేంజిత్‌సింగుకు విడిగా బేడీలు వేశారు. అయితే ఈ ముగ్గురికి కలిపి ఒకే చెయిన్ కట్టారు. రిజర్వు సబ్ యినస్పెక్టరు వద్ద తూటాలతో కూడిన 38 రివాల్వర్ వుంది. కాగా హెడ్ కానిస్టేబుల్ వద్ద అయిగురు కానిస్టేబుళ్ళ వద్ద 303 రైఫిళ్లు వున్నాయి. ఒక పోలీసు కానిస్టేబులు బేడీలను, చెయిన్‌లను పట్టుకున్నాడు. వ్యాను జనగాను చేరుకోగానే, ఖైదీలు టీ త్రాగటానికి వ్యానును ఆపవలసిందిగా రిజర్వు సబ్ యిన్‌స్పెక్టరునుకోరారు. రిజర్వు సబ్ యినస్పెక్టరు అందుకు నిరాకరించారు. వ్యాను రామన్నపేటకు చేరుకోగానే ఐదు మంది ఖైదీలు పోలీసులను ఎగతాళి చేస్తూ అల్లరిచేయడం మొదలుపెట్టారు. పోలీసు ఎస్కార్టు పార్టీ హెచ్చరించగా వారు ఊరుకున్నారు.

మధ్యాహ్నం 12 గంటల సమయంలో వ్యాను నార్కట్‌పల్లి దాటి 2 కి. మీ. వెళ్ళిన తరువాత ఐదుమంది ఖైదీలు మూకుమ్మడిగా అరుస్తూ, గొలుసులు, బేడీలతో చిన్న చిన్న కత్తులతో పోలీసులపైన దాడిచేశారు. సదానందస్వామి, అజాద్‌సింగు రిజర్వు సబ్ యినస్పెక్టపైన అకస్మాత్తుగా వెనుకనుండి దాడిచేసి, ఆయన మెడచుట్టూ గొలుసులను వేసి గట్టిగా నొక్కారు. కడుపులో, మెడపైన, చేతిపైన కత్తులతో పొడిచి ఆయన వద్ద నుండి రివాల్వరును లాక్కోవడానికి ప్రయత్నించారు. రక్తం కారుతున్న గాయాలు అయినప్పటికీ రిజర్వు సబ్ యినస్పెక్టరు డ్రైవర్‌ను వ్యాను ఆపమని సంజ్ఞచేయగా, డ్రైవరు వ్యానును ఆపు చేశాడు. నేరస్థుడు సదానందస్వామి రివాల్వర్‌ను అందుకునేలోగా డ్రైవరు రివాల్వరును పౌచ్ నుండి స్వాధీనం చేసుకోగలిగాడు. ఈ ఘర్షణలో సదానందస్వామి తన చేతిని బేడీనుండి వదిలించుకొన్నాడు. అజాద్‌సింగు రోడ్డుపైకి దూకాడు. ఆయనకూడా పోలీసు కానిస్టేబులు పార్థసారధి నుండి ఆయుధాన్ని లాగివేసుకోవడానికి ప్రయత్నించగా కానిస్టేబులు కాల్పులు జరిపాడు. ఫలితంగా అజాద్‌సింగు మరణించాడు. ఇలావుండగా, నిందితుడు ప్రేంజిత్

సింగు హెడ్ కానిస్టేబులు గంగయ్యను కత్తితో పొడిచి, ఆయన వద్దనుండి ఆయుధాన్ని లాక్కోవడానికి ప్రయత్నించగా కానిస్టేబులు సమ్మయ్య అతని ప్రయత్నాన్ని విఫలం చేశాడు. అటుపిమ్మట వేదిక నుండి చేతులు తొలగించుకొన్న ఇతర ఖైదీలతోసహా నిందితుడు పరారు అవ్వడానికి ప్రయత్నించారు. హెడ్ కానిస్టేబులు గంగయ్య గాయపడినప్పటికీ ప్రేమజిత్‌సింగును వెంటాడి అతనిని కాల్చి చంపాడు. కానిస్టేబులు సమ్మయ్య సుచాసింగును వెంటాడి అయనపై కాల్పులు జరిపినప్పటికీ సుచాసింగు తప్పించుకొని పారిపోయాడు. గాయాలు తగిలిన రిజర్వ్ సబ్ యినస్పెక్టరు సీటుపైన వాలిపోయాడు. వ్యాను డ్రైవరు మల్లయ్య, పోలీసు కానిస్టేబులు నూరయ్య గాయపడిన రిజర్వు సబ్ ఇనస్పెక్టరును బయటికి తీసుకురావడానికి ప్రయత్నిస్తుండగా వారిని సదానందస్వామి కత్తితో పొడవడానికి పూనుకొన్నాడు. కానిస్టేబులు పార్థసారధి ఆయనను కాల్చి చంపాడు. అశోక్‌కుమార్ మెహ్రా అనే ఇతర నిందితుడు పోలీసులపైన దాడిజరిపి రోడ్డుకు పశ్చిమ దిశగా పారిపోయాడు. పోలీసు కనిస్టేబులు బి. మహేందరరెడ్డి, గోవర్ధన్, సమ్మయ్య అయనను వెంటాడారు. హెచ్చరిక చేసినప్పటికీ, నిందితుడు ఆగలేదు. అప్పుడు పోలీసులు అయనపై కాల్పులుజరిపారు. ఫలితంగా ఆయన మరణించాడు. ఐదుగురు ఖైదీలలోను సుచాసింగు తప్పించుకో గలిగాడు. కాగా మిగతా నలుగురిని పోలీసులు కాల్చి చంపారు. పరిస్థితి ఆందోళనకరంగావున్న రిజర్వు సబ్ యినస్పెక్టరు సయ్యద్ అఫ్జర్‌ను, హెడ్ కానిస్టేబులు గంగయ్యను నల్గొండ ఆసుపత్రికి తరలించారు. కాని ఆ ఇద్దరూ ఆసుపత్రికి చేరకముందే మరణించారు.

ఆర్. టి. సి. బస్ నెం. ఏ ఏ జడ్. 2325 డ్రైయివరు, కండక్టరుద్వారా సమాచారం అందినమీదట నల్గొండ పోలీసు సూపరింటెండెంటు అదనపు పోలీసు సూపరింటెండెంటుతోను, పోలీసు సిబ్బందితోను కలిసి ఆ ప్రదేశానికివెళ్ళి తప్పించుకపోయిన ఖైదీని వెతకడానికి ఏర్పాట్లు చేశారు. నల్గొండ తహసీల్దారు అన్ని మృతదేహాల శవపంచాయతీ జరిపారు. శవపరీక్షకూడా జరిపించారు. నల్గొండ కలెక్టరు, జాయింట్ కలెక్టరు, హైదరాబాదురేంజి ప్రత్యేక ఐ. జి. పి. (ఎల్. ఓ.) అడిషనల్ ఐ. జి. పి. (క్రైమ్స్), డి. ఐ. జి. నేరంజరిగిన స్థలం సందర్శించారు.

తదుపరి విచారణ పనిని సి. బి. సి. ఐ. డి. కి అప్పగించడం జరిగింది. పరారీలోవున్న ఖైదీ జాడ తెలుసుకునేందుకు ఒక అధికారిని వారు ఉత్తర భారతదేశానికి పంపారు.

మరణించిన ఇద్దరు పోలీసుల అంత్యక్రియలను 15-6-1984 న వరంగల్లులో పూర్తి పోలీసు లాంఛనాంతో జరిపించడమైంది. సంతాపసభకు రవాణాశాఖమంత్రి హాజరయి ప్రభుత్వం తరపున పుష్పగుచ్ఛాలు వుంచారు. మరణించిన ఇద్దరు పోలీసులు దగ్గరి బంధువులకు ఒక్కొక్కరికి కలెక్టరు రూ. 2,000/- మంజూరుచేశారు. ధైర్య సాహసాలు ప్రదర్శించినందుకు గుర్తుగా రిజర్వు కానిస్టేబుళ్ళు ఒక్కొక్కరికి రెడ్‌క్రాస్ సొసైటీ నిధులనుండి రూ. 250/- ఇవ్వడమయింది. నల్గొండ రెవిన్యూ డివిజనల్ అధికారి - సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటుచేత ఈ సంఘటనగురించి విచారణ జరిపించడానికి నల్గొండ కలెక్టరు ఉత్తరువుచేశారు. ఆయననుండి నివేదిక అందవలసివుంది.

మరణించిన ఇద్దరు పోలీసుల కుటుంబాలకు చెరి 25,000/- రూపాయలు ఎక్స్‌గ్రేషియాగా మరియు వారు కడపటిసారిగా తీసుకొన్న జీతాన్ని వారు మామూలుగా పదవీ విరమణ చేసివుండే తేదీవరకు చెల్లించుటకు ప్రభుత్వం జారీచేసినది.

శ్రీ ఎస్. వెంకటరత్నం :— అధ్యక్షా, ఇందులో చాలా ధైర్యసాహసాలు ప్రదర్శించిన పోలీసులకు నిజంగా మనసభ నివాళులర్పించవలసిందే. ఐతే ఇందులో భాగంగా మన ముఖ్య మంత్రి గారు సెలవిచ్చినట్లుగా దీనిమీద దర్యాప్తు చేస్తామన్నారు. వీరు అంతర్‌రాష్ట్ర పేరుపొందిన దొంగలని మనకు తెలుసు. వీరు ఎక్కడెక్కడనో డెకాయిట్సుచేస్తూ తప్పించుకుని రైలులో ఎక్కితే అక్కడున్న కానిస్టేబుల్స్ వాళ్ళను రైఫిల్స్‌తోసహా పట్టుకున్నారు. అంత పేరుమోసిన దొంగలకు ఈ అవకాశం ఏలా కలిగిందని అనుమానం. మామూలు దొంగలయితే ఫరవాలేదు. వాళ్ళకు కత్తులు రావడం, ఆ కత్తులు పోలీసులకు దొరకకుండా - మన పేపర్ రిపోర్టుప్రకారం వారు రొట్టెలలో దాచుకుని వచ్చినట్లు అనుమానంగా వుందని ప్రశ్నలో వచ్చింది. అసలు వీళ్ళ చెక్‌చేయకుండా ఎలా వచ్చారనేది దర్యాప్తులో తెలుస్తుంది. మన కానిస్టేబుల్స్ ఆరుగురున్నారు. వీళ్ళదగ్గర తుపాకులువున్నాయి. వాళ్ళ నలుగురికి ఇద్దరిద్దరి చేతులకు కలిపి చెయిన్సు వేశారు. చేతులు కట్టుబడివున్నాయి. ఒకే వ్యానులో కూర్చుని వున్నారు. ఏవిధంగా చేయగలరు ? సబ్ ఇన్‌స్పెక్టరు వ్యానులో ముందు కూర్చున్నారు. ఆయనమీద దాడిచేయడం ఎలాజరిగింది ? వ్యానుకు మధ్యన ఒక పార్టీషన్‌వుంటుంది. వుండడం సహజం. అది లేకపోయినట్లయితే చాలా దురదృష్టకరమైన విషయం. అసలు డేంజరస్ మనిషి తుపాకి తీసుకుని పారిపోయినట్లుగా ప్రెస్ రిపోర్టు ప్రకారం తెలిసింది. One constable was injured while a prisoner escaped with a rifle. అది కరెక్టేనా ? కరెక్టు అయితే చాలా ప్రమాదం. ఒక అతను తప్పించుకొని పారిపోతూవుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందితే దానికి చుట్టుప్రక్కలున్న అందరితోటీ ఒక డ్రాగ్‌నెట్ ఏర్పాటుచేసి పట్టుకోవడం జరగాలి. మరి ఇంతవరకు

అతనిని పట్టుకోలేకపోయాము. మన రాష్ట్రం దాటిపోయారు. ఇతర రాష్ట్రాలుకూడా దాటిపోయారు. ఒక అధికారిని ఉత్తర హిందూస్థానం పంపించారు. ఉత్తర హిందూ స్థానం చాలా విశాలమైనదేశం. ఈ విశాలమైన దేశంలో దొంగలు దొరకడం చాలా అసాధ్యం. మనిషి పారిపోతూవుంటే పోలీసులు ఎందుకు పట్టుకోలేకపోయారు? ఏమి చర్య తీసుకున్నారు? జైల్‌దగ్గరనుంచి పోలీసులవరకు చూస్తూవుంటే ఎక్కడో ఎక్స్‌ప్లెయిన్ చేయలేని ఒక డిఫెక్ట్ మనకు కనపడుతున్నది. దీనిగురించి సమగ్రమైన దర్యాప్తు చేయించాలి. ఒకవేళ ఈ దర్యాప్తులో ఎవరివల్ల లోపంజరిగినట్లు కనిపించి నట్లయితే వారిపై చర్యతీసుకోవాలి. ఇంకొక క్రొత్త విషయం వీళ్ళచేతులకు వేసిన బేడీలు తీసుకున్నారన్నారు. అవి మామూలు బేడీలుమాదిరి కాకుండా చేతులకు వేసి తాళాలు వేస్తారు. అవిధంగా వేసినట్లయితే అవి తీసుకోవడానికి సాధ్యంకాదు. వీళ్ళకు అటువంటి బేడీలు కాకుండా మామూలు గొలుసులతో వేసారని నా అనుమానం. అటు వంటిది తప్పించుకుని ఇంత ఘాతకంచేయడం జరిగింది. కాని మొత్తం ట్రాన్‌సా క్షనులో ప్రిజనర్సును మొదలుకుని అటెండర్‌వరకు పోలీసు డిపార్టుమెంటులో ఒకరక మైన అలసత్వం కనిస్తున్నట్లుగా తెలుస్తున్నది. ఈ అలసత్వానికి పాపం మన కాని స్టేబుల్, సబ్‌ఇన్‌స్పెక్టరు బలికావలసి వచ్చింది. ఎంత పెద్దవాళ్ళయినా సరే వాళ్ళమీద తగినచర్య తీసుకోవడం అవసరం. చర్య తీసుకోక పోతే అవీక్‌నెస్ ఇలాగే కంటిన్యూ అవుతుంది. అందువలన చర్య తీసుకోవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:— గౌరవనీయులయిన సభ్యుల సూచనలను పూర్తిగా అంగీకరిస్తున్నాను. నాకుకూడా కొన్ని అనుమానాలు వున్నాయని ముందే మనవి చేశాను. బేడీలవిషయంలో నాకుకూడా అనుమానం ఉంది. చేయిజార్చుకుని పారిపోవు టకు వీలుగావున్న బేడీలను కండెమ్న్‌చేసి, మంచి పకడ్‌బందీగా వుండేబేడీలను వేసే ఏర్పాటు చేయవలసిందిగా డిపార్టుమెంటువారికి నేను తెలియజేశాను. బేడీలను వారు తీసుకవచ్చారు. చూడాలని నాకుకూడా కుతూహలంగా వుంది. ఏ విధంగా లాక్ చేస్తే వారు తప్పించుకుని పారిపోవడానికి వీలులేకుండా పోతుందనేది వారు పరిశీలిస్తా మని అంటే ప్రదర్శించమని చెబుతాను.

శ్రీ ఎ. మదన్‌మోహన్ :— బేడీలను తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ ఎన్. టి. రామారావు :— వారిని ప్రత్యేకంగా లగ్జరీ వ్యానులో తీసుక వెళుతున్నారు. డ్రైవర్ దగ్గర అడ్డు ఏమీ లేకపోవడంతో ఒక ప్రక్కన డ్రైవరు, సబ్ ఇన్‌స్పెక్టరు కూర్చున్నారు. ఆ వ్యాను డిజైను కూడా నేను చూశాను. వారు గబుక్కున సబ్ ఇన్‌స్పెక్టర్‌మీద పడటానికి వీలుగా వుంది కాబట్టి చేతులకు వేసిన గొలుసులు తీసివేసి ఒక్కసారిగా వారు సబ్ ఇన్‌స్పెక్టరు మీద దూకడం, మెడమీద

పోడవడం జరిగింది. ఆ కత్తుల విషయంలో నాకు అనుమానం వుంది. అందుకే ప్రత్యేకంగా విచారణకు ఏర్పాటు చేశాను. కత్తులు, బేడీలు చూపిస్తారు. తమ ద్వారా సభ్యులు పరిశీలించవచ్చని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఇప్పుడు దీని గురించి చాలా గుణపాఠాలు నేర్చుకోవలసి వుంటుంది. బహుశః ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఇది ప్రప్రథమంగా జరిగిన సంఘటన అంటే ఆశ్చర్యం లేదేమో. మామూలు పరిస్థితులలో ఎన్నయినా వూహించుకోవచ్చు. కానీ ప్రత్యక్షంగా ఘర్షణ జరుగుతున్నప్పుడు చూపవలసిన సమయస్ఫూర్తి, ప్రదర్శించవలసిన ధైర్య సాహసాల విషయం వచ్చేసరికి దానికి వుండవలసిన ప్రత్యేకత వేరే వుంటుంది. అందుకని మనం ఒక ఆర్మ్‌డ్ పోలీసు లకు ప్రత్యేకమైన శిక్షణ యివ్వాలి. మామూలుగా అందరికీ యివ్వవలసిన పని కాదు. చేయగలిగేది కూడా కాదు. దొంగలేమో పేరుమోసిన వాళ్లు. పథకం ప్రకారంగా వారున్నారు. ఇదివరకెన్నడూ జరగలేదు. కాబట్టి ఇప్పుడు ఇలాంటివి జరుగుతాయని మాత్రం కలలో కూడా వూహించి వుండరు. ఇప్పటినుంచయినా ఎంత అప్రమత్తంగా వుండవలసింది, ఎన్ని జాగ్రత్తలు తీసుకోవలసి వుంటుంది సీరియస్‌గా డిపార్టుమెంటువారు ఆలోచించవలసి వుంది. రెండవది లగ్గరీ వ్యానులో తీసుకవోవాలని వుంది. వ్యానులో ఖైదీలు, పోలీసులు కూర్చున్న పద్ధతిలో, తీసుకో వలసిన రక్షణలన్నీ కూడా మనకు అనుకూలంగా వుండాలి కానీ ఈ విధంగా హంతకు లకు అనుకూలంగా వుండే విధంగా లగ్గరీ వ్యాను వుండడం క్షమించరాని నేరం అవు తుంది. కత్తులను, బేడీలను వారు ప్రదర్శనకు చూపిస్తామంటున్నారు. ఇక్కడ నాకు తెలిసిన సమాచారం సబ్జక్టు టు కరెక్షన్. ఇప్పుడు క్రొత్త పద్ధతిలో వేస్తున్న బేడీల మెటల్ చాలా వీక్‌గా వుంటున్నది. కాస్త బలమైన వాళ్ళు ప్రయత్నించేస్తే తేలిగ్గా వస్తాయని నిపుణులు చెప్పారు. పాత బేడీలకు ఈ బేడీలకు వున్న తేడాలను నాకు ఒకరు చూపారు. ఆ రెండు బేడీల మధ్య చాలా తేడాలు వున్నాయి. కనుక ప్రొడక్షన్స్‌కు ఇచ్చేటప్పుడు మనం ప్రొక్యూర్ చేసేటప్పుడు మరి మెటల్ సరిగ్గా వుండేటట్లు చూడాలి తప్ప ఎవరు పడితే వారు వూడ తీసుకుని పోవడానికి వుపయోగ పడేటట్లు వుండకూడదు.

10-30 A.M. మరొకటి జైలు నుంచి కత్తులు ఏరకంగా వొస్తున్నాయి, ఆ విషయం శ్రీ కె. ఆర్. పాయ్ ద్వారా విచారణ చేయండి. ఇటు పోలీసులు మిగతా మనవారు నిర్ల క్ష్యంగా వున్నా కారణం ఏదయినా కానీండి మొత్తంఫలితం చూస్తే ధైర్యసాహసా

లను ప్రదర్శించి అత్యధికమంది గూండాలను హతమార్చటం అనేది ప్రశంసించ దగిందే. ఇందులో ప్రాణాలు పోయినవారికి, బ్రతికి వున్న వారికి ప్రభుత్వం ప్రకటించిన సదుపాయాలు, గ్రాంటులు మటుకు కన్నీటి తుడుపుగా వున్నాయని చెప్పాలి. మామూలు ఖైదీలుగా చస్తే పది వేలనుండి యిరవై వేలదాకా యిస్తాము. కానీ యిలాంటి పరిస్థితిలో రూ. 2,000 రూ. 2500 ఈరకంగా యివ్వడం జరుగుతోంది, కానీ అది యిచ్చినదాని క్రింద రాదు.

శ్రీ యన్. టి. రామారావు :— అధ్యక్షా, రూ. 25,000 నగదున్నూ, వారికి ఇప్పుడు వున్న జీతం స్కేలు ప్రకారం పెన్షన్ పొందే సైజు వరకు వారి కుటుంబానికి అందే ఏర్పాటు చేశాము.

శ్రీ యం. ఓంకార్ :— అవకాశం వుంటే యింకా వుదారంగా ఎక్కువ చేయడానికి పూనుకోవాలి. ఈ కానిస్టేబుల్సుకు ఏదో ఒక గ్రేడు మాత్రం పెంచారు. ఇంకా వుదారంగా చూసి చేయాలి. మిగతా వాళ్ళకుకూడా ప్రోత్సాహం యివ్వాలి. అంటే 'మేము చనిపోయినా మా భార్యా పిల్లలకు ఇబ్బంది వుండదు" అనే ఆత్మ విశ్వాసం వారిలో కలగాలి. తరచుగా మారుతూ వొస్తున్న రాజకీయ పరిణామాలవల్ల ప్రతిపక్షాలకు సంబంధించిన వారు పోలీసుల చేతిక్రింద ఎక్కడికక్కడ ముక్కముక్కలుగా అణచివేయబడుతున్నారు. దొంగలు, హంతకులు ఎక్కడలేని ప్రోత్సాహం పొంది విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. నిజాయితీ కలిగిన పోలీస్ ఆఫీసర్లు డ్యూటీని డ్యూటీగా చేద్దామంటే పొలిటికల్ ఇన్‌టర్‌వెన్‌షన్, పాలకవర్గంయొక్క ఇన్‌టర్‌వెన్‌షన్ ఎక్కువై హంతకులకు గూండాలకు వ్యతిరేకంగాచర్యతీసుకోకుండా చేశారు. చివరకు ఎవరికైనా ఏమైనా అంటే నా వుద్యోగానికి ముప్పు వొస్తుందేమో, గూండాగాడు నన్ను చంపుతే నా భార్యా బిడ్డల గతి ఏమి కావాలి, అన్న భద్రతా రాహిత్యస్థితి ఈనాడు ఏర్పడి వుంది. మా తలకాయలు పగల కొట్టినా ఈ గుండాలకు పూర్తి రక్షణ వుంటుంది ఈ గవర్నమెంటులో. అసలు గూండాలు, అసలు హంతకులకు వస్తే ఈ స్థితి వుంది. ఈ రాజకీయ పరిపాలనలో వస్తున్న మార్పు చేర్పులలో ఈనాడు పోలీసు వుద్యోగస్థులు, కానిస్టేబిల్సు, పోలీస్ పర్సనల్‌కు వున్న అయోమయస్థితి, భద్రతా రాహిత్యస్థితి మనం గమనించినప్పుడు వాళ్ళకు మనం ఒక విశ్వాసం కలిగించాలి. ఈ నిజమైన హంతకులు, గూండాలకు వ్యతిరేకంగా నేను చచ్చినా నా భార్యా పిల్లలకు రక్షణ వుంటుంది, వాళ్ల పస్తులు వుండరు అన్న గ్యారంటీని గవర్నమెంటు యిస్తుందన్న నమ్మకం వారికి కలగాలి. నేను ఈ సాహసం చేసినందుకు నాకు తగిన ప్రతిఫలం వొస్తుందన్న ప్రోత్సాహం, ఇన్‌సెన్‌టివ్ వారికి

ఉండాలి. ఈ దృష్ట్యా గవర్నమెంటు ఈ స్కీమును పునరాలోచించి దానిలో అందరికి ఉపయోగపడే విధంగా చేయాలి. పైగా ఉన్నతాధికారులకు ఎక్కువ బహుమతి యిచ్చి, ఫీల్డులో పనిచేసే అధికారులకు, కానిస్టేబుల్సుకు తక్కువ బహుమానం యిచ్చే దురదృష్టకరమైన పరిస్థితిని తీసివేసి క్రిందివారికి కూడా ఎక్కువ ప్రోత్సాహం వొచ్చే విధంగా చూడవలసి వుంది.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, దీనిలో యిప్పుడు చచ్చిపోయినవారికి సబ్ ఇన్‌స్పెక్టర్ కానీండి, హెడ్ కానిస్టేబులు కానీండి అలాంటి భేదాలు లేకుండా చెరో కుటుంబానికి రూ. 25,000 చొప్పున యిచ్చాము. కాబట్టి ప్రభుత్వ పరంగా సభ వారికి అటువంటి అనుమానాలు అక్కరలేదని మనవి చేస్తున్నాను. గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నామనీ, శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం ఏమాత్రం భేదాభిప్రాయాలు సంకుచిత విధానాలూ లేకుండా వ్యవహరిస్తుందని నేను మనవి చేస్తున్నాను. అదేవిధంగా ఈ బేడీల విషయంలో మార్పులు వున్నాయి. పాత బేడీలే మంచివని నాకూ తెలిసింది. చూపించడానికి కూడా తీసుకు వొచ్చాను. బేడీల విషయంలో ఈ పద్ధతి కాకుండా మంచి పకడ్బందీగా, తప్పించుకోవడానికి వీలులేకుండా వుండే వాటిని ప్రభుత్వ పరంగా ఆదరించటానికి తగిన ఏర్పాట్లు చేయబడతాయని గౌరవనీయులయిన సభ్యులకు మనవి చేస్తున్నాను.

— o —

BUSINESS OF THE HOUSE

MR. SPEAKER :– Now, we shall pass on to the next Calling Attention regarding rise of the price of milk by the A P Dairy Development Corporation.

(Some Members from the Congress Benches rose to put seek clarification on the first Calling Attention)

SRI A. MODAN MOHAN :— Sir, there are Members from our party who have given notice.

MR. SPEAKER :— They are not signatories to this motion. Kindly see the rule. Last time it was agreed that only five names will figure in the list. Let us follow the procedure.

SRI A. MADAN MOHAN :— Because there was lot of pressure and it was a Budget Session, we felt like that.

MR. SPEAKER :— That is the rule we are following.

SRI A. MADAN MOHAN :— Then my party will not be able to reflect itself. Ours is a major opposition party and we should be able to reflect our view-point on the subject matter. This is a serioue matter which has to be discussed. If rules do not permit, you should be able to change the rules.

MR. SPEAKER : – See the rule. 'Provided the names of not more than five shall be shown in the list of business'. We are following it,

SRI A. MADAN MOHAN ;– The rules suggests not more than five names shall be listed in the business. I am not insisting on the names to appear. But, that does not prevent the other signatories to participate in the debate.

MR SPEAKER :— You mean that five names will appear and all the Members will participate.

SRI A. MADAN MOHAN :— Last time it was an adhoc adjustment and it was because of the pressure of time. Kindly understand the rule and purport of the rule.

SRI S. JAIPAL REDDY : – Sir, I have a suggestion to make.

SRI A. MADAN MOHAN : – Sir, I have a suggestion to be conveyed and it is my party's view. The suggestion is that the Sub Inspector at Madira who was solely responsible in apprehending the same accused an year back has not been duly rewarded My information is that the Superintendent of Police has recommended for his promotion as Circle Inspecror. While we appreciate the gesture of the Government in a very generous form in regard to those who have died, we expect the same Government to extend its generosily towards the Sub Inspector who without having any aim was able to apprehend the accused. This also should be considersd.

(Sri Vasudeva Rao in the Chair)

CALLING ATTENTION MATTER

re : Rise of price of milk by the Andhra Pradesh Dairy Development Corporation.

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, పాడిపరిశ్రమ సమాఖ్య తన ఇష్టానుసారం పాలధరను పెంచి అదే సమయంలో పాలలోని వెన్న పరిమాణాన్ని తగ్గించివేసినట్లు గౌరవనీయ సభ్యులు తెలియజేస్తున్నారు. పాలధర పెంచిన విషయం వాస్తవమే అయినప్పటికీ, పాలలో వుండవలసిన వెన్న శాతాన్ని తగ్గించడం జరగలేదని ఈ సందర్భంలో తెలియజేయవలసి వుంది. టోన్డ్ పాలలో ఇంతకు ముందు మాదిరిగానే 3 శాతం వెన్న ఉంటున్నది. ఈ క్రింద తెలియజేసిన కారణాలవల్ల ఇష్టానుసారంగా పాలధరను పెంచినారనే విషయం నిజంకాదు.

1-3-82 లో కిలోగ్రాము వెన్నవుండే బర్రె పాల సేకరణ ధరను రూ. 35/- గాను, అన్ని రకాల ఘనపదార్థాలతో కలిపి కిలోగ్రాము బరువు వుండే ఆవుపాల ధరను రూ. 16/- గాను నిర్ణయించడం జరిగింది. పాల ఉత్పత్తికి పెరిగిన వ్యయాన్ని, ఉత్పత్తిదారుల కోర్కెలను దృష్టిలో వుంచుకొని 1-6-1982 తేదీలగాయతు కిలోగ్రాము బరువు వెన్న వుండే బర్రెపాల సేకరణ ధరను రూ. 40/- కు, అన్ని రకాల ఘనపదార్థాలతోకలిపి కిలోగ్రాము బరువువుండే ఆవుపాల సేకరణధరను రూ. 20/- కు పెంచడం జరిగింది. ఇందు మూలంగా సమాఖ్యకు అధిక మొత్తంలో నష్టంవచ్చింది. అయినప్పటికీ, సమాఖ్య 1-6-1982, 9-6-1984 మధ్యకాలంలో పాల అమ్మకం ధరను పెంచలేదు.

ఆయా సమయాలలో పాలసేకరణ ధర, అమ్మకం ధరలు ఈ క్రింది విధంగా వున్నాయి :—

కాలం	సేకరణ ధర		అమ్మకం ధర
	బర్రెపాలు	ఆవుపాలు	(టోన్డ్ పాలు)
	ప్రతి కిలోగ్రాము వెన్నకు	అన్ని రకాల ఘన పదార్థాలున్న ప్రతి కిలోగ్రాము వెన్నకు	ప్రతి లీటరు ప్యాకెటు
11-1-1981	రు. 31-50	రు. 13-50	రు. 2-55
1-3-1982	రు. 35-00	రు. 16-00	రు. 3-00

1	2	3	4
1-6-1982	రు. 40-00	రు. 20-00	రు. 3-20
1-5-1983	రు. 40-00	రు. 16-00	రు. 3-20 కార్డులు వున్నవారికి
1-7-1983	రు. 40-00	రు. 16-00	రు. 3-20 ,,
1-10-1983	రు. 37-50	రు. 17-00	రు. 3-20 ,,
1-3-1984	రు. 40-50	రు. 19-00	రు. 3-20 ,,
1-6-1984	రు. 41-50	రు. 19-00	రు. 3-50 ,, (10-6-1984 నుండి)

పై పట్టికను బట్టి చూస్తే పాల అమ్మకం ధర ఇష్టానుసారం పెంచలేదని పాల సేకరణ ధరల పెరుగుదలకు అనుగుణంగా పెంచినట్లు విదిత మవుతుంది. పాల ప్రాసెసింగు, ప్యాకింగు, రవాణా, సరఫరా వ్యయం వూహాతీతంగా పెరిగిపోయాయి.

అయినప్పటికీ, ప్రమాణీకృత పాలకు సంబంధించిన పాల ధర లీటరు రు. 4-10 పైసలుగానే అమ్మడం జరుగుతున్నది. ఈ ప్రామాణిక పాలలో వుండే వెన్న శాతం ఆహార పదార్థాల కల్తీ నిరోధక చట్టాల ప్రకారం కనీసం 4.5 చొప్పున వుండేటట్లు నిర్ణయించడం జరిగింది. అఖిల భారత మార్కెట్‌లో వెన్న ధర బాగా పెరిగినందువలన, వెన్నకు స్కిమ్డు పాలపొడికి దేశంమొత్తంమీద కొరత ఏర్పడినందు వలన ఇతర రాష్ట్రాల నుండి సమాఖ్య ఎక్కువ ధరలకు కొనవలసి వస్తున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— పాలధర గురించి చెప్పకుండా వెన్న ధర గురించి చెప్పారు. 5.2 పెర్సంటు వెన్న వున్న పాలకు ప్రొడ్యూసర్‌కు రు. 2-50 లు యిస్తున్నారు. అదేపాలను నేను కొనుక్కోవలసి వచ్చేటప్పటికి రు. 4-00 ల పైన పెట్టవలసి వస్తోంది. ఉత్పత్తిదారునకు - వినియోగదారునకు మధ్య ఎంతో వ్యత్యాసము వుంటోంది. పాల ధర ఎందుకు పెంచవలసి వస్తుంది ? వారు వెన్న ధరను గురించి చెబుతున్నారు. పాలు తీసుకు వస్తాను, కాగబెట్టి ఎంత వెన్న వస్తుందో చెప్పండి. పౌడరు పాలు, వాసన, వుపయోగము వుండదు. కాని ఎక్కువ ధర వసూలు చేస్తున్నారు. ఉత్పత్తిదారులకు పెంచకుండా వినియోగదారులకు పెంచే పద్ధతి అమలు జరుగుతున్నది. ఈ రెండింటి మధ్యఉన్న మార్జన్‌ని తగ్గించడం అవసరం.

మార్జిన్‌ని తగ్గించడంవల్ల అటు వుత్పత్తిదారునకు, ఇటు వినియోగదారునకు ప్రయోజనం కలిగే అవకాశం వుంటుంది. ఖర్చులు పెరిగాయంటున్నారు. కాంట్రాక్టర్స్ వాహనాలు పెట్టి యిష్టము వచ్చినట్లు వారికి పే చేస్తున్నారు. ఈ విధంగా చాలా దుబారా జరుగుతోంది. దీనిని పరిశీలించ వలసిన అవసరం వుంది.

శ్రీ కె. జానారెడ్డి :— నూటికి 90 మంది వాడే 3 పెర్సంటు వెన్న వున్న పాలధర రు. 3-20 పైసలనుంచి రు. 3-50 లకు పెంచడం జరిగింది. అంటే 30 పైసలు పెంచడం జరిగింది. 4.5 పెర్సంటు వెన్న వున్న పాల ధర రు. 4-10 లుగానే వుంది. దుబారా ఏమయినా జరుగుతూ వుంటే వెంటనే చర్యలు తీసుకుంటాము కాని గౌరవ సభ్యులు చెప్పినట్లు పెట్రోలు రేటు, అయిల్ రేటు, వ్యవసాయపు ఖర్చులు పెరిగిన మాట యదార్థము. పెరిగిన ఖర్చులను దృష్టిలో పెట్టుకొంటాము. దుబారా అయ్యేది మాత్రము లెక్కలోకి తీసుకోవడానికి వీలులేదు. ఆ విషయంలో తగిన చర్య తీసుకుంటాము. వుత్పత్తిదారునకు ధర పెంచకుండా కన్‌స్యూమర్‌కి పెంచారనేదివాస్తవం కాదు. ఆ మధ్య కాలములో 35 రూపాయలకు తగ్గించడం జరిగింది. మొన్న పెంచిన తరువాత ఉత్పత్తిదారునకు రు. 37-50 లకు పెంచడం జరిగింది. రు. 37-50 లకుపెంచినపుడు పాలఉత్పత్తి పడిపోయి పాల రాక ఫెడరేషను యిబ్బందిలో పడింది. అప్పుడు వుత్పత్తిదారుని రేటు పెంచకపోతే లాభంలేదని రు.40-50లకు పెంచడం జరిగింది. ఆ విధంగా అయినా పాలు రావటం లేదని రు. 41-00 పెంచిన తరువాత 0.50 పైసలతో రు. 41-50 లకు ఉత్పత్తిదారునకు పెంచడం జరిగింది. ఆవుపాలకు రు. 16-00 లనుంచి రు. 19-00 లకు పెంచడం జరిగింది. ఆ విధంగా ప్రొడ్యూసర్‌కి పెంచి పాలు ఎక్కువగా వచ్చే పరిస్థితి తీసుకురావడం జరిగింది. లేకపోతే పాలు సప్లయి చేసే పరిస్థితి లేదు. ఇదే సీజనులో గత సంవత్సరం 3 నుంచి 4 లక్షల లీటర్లు వస్తే ఈ సంవత్సరం 2½ నుంచి 3 లక్షల లీటర్లుకూడా రావటంలేదు. వుత్పత్తిదారుల ఖర్చులు పెరిగాయి. బర్రెల ధర పెరిగింది. ఫీడ్ ధర పెరిగింది. అవన్నీ పెరిగిన దృష్ట్యా ప్రొడ్యూసర్‌కు కొంత పెంచడం సమంజసమే. ఈ సంవత్సరం ఈ పరిస్థితి వుండడం వలన గత 6 నెలల్లో 45 లక్షల రూపాయలు ఆదాయం ఫెడరేషన్‌కు వచ్చింది. ఏ సంవత్సరం కూడా లక్షల రూపాయలు నష్టము వుండే పరిస్థితిలో ఆ విధంగా బ్యాలెన్స్ చేస్తూ ఫెడరేషన్‌ను నడుపుతూ వస్తున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— నేను అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు. నేను ఉత్పత్తిదారును, కొనుగోలుదారును కూడా. మా గ్రామంలో పాలు అమ్ముతున్నాను, ఇక్కడ హైదరాబాదులో పాలు కొనుక్కొంటున్నాను. అక్కడ 5 పర్సంటు వెన్న

వుంటే రెండు రూపాయల యాభై పైసలు ఇస్తున్నారు. ఇక్కడ మూడు పర్సంటు వెన్న వున్నది మూడున్నరకు కొంటున్నాను. మీరు లీటరుకు వాడకందారుకు ఎంత పెంచారు, ప్రొడ్యూసర్‌కు యెంత పెంచారు అనే దానికి స్పష్టంగా సమాధానం ఇవ్వండి. లీటర్ పాలు కొనుక్కొనే వారికి ఎంతకు అమ్ముతున్నారు?

శ్రీ కె. జానారెడ్డి :— మినిమం ఫాట్‌తో షుమారు రెండు రూపాయల ఎనభై పైసలకు ఇవ్వడం జరుగుతున్నది. ఆ పైన ఫాట్‌ను బట్టి నాలుగు రూపాయలు వుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మీరు ఎంత తీసుకుంటున్నా మధ్య దళారులు ఎక్కువగా సంపాయిస్తున్నారు. అటు ఉత్పత్తిదారులకు, ఇటు కొనుగోలు దారులకు దక్కడం లేదు. వారికి ఫలితం దక్కేట్లు చూడండి.

శ్రీ కె. జానారెడ్డి :— ఓవర్ హెడ్ చార్జిస్ అవుతున్నాయి. ఒక రకంవి రు. 4-20 పైసలకు, మరో రకం 3-60 పైసలకు అమ్ముతున్నారు. కిలో పౌడర్ 12 రూపాయలు వున్నది 16 రూపాయలకు పెంచారు. దానివల్ల కూడా ధర పెరగవలసిన పరిస్థితి ఏర్పడింది. 3 పర్సంట్ పాటు వున్నది కేరళలో నాలుగు రూపాయలకు అమ్ముతున్నారు. గుజరాత్‌లో పేరు పొందిన డెయిరీలో మూడు రూపాయల తొంభై పైసలు వుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— మీరు కాంగ్రెస్ గవర్నమెంటుతో పోల్చుకుంటున్నారన్నమాట.

శ్రీ కె. జానారెడ్డి :— ఇక్కడ హోల్ మిల్క్ నాలుగు రూపాయల పది పైసలకు యిస్తుంటే 3 పర్సంట్ ఫ్యాట్ వున్న మిల్క్ గుజరాత్‌లో రు. 3-90 పైసలకు ఇస్తున్నారు. ఉత్పత్తిదారులకు మనం వారికంటే యెక్కువ యిస్తున్నాము. ఉత్పత్తిదారులకు పెంచడంవల్ల, వోవర్ హెడ్ చార్జెస్ పెరగడంవల్ల దీనిని కూడా పెంచవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇక సంవత్సరం వరకూ పెంచటానికి వీలులేని పరిస్థితులను కల్పిస్తున్నాము.

శ్రీ యమ్. జె. థామస్‌చౌదరి :— మంత్రిగారు తమ ఎఫిషియెన్సీతో కార్పొరేషన్‌కు లాభం తీసుకు వచ్చినట్లు చెబుతున్నారు. కార్పొరేషన్ పౌడరు పాలు సప్లయి చేస్తున్నది. అవి వాసన వేస్తున్నవి. బయట బర్రె పాలు అమ్ముతున్నారు.

అందువల్లకూడా కార్పొరేషన్‌కు నష్టం వస్తున్నది కనుక బయట బర్రెలున్నవారు పాలు అమ్మకుండా చేస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :— అది మనం ఎలా చేయగలం అధ్యక్షా.

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం :— వెన్న ఎక్కువగా వున్న పాలు అని చెప్పడం వలన గ్రామాలలో ఉత్పత్తిదార్లకు ఇబ్బంది కలుగుతున్నది. ఒక రోజు వెన్న ఎక్కువగా వుందనీ, ఒకరోజు తక్కువగా వుందనీ చెప్పి ఆఫీసర్లు తక్కువ డబ్బు చెల్లిస్తున్నారు. దానిపై చర్యలు తీసుకోవాలి. మీరు అమ్మే పాల ధర పెంచి తరువాత ఉత్పత్తిదారుకు ఎంత పెంచారు.

(సమాధానం లేదు)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— కార్పొరేషన్‌కు, 45 లక్షల లాభం వచ్చినప్పుడు వాడకందారుకు రెండు పైసలు తగ్గించవచ్చుకదా. వాడకందారునుండి డబ్బు సంపాదించడం షావుకారు మనస్తత్వం అవుతుంది కనుక కొనుగోలుదారుకు కూడా కాస్త తక్కువకు ఇవ్వండి. అలాంటి సౌకర్యం కలుగజేయండి.

11-00 A.M. శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, అంతకుముందు కంటే ధర పెంచాము. వారు అడిగేది లీటరు గురించి. లీటరుకు యింతకుముందు 6 శాతం వెన్న ఉండే పాలకు రు. 2-40 లు వుండేది. ఈ పెంచిన ధర మూలంగా ఆ పాలకు రు. 2-70 నుండి రు. 2-80 లు యావరేజ్‌గా రావడానికి వీలువుంది. అందువలన యీ పెంచిన ధర మూలంగా సుమారు 20, 30 పైసలు ప్రొడ్యూసర్స్‌కు పెరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— పెరుగలేదు. ఆ ధర యివ్వడం లేదు. నేను ఇంటి దగ్గర రోజుకు పది లీటర్లు అమ్ముతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి :— జూన్ 1 నుండి పెరిగింది. జూన్ ఎండింగ్ అయిన తర్వాత యీ ఎమౌంటు లెక్క కట్టి యిస్తారు. గౌరవ సభ్యులకు ఆ ఎమౌంటు చేరి వుండదు. అందుకని అదే విధంగా యిస్తున్నారనుకుంటున్నాను. జూన్ ఎండింగు తరువాత వారి లెక్కల్లో పొరపాటు వస్తే ఇస్తామని మనవి చేస్తున్నాను. జూన్ 1 నుండి పెంచారు. ప్రతి 15 రోజులకొకసారి పే చేస్తారు. మొదటి 15 రోజులకు పేమెంటు అయిందో లేదో తెలియదు. రు. 2-40 నుండి రు. 2-70 కి పెంచాము. ఇక్కడ ధోకా చేయడానికి వీలులేదు, టెస్టు వుంటుంది. ఆ టెస్టు ప్రకారం వెన్న

నిర్ణయించడం జరుగుతుంది. ధోకా జరిగినట్లు ఎక్కడయినా తేలిస్తే వెంటనే చర్య తీసుకుంటాము. పౌడరు లేనటువంటి పాలను యివ్వమని గౌరవ సభ్యులు చెప్పారు. ప్రస్తుత దశలో అట్లా యివ్వడం అసాధ్యమయిన పరిస్థితి. మొత్తం దేశంలో వున్నటువంటి డైరీలలోకూడా లీన్ సీజన్‌లో పౌడరు లేకుండా పాలు సరఫరా చేసే పరిస్థితి లేదు. ఉత్పత్తిదారులనుండి ఎక్కువ పాలు వస్తే డైరెక్టుగా పాలు ఇవ్వడానికి వీలు అవుతుంది. అంతవరకు తప్పనిసరిగా పౌడరు పాలు యివ్వవలసి వుంటుంది. గుజరాతు, తమిళనాడు, కర్నాటకల గురించి చెప్పారు. ఈ మధ్య కాలములో పాలు తక్కువ అయిపోయినవి, ఇతర రాష్ట్రాల నుండి పాలను కొని సప్లయి చేస్తున్న పరిస్థితి వుంది. అందువల్ల ధర ఈ విధంగా పెంచడం జరిగింది. బర్రెల గురించి అన్నారు. బర్రెలు లేకుండా డైరీ నడిపే పరిస్థితి లేదు. సాధ్యమైనంతవరకు స్వచ్ఛమైనటువంటి పాలను ఎక్కువ మొత్తములో ప్రొక్యూర్‌చేసి రాను రాను అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. జి. కృష్ణ :— చిన్న క్లారిఫికేషన్. గుజరాతులోని ఆనంద డైరీలో గ్రామాల నుండి పాలు తీసుకువచ్చి ప్రాసెస్ చేయడానికి 50 పైసలు ఖర్చు అవుతున్నది, మన వద్ద 1-70 లు అవుతుంది అంటున్నారు. అడ్మినిస్ట్రేషను లోపమా? హిమాయత్‌నగర్ బై ఎలక్షన్స్ సందర్భంలో పాల ధరను పెంచుతున్నామని చెప్పి వెంటనే డ్రాప్ చేశారు. ఇప్పుడు ఎందుకు పెంచారని అడుగుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి :— గుజరాత్‌లోని ఆనంద డైరీలో ఓవర్‌హెడ్ చార్జెస్ తక్కువ వున్నవి. 50 పైసలే అవుతున్నాయని వారు చెప్పింది వాస్తవం కాదు. అక్కడ రు. 1-40 లు అవుతున్నవి. ఇక్కడ రు. 1-70 లు అవుతున్నవి. ఈ పరిమాణం ఏ విధంగా సంభవించిందో గౌరవ సభ్యులకు తెలియకపోవచ్చు. గతములో వుద్యోగులను పెంచి పోషించడానికి ఖర్చులు పెంచడానికి ఏమి చేశారో వాటి మీద రిపోర్టును తయారు చేస్తున్నాము. ఆ విధంగా గతములో పెరగడంవల్ల ఇవాళ ప్రజలు భరించవలసి వచ్చింది. యీ ప్రభుత్వమేమో బాధ్యత వహించవలసిన పరిస్థితి వచ్చిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— వాసనవున్న పాలు మా ఎం.ఎల్.ఎ. లకే వస్తున్నవా లేక మీ మంత్రులకు కూడా వస్తున్నవా?

శ్రీ కె. జానారెడ్డి :— పౌడరులో వెన్న శాతం వుండాలి. ఒకవేళ అంతకు ముందు తీయబడిన వెన్న వుంటే కలుపుతారు. దాని వలన కొంత స్మెల్ రావడానికి వీలువుంది. టెస్టు చేయండి, ఆరోగ్య రీత్యా ఏదయినా తప్పు జరిగివుంటే తగిన చర్య తీసుకుంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— వెన్న కలుపకపోతేపోనీ,ఆ వాసన లేకుండాచేయండి.

శ్రీ బి. సమ్మయ్య :— పాలకుధర ఎందుకు పెరిగింది అంటే గత ప్రభుత్వం చేసింది అని చెబుతున్నారు. గత ప్రభుత్వంలో ధర పెంచకుండా సవరించడం జరిగింది. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత ధర పెంచడం జరిగింది. మీరు ఏదో బాగా చేస్తారనుకున్నాము. పశువుల ధరలు, దానా ఖర్చులు పెరిగినా వుత్పత్తిదారులకు తక్కువ పేమెంటు చేస్తూ కంజ్యూమర్స్ పైన ఎక్కువ ధరలు వేస్తే మరి మధ్యలో వచ్చిన డబ్బు ఏమైపోతుందంటే నిర్వాహణ ఖర్చుల క్రింద పోతున్నది. ట్రాన్స్‌పోర్టు విషయములోగాని మిగతా మేనేజ్‌మెంటు విషయములో గాని వున్న లోపాలను సవరించడానికి ఏమి చర్యలు తీసుకున్నారంటే దాని గురించి ఏమీ చెప్పకుండా గత ప్రభుత్వములో చేసింది మేము భరించవలసి వస్తుందని చెప్పి తప్పించుకుంటున్నారు. అసలు నష్టం రాకుండా ఏమి చర్యలు తీసుకున్నారు, విక్రయదారుల మీద భారం పడకుండా తగ్గించడానికి ఏమి చేస్తారు? పాల ధర ప్రక్క రాష్ట్రాలలో చాలా తక్కువగా వుంది. కలకత్తాలో పాల ధర రు. 2-90 లు పాట్నాలో రు. 3-00 లు త్రివేంద్రములో రు. 3-20 లు వుంది. ఢిల్లీలో అయితే రు. 2-70 లు వుంది. అది కూడ గత సెప్టెంబరు నుండి పెంచారు. అంతకు ముందు రు. 1-80లు వుండేది. మన రాష్ట్రంలో అకస్మాత్తుగా ఆకాశాన్ని అంటుకునేటట్లు పెంచారు. వుత్పత్తిదారులకు ఏమయినా పెంచారా అంటే లేదు. అమ్మకముదారులపైన పెంచారు. కాబట్టి ఎక్కడ ఆ లోపం వుంది, దానిని సవరించడానికి మంత్రిగారు ఏమి శ్రద్ధ తీసుకుంటారు? ఇక ముందు ధర పెంచకుండా వుంటారా? ముందు జాగ్రత్తచర్యలు తీసుకుంటారా? ప్రతి దానికి గత ప్రభుత్వముమీద పడవేసి బాధ్యతా రహితంగా మాట్లాడితే ఎట్లా? మీరు తీసుకున్న కొత్త చర్యలు అవలంభించిన మార్గాలు ఏవిటి.

శ్రీ యం. ఓంకార్ :— ఈ మధ్యన ఆంధ్రప్రభలో సీరియల్‌గా ఆరు వ్యాసాలు వచ్చాయి. టెక్నికల్‌గా గాని ఏ లోపం వల్ల నైతేనేమి, పాలు అన్ని

విరిగిపోతున్నాయి, పాలుగా పనికిరాకుండా పోతున్నాయి, పొడి చేయడానికి గాని యితర వుత్పత్తులు చేయడానికి గాని వీలులేకుండా పోతున్నది, దానివల్ల కొన్ని లక్షల రూపాయల నష్టం వస్తున్నదని వివరాలతోసహా వ్రాయడం జరిగింది. అది మంత్రిగారి దృష్టికి వచ్చినవా? పరిశీలిస్తారా? 6 వ్యాసాలు వచ్చినవి, యింకా యింకా ఎన్ని సీరియల్స్ రానున్నవో తెలియదు.

శ్రీ కె. జానారెడ్డి :— ఇట్లా పాలు చెడిపోయే పరిస్థితి యేమీలేదు. నంద్యాలలో దీనిని కొత్తగా ఓపెన్ చేసినప్పుడు ఒకసారి చెడిపోవడం జరిగింది. కాని యిక్కడ యెప్పుడూ చెడిపోలేదు. అట్లా చెడిపోయినట్లుగా వారికి తెలిసి ఉంటే ఫలానా అప్పుడు ఫలానా కూలింగ్ సెంటర్‌లో, చిల్లింగ్ సెంటరులో అని చెబితే వెంటనే తగిన చర్య తీసుకుంటాము. నాకు ఉన్నటువంటి యిన్ఫర్మేషన్ ప్రకారం యిప్పటివరకు పాలు చెడిపోలేదు. ఇంక సమ్మయ్యగారు చెప్పినటువంటి దానికి, మేము తప్పించుకొనే సమస్యే రాదు. మేము బాధ్యత వహించవలసిన అవసరం ఉంది. కాని ఓవర్‌హెడ్ చార్జెస్ విషయం ఏదైతే ఉందో అది ఇంతకాలం యేమి చేసినారని అంటే రూ. 1–70 లు ఉన్నటువంటి ఓవర్‌హెడ్ చార్జెస్‌ను యిప్పటివరకూ రూ. 1–54 కు తగ్గించే ప్రయత్నం చేసినాము. ఆ తర్వాత గత ప్రభుత్వం ఉన్నప్పుడుకూడా రూ. 40 లు ఇచ్చినటువంటిది ఇప్పుడు యిస్తున్నది రూ. 41-50 లు అంటే రూ. 1-50 లు ప్రొడ్యూసర్‌కు యెక్కువ చేసినాము. ఆ తర్వాత వీటన్నింటిని తట్టుకొని 1982-83 లో సుమారు రూ. 3 కోట్లు నుంచి రూ. 4 కోట్లు నష్టం వస్తే, 1983-84, గత 6 మాసాలు సెప్టెంబరు యియర్ ఎండింగుకు యీ ఫెడరేషను రూ. 45 లక్షలు లాభం గడించింది? ఈ విధంగా అంతకుముందే ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీని వేసి వారి రిపోర్టును ఆధారం చేసుకొని ఎకానమీ మెజర్స్ చేస్తూ ఓవర్‌హెడ్ చార్జీలు పెరగనీయకుండా చూస్తూ, స్ట్రిక్టుగా అన్నీ అమలుచేస్తూ ఉద్యోగస్తులను అదనంగా, అనవసరంగా తీసుకోకుండా యీ యేర్పాట్లు చేస్తున్న పరిస్థితి ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్) :— ఇప్పుడు అసలు విషయాన్ని ప్రక్కకు నెట్టివేసి మాట్లాడుకుంటున్నామా అనిపిస్తున్నది. అసలు ప్రశ్న యేమిటి? ఇప్పుడు సబ్జెక్ట్ ఏమిటి? ఇప్పుడు పాలధర పెరిగింది. ఆ ధరవల్ల కొనుగోలుదారు బాధపడుతున్నారు. కనుక కొనుగోలుదారుకు పాలధర తగ్గించి సరఫరా చేయడానికి అవకాశం ఉందా ?

చైర్మన్ :— ఇంక పెంచము అన్నారు.

శ్రీ ఎ. నరేంద్ర :— ఇప్పుడు పెంచిన దానికి యేమి చేయబోతున్నారనే దానికి సమాధానం రావాలి. ఇందాక వారు చెబుతూ దీనిని పెంచి ఫెడరేషన్‌కు రూ. 45 లక్షలు లాభం వచ్చిందని అన్నారు. మరి ఫెడరేషన్ వారిని పేజెస్ యిమ్మని అడిగితే జీతాలకే లేదు, యీ విధంగా పెంచడానికి వీలులేదని మేనేజ్‌మెంటు ఉద్యోగస్థులను హెరాస్ చేస్తున్నది. అక్కడేమో నష్టాలు చూపిస్తున్నారు. ఇక్కడేమో రూ. 45 లక్షలు లాభం వచ్చిందంటున్నారు. విషయం యేమిటో తెలియకుండా ఉంది. కనుక కొనుగోలుదారుకు ఆ పెంచిన డబ్బును తగ్గించే యేర్పాటు చేయబోతున్నారా ? చెప్పండి.

శ్రీ కె. జానారెడ్డి :— ఇది గౌరవసభ్యులు అర్థం చేసుకోవలసిన విషయం. ఇది ప్యూర్లీ ఫెడరేషను. అంటే వ్యాపార సంస్థ. ఈ వ్యాపార సంస్థలో సహకార సంఘాలుగా వారి ధరను వారు నిర్ణయించేటటువంటి పరిస్థితికొరకు, ప్రస్తుతం ప్రభుత్వ అధీనం కల్గినటువంటి బాడీని నడుపుతున్నప్పటికీ, ఒకరిద్దరు ఎలక్టెడ్‌వారు దానిలో సభ్యులుగా ఉండి, ఆ సంఘం మొత్తం ఎలక్టెడ్ బాడీ చేతిలో ఉండి, వారు ఆ సహకార రంగాలద్వారా ఆ ప్రొడ్యూసర్ యొక్క ఉత్పత్తికి అయిన ఖర్చులను ఆధారం చేసుకొని, రేటును నిర్ణయించి, ఆ రేటు ప్రకారం కన్‌స్యూమర్‌కు అందచేయడం యీ ఫెడరేషన్ యొక్క లక్ష్యం. ప్రస్తుతం దీనిని ప్రభుత్వం నడుపుతున్నది. అందువల్ల ఉత్పత్తిదారుల యొక్క ఖర్చులను, యిబ్బందులను దృష్టిలో పెట్టుకొని, వారు పెంచిన రేటును తప్పనిసరిగా కన్‌స్యూమర్‌కు యివ్వడం జరుగుతుంది. కాని ప్రభుత్వం వీటిని యిష్టంవచ్చినట్లుగా పోనీయకుండా అనేకసార్లు చెక్ చేస్తూ అటు కన్‌స్యూమర్స్‌కు, యిటు ప్రొడ్యూసర్స్‌కు బ్యాలన్స్ ఉండేటటువంటి పరిస్థితి ఆలోచిస్తుంది. మీరు ఇద్ది ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఢిల్లీలో సుమారు రూ. 15 కోట్లుదాకా, బెంగాలులో రూ. 4 కోట్లు, 5 కోట్లుదాకా, మద్రాసులో సుమారు 3 కోట్లు, 4 కోట్లు కర్ణాటకలో రూ. 4 కోట్లు, 5 కోట్లు ప్రభుత్వం డెయిరీకి సబ్సిడీ చేయడంవల్ల కన్‌స్యూమర్స్ మీద భారం పడకుండా. ఆ భారంకూడా మనకు యీనాడు ఉన్నటువంటి ధరలతో పోలుస్తూనే ఉంది. ఆ విధంగా ప్రభుత్వ ఖజానానుంచి రూ. 3 కోట్లు, రూ. 4 కోట్లు కోలుపోకుండా వారి యొక్క లక్ష్యాన్ని చేరడానికి కావలసిన ఆర్గనైజేషన్ ఒక 10, 20 పైసలు తేడాతో

నడుపుతోంది. అంత అన్యాయంగా లేదు. 10, 20 పైసలు పెరిగినమాట వాస్తవం అయినా, ప్రభుత్వం దీనికి సబ్సిడీ యిచ్చి యీ విధంగా కన్స్యూమర్స్‌ను కొంత ఆదుకోవాలనే ఆలోచనలో ఉంది. ఆ చర్చలు జరుగుతున్నాయి. అది పూర్తి అయినప్పుడు దీని విషయం ఆలోచించడం జరుగుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర :— అది తగ్గించడానికి ఒప్పుకున్నట్లేనా ?

చైర్మన్ :— అది కన్సిడరేషన్‌లో ఉంది.

I request the Minister for Excise to make a correction in regard to the bank.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :— అధ్యక్షా, ఇంతక్రితం నేను 329 కి నోటీసుకు జవాబు చెబుతూ ది స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్, గుంటూరు కాంట్రాక్టర్‌కు గ్యారంటీ యివ్వడం జరిగిందని పొరబాటున చెప్పడం జరిగింది. అది వాస్తవంగా పంజాబు నేషనల్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కాంట్రాక్టరుకు గ్యారంటీ ఇవ్వడం జరిగింది. అందులో యిన్‌వాల్వ్ అయింది పంజాబు నేషనల్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— ఇప్పుడు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పంజాబు నేషనల్ బ్యాంకు వీరయినా తగు ప్రాపర్టీస్ ప్లెడ్జ్ చేసుకొని సెక్యూరిటీ యిచ్చినారా ? లేదా అనే విషయం ఆ సంబంధిత అధికారులకు చెప్పి వెరిఫై చేయడం చాలా అవసరం.

శ్రీ కె. జానారెడ్డి :— అది చేయడం జరిగింది. ఇక్కడ బ్యాంకుపేరు చెప్పడంలో పొరబాటు చేసినాము. ఇప్పుడు దానిని కరక్టు చేసుకుంటున్నాము. ఇప్పుడు తీసుకునే చర్యలు యేమిటో అన్నీ పూర్తిగా పంజాబు నేషనల్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా తీసుకోవడం జరుగుతుంది.

PAPERS LAID ON THE TABLE

re : Amendment to the A P. General Sales Tax Rules issued in G. O. Ms. No 745, Rev. dt 3-5-84.

SRI NALLAPAREDDY SRINIVASUL REDDY :— Sir, on behalf of the Minister for Finance I beg to lay on the Table a copy

of the notification containing an amendment to the Andhra Pradesh General Sales Tax Rules, 1957 issued in G O. Ms. No. 745, Revenue dated 3-5-1984 and published at pages 1 - 2 in Rules Supplement to Part-I Extraordinary of the Andhra Pradesh Gazette, dated 5-5-1984, as required under section 39 (4) of the Andhra Pradesh General Sales Tax Act. 1957.

re : Notification issued in G. O. Rt. No. 338, Transport Roads and Buildings (Tr II) Department, dt. 17-4.1984.

SRI S. SATYANARAYANA :— Sir, I beg to lay on the Table a copy of the notification issued in G. O. Rt. No. 338, Transport Roads and Buildings (Tr. II) Department, dt. 17-4-1984 as required under sub-section (2) of section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act. 1963.

Chairman :— Papers laid.

PAPER PLACED ON THE TABLE

re : Gram Panchayat-wise particulars of matching grants released during 1983-84 in G. O. Ms. No. 131, P. R. Dept dt 14-3-84

SRI K. RAMACHANDRA RAO :— Sir, I beg to place on the Table a copy of the statement showing the Gram Panchayat-wise particulars of matching grants released during 1983-84 in G. O. Ms. No. 131, P. R. Department, dt. 14-3-84 for impressive collection of taxes in pursuance of an assurance given on 27-3-1984 while answering L. Q. No. 2924 (Starred).

Chairman :— Paper placed.

PRESENTATION OF THE REPORT OF THE SELECT COMMITTEE ON THE HINDU SUCCESSION (ANDHRA PRADESH AMENDMENT) BILL, 1983.

SRI Y. RAMAKRISHNUDU :— Sir, I beg to present the report of the Select Committee on the Hindu Succession (Andhra Pradesh Amendment) Bill, 1983.

Chairman :— Report presented.

ANNOUNCEMENT

re : Time Fixation of for the receipt of amendmets to the Hindu Succession (A. P. Amendment) Bill, 1983.

CHAIRMAN :— I am to announce to the House that amendments to the Hindu Succession (Andhra Pradesh Amendment) Bill, 1983 (As reported by the Select Committee) will be received upto 5 p. m, to-day.

GOVERNMENT BILLS

The Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupation) Amendment Bill, 1983. (L. A Bill No. 16 of 1983)

శ్రీ ఎం. ఓంకార్ : అధ్యక్షా, సాధారణ పద్ధతులో చూసినప్పుడు యీ బిల్లుకు ఆక్షేపణ తెలపవలసిన అవసరం ఉండదు. కారణం యేమిటంటే ప్రభుత్వం యొక్క స్థలాల విషయంలోకాని లేక క్వాజీ ప్రభుత్వంయొక్క సంస్థలకు సంబంధించిన స్థలాల విషయంలో కాని యేమైనా దురాక్రమణలు జరుగుతూ వుంటే అటువంటి వాటిని అపుకోవలసినదే. అందులో ఇప్పుడు ప్రత్యేకంగా ఆర్. టి. సి. ని వుద్దేశించి దీనిని తీసుకొని వచ్చినారు. దానిలో అర్థం కానిది ఒకటి వుంది. లోకల్ అథారిటీ అంటే దీనికి నిర్వచనం పాత చట్టంలోను లేదు, కొత్త చట్టంలోను లేదు. ఇదివరకే ఒక చట్టం అమలులో వుంది. కొన్ని కంపెనీలకు, కొన్ని సంస్థలకు అది వర్తింపచేసి వుంది. దానిని ఇప్పుడు మరికొన్ని సంస్థలకు వర్తింపచేయడానికి యీ బిల్లును తీసుకువస్తున్నప్పుడు గతంలో జరిగిన అనుభవాలు అన్నిటినీ మనము ఒకసారి నెమరువేసుకోవలసిన అవసరం వుంటుంది. మామూలుగా ఏ ఆర్. టి. సి. ఇటువంటి వాటికి సంబంధించిన స్థలాన్ని, రోడ్స్ అండ్ బిల్డింగ్స్‌కు సంబంధించిన స్థలాన్ని ఎక్కువగా ఆక్రమించిన వాళ్ళు మహానుభావులు పెద్దవాళ్ళు. వాళ్ళు అంతస్తులు అంతస్తులు బిల్డింగులు కట్టుకొన్నారు. అటువంటివారి జోలికి ఎవరూ పోవడం లేదు. చిన్న చిన్న వాళ్ళు గుడిసెలు వేసుకొన్నవాళ్ళు, టీ కొట్టు పెట్టుకొన్నవాళ్ళు పానుడబ్బా కట్టుకొన్నవాళ్ళు, అటువంటి వాళ్ళపైబడి ప్రతాపం చూపుతున్నారు.

నోటీసులు ఇస్తున్నారు. పెద్దవాళ్ళకు నోటీసులు వెళ్ళడం లేదు. నిన్న గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ఏదో ఒక ప్రాంతములో కొన్ని ఇండ్లను కూల్చారని అన్నారు. అది వారి దృష్టిలో ఒకటే వుండవచ్చు. మేము నిత్యం అనుభవంలో అనేకం చూస్తున్నాము. ఎక్కడయినా ఆర్. టి. సి. వారు బస్సుడిపో కట్టడానికో వర్కు-షాపు కట్టడానికో లేదా బస్ షెడ్ కట్టడానికో లేక మరొక వుద్దేశము కొరకు అవసరమైన ప్రదేశాలను తీసుకొని వుపయోగించుకోవడం అనేది అవసరమే. దానిని ఎవరూ కాదని అనరు. అయితే అదే సమయంలో వారి క్రిందవున్న విస్తీర్ణమైన స్థలాలను దేనికీ వుపయోగించకుండా అట్లాగే వుంచుకోవడం న్యాయంకాదు. ఇక్కడ రెండు రకాలుగా చూడాలి. ఈ సందర్భంలో ధనికుల విషయం వచ్చేటప్పటికి వాళ్ళను నిర్దాక్షిణ్యంగా తొలగించండి. కట్టిన బిల్డింగును స్వాధీనము చేసుకోండి. పేదవారి విషయం వచ్చినపుడు వారికి ప్రత్యామ్నాయంగా స్థలం చూపండి. అంత వరకు వాళ్ళను వున్నచోటనే వుంచండి. ఇది ధర్మం. మానవుడికి తిండి, బట్ట ఎంత ముఖ్యమో, వుండడానికి ఇల్లు అనేది అంత ముఖ్యము. బేసిక్‌లో ఇది ముఖ్యమైన సమస్యగా అయిపోయింది. ఈ మధ్యన స్థలాల విషయంలో హైకోర్టువారు ఒక తీర్పు యిచ్చారు. అది 21-6-84 న 'దక్కన్ క్రానికల్' లో వచ్చింది. అందులో పేదవారికి కోసము ప్రత్యేకంగా హరిజన గిరిజనుల కోసము హౌస్ సైట్స్ అక్వయిర్ చేయడమనేది రాజ్యాంగ చట్టరీత్యా డిస్క్రిమినేషన్ అవుతుంది కాబట్టి చేయడానికి వీలులేదని అన్నారు. "జనరల్ పర్పస్‌కు" అని మాత్రమే అనండి. కాని ఇది హరిజన, గిరిజన వెనుకబడిన కులాలకు అనేమాట వద్దు. ఇది మనకు పెద్ద ఆటంకంగా తయారైంది. దీన్ని దూరం చేసుకోడానికి ప్రభుత్వము తీసుకోవలసిన చర్యలు చాలావున్నాయి. దీని విషయంలో ప్రభుత్వము అది ఏడిపార్టుమెంటు అయినాగాని, అసలు బలహీనవర్గాల కోసము ఇండ్ల స్థలాల సేకరణను హైకోర్టుతీర్పు వ్యతిరేకిస్తున్నది. నా మెయిన్ ఎంఫసిస్ ఏమిటంటే, పేద వారిని తొలగించేటప్పుడు ఆల్టర్‌నేటివ్ చూపించి తొలగించండి. అంతేగాని పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం వేయవద్దు. ఈ చట్టాన్ని తీసుకువచ్చి హరిజన, గిరిజన పేద వర్గముమీద పడవద్దని పదేపదే విజ్ఞప్తి చేస్తున్నాను. పైగా మీ ప్రభుత్వము యిక్కడ ఒకసారి కమిట్ అయ్యారు. ఇది అందరికి వర్తిస్తుంది. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఒకటి కమిట్‌మెంటు చేశారు. ఏమంటే, ఎక్కడయినా ఏ రకమైన ప్రభుత్వ, ప్రయివేటు

స్థలాలలో అనధికారికంగా అక్రమణ జరిపి పేదలు గుడిసెలు వేసుకొని వుంటే వారికి వేరే ప్రత్యామ్నాయ స్థలం చూపిన తరువాతనే తొలగించడం జరుగుతుందని అన్నారు. ఆ కమిట్‌మెంటు ఆనర్ చేయండి. ఆ కమిట్‌మెంటు అక్కర లేదనుకున్నచో, మీరయినా ఉదారస్వభావంతో ఇదివరకే ప్రభుత్వము చేసిన నిర్ణయం వుంది కాబట్టి, పేదవారికి ప్రత్యామ్నాయ స్థలం చూపకుండామాత్రం వారిని వారుంటున్న స్థలంనుండి తొలగించవద్దని దీనిపై హామీ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ యస్. జయపాల్‌రెడ్డి:— అధ్యక్షా, నిన్న గౌరవసభ్యులు మదన్‌మోహన్ గారు చెప్పినట్లుగా ఇదివరకే చట్టముంది. ఆ చట్టాన్ని కేవలము మిగతా ప్రభుత్వ సంస్థలకు మాత్రం వర్తింపజేస్తున్నారు. అందువల్ల ఈ చట్టములో మౌలికంగా బేధాభిప్రాయం లేదు. అయితే ఈ చట్టములో ఒక కొత్త నిర్వచనం యిచ్చారు. ఏమిటంటే 51 శాతం షేర్స్ వున్నటువంటి కంపెనీలకు అన్నిటికీకూడా దీన్ని వర్తింపజేస్తున్నారా? మనం ప్యూర్ ప్రభుత్వ కంపెనీస్‌కి గాని, లోకల్ అథారిటీస్ అంటే పంచాయితీ సమితి, గ్రామ పంచాయితీ లేక మునిసిపల్ కార్పొరేషన్‌కు వీటికి వర్తింపజేస్తే నాకు అభ్యంతరము లేదు. దీన్ని వర్తింపజేసే సందర్భంలో ఓంకార్ గారు చెప్పినట్లుగా పేదలకు అన్యాయం జరగకుండా, వారిని తీసివేయవలసి వస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవచ్చు. ఈ జాయింట్ సెక్టారు యూనిట్సు అన్నిటికి దీనిని వర్తింపజేసే ఆలోచన దీనిలో స్పష్టంగా కనబడుతున్నది. స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జెక్ట్సు ఎండ్ రీజన్స్‌లో కూడా ఇది వుంది మీరు చెప్పవచ్చు. 51 శాతం షేర్స్ అంటే ఎ. పి. ఐ. డి. సి. నుండి, ఎ. పి. ఎస్. ఎస్. ఐ. డి. సి. నుండి పెట్టే యూనిట్స్ అన్నిటిల్లో కూడా మన చైర్మన్‌లు వుంటారు. కనుక మన షేర్ లేదా అన్ ప్రశ్న ఉదయిస్తుంది. దానికి సమాధానము ఏమిటంటే పేరుకు మన షేర్ వున్నప్పటికీ కూడా మేనేజిమెంటు మొత్తము అంతా కూడా ప్రమోటర్స్ చేతులలో వుంటుంది. కనుక ఇలాంటి యాక్టుని జాయింటు యూనిట్‌కు అప్లయి చేయడము న్యాయంకాదు. దీనిని గురించి ప్రభుత్వము తిరిగి ఆలోచన చేయాలని, ఈ ఒక సవరణనయినా ప్రభుత్వము అంగీకరించాలని కోరుతున్నాను

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అధ్యక్షా, ఓంకార్‌గారు, జయపాల్‌రెడ్డి గారు మంచి సూచనలు చేశారు. ఇది కొత్తగా తెచ్చిన చట్టముకాదు. రాష్ట్రి

ప్రభుత్వానికి సంబంధించిన కార్యక్రమాలకన్నిటికి కూడా ఇంతకు ముందే ఈ చట్టము తయారయింది. దీని పరిధిని విస్తృతపరచి లోకల్ అథారిటీకి, కార్పొరేషన్స్‌కు 51 శాతంకు తక్కువ లేకుండా ప్రభుత్వము యొక్క షేర్స్ వున్నటువంటి కంపెనీలకు మాత్రమే యిది అన్వయించే యేర్పాట్లు చేశాము. పరిస్థితి చూస్తే ఎక్కువగా పెద్ద వాళ్ళే దురాక్రమణ చేసి, భూములనుగాని, ఇండ్లనుగాని ఆక్రమించుకొని వున్నారు. అటువంటివాళ్ళ బాడుగలు కూడా యివ్వకుండా, ఉద్యోగవిరమణ చేసినాకూడా, తరువాత ఎవరికో అప్పజెప్పడం, ఈ విధంగా ఇది తరతరాలుగా కంటిన్యూ అయ్యే పరిస్థితి సృష్టించబడింది. దీన్ని నివారించడానికి ఈ బిల్లు తెచ్చాము. ఇందులో దురుద్దేశము ఏమీ లేదు. వీలయినంతవరకు పేదవారిని తొలగించేటప్పుడు నిరాశ్రయులు కాకుండా, ప్రత్యామ్నాయంగా ఏదయినా హౌస్‌సైట్స్ చూపించడానికి రాష్ట్ర ప్రభుత్వము తప్పకుండా ప్రయత్నయి చేస్తుంది. పెద్దవారికి ప్రత్యామ్నాయంగా చూపవలసిన అవసరము లేదు. కనుక ఈ బిల్లును యధాతథంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— నేను చేసిన సూచనను మంత్రిగారు గమనించినట్లు లేదు. 51 షేర్స్ వున్న కంపెనీస్‌కి ఇది ఎందుకు వర్తింపజేయాలి? What is the compelling necessity? What are the compulsions. ఎందుకంటే ఎ. పి. ఐ. డి. సి; ఎ. పి. ఎస్. ఎస్. ఐ. డి. సి. క్రింద చైర్మన్‌గా యే ఎం. ఎల్. ఎ.నో వేస్తే వారంతా నామమాత్రంగా వుంటారు. వారు అనుభవ పూర్వకంగా తెలుసుకోవచ్చు. They are under the effective control of private promotors వాళ్ళకు యింకా ఇంత డ్రెకోనియన్ లాను వర్తింపజేయడం అనేది అవసరము లేదు.

శ్రీ ఎం. ఓంకార్ :— దురదృష్టకరం అనుకోండి, మా మిత్రునితో నేను ఏకీభవించనందుకు. 51 శాతం పెట్టదలచుకున్నప్పుడు పబ్లిక్ అండర్‌టేకింగ్ ఆ రకంగా ప్రభుత్వ షేర్స్ 50 శాతానికి కొద్దిగా ఎక్కువనో తక్కువనో వున్నప్పటికి అలాంటి ప్రయోజనాన్ని కాపాడవలసిన బాధ్యత వుంటుంది. దురదృష్టకరం ఏమంటే షేర్స్ మనవి మానేజిమెంటు, కంట్రోలు ప్రయివేటు వారిది వ్రాయడం వారిది మ్రింగడం మనవంతు అవుతున్నది. అందువలన ఆ దృష్టితో దాని లోపల సవరించు

కోవలెను గాని, దాని ఇంటరెస్ట్ కాపాడడానికి అది వాటికికూడా వర్తింపజేయాలి. కాదని అనను. పేదవారిని తొలగించడం లేదని యిచ్చిన హామీకి సంతోషం. ఇక రెండవ విషయం ఏమిటంటే నేరుగా అది మంత్రిగారికి సంబంధం లేకపోయినా 11-30 a.m. కాబినెట్‌లో ఒక మంత్రిగా ఆయనకు సంబంధం ఉంది కాబట్టి చెబుతున్నాను. జూన్ నెల 20వ తేదీన ఒక తీర్పు అయినది. జస్టిస్ రామారావుగారు యిచ్చిన హైకోర్టు జడ్జిమెంటు డక్కన్ క్రానికల్‌లో వచ్చింది నేను చదువుతున్నాను. "Justice P. Rama Rao of the High Court has upheld the plea that acquision of land to provide house sites for persons belonging to a particular caste is discriminatory. The Judge quashed a notification issued by Anantapur District Collector under the Land Acquisition Act, acquiring 5 acres and 12 cents of land for providing house-sites to about 102 employees belonging to Boya Community. The acquisition exclusively for the benefit of the persons belonging to one caste is repugnant with deeper malice and symptomatic segregation of houses based on caste, the Judge said, Rejecting the plea of the Government that the Constitution empowered to make acquisition, the Judge upheld that reservation for the S. Cs and the B. Cs . in the Constitution is only for Educational, and employment opportunities and have nothing to do with public purposes under the Land Acquisition Act." అని చెప్పారు. ఇది చాలా పేద ప్రజలకు హానికరంగా ఉంది. ఈ జడ్జిమెంటుకు వ్యతిరేకంగా సుప్రీమ్‌కోర్టుకు వెళ్ళడానికి లీగల్‌గా స్టెప్స్ తీసుకుంటామని మంత్రిగారు హామీ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఇపుడు కోర్టు జడ్జిమెంటుకు యీ బిల్లుకు సంబంధంలేదు. అయినప్పటికీ యీ విషయాన్ని కేబినెట్ దృష్టికి తీసుకు రావడం జరుగుతుంది. ఈ విషయంలో ఓంకార్‌గారు ముఖ్యమంత్రిగారికి ఒక లెటరు వ్రాసి ఆ కాపీని నాకు అందజేస్తే బాగుంటుంది. ఇక పేద ప్రజలను యిళ్ళనుంచి ఎవిక్ట్ చేయవలసి వచ్చినపుడు వారికి యిళ్ళ స్థలాలు వేరొకచోట యివ్వడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవిచేస్తున్నాను. జైపాల్‌రెడ్డిగారు 51 పెర్సెంటు షేర్లుగల కంపెనీలలోకూడా యీ చట్టాన్ని వర్తింపచేయడం మంచిది కాదన్నారు. కాని 51 పెర్సెంటు షేర్సు వున్న ప్రభుత్వ కంపెనీలు చాలా అరుదుగా ఉంటాయి. ఆ కంపె

నీలుకూడా గవర్నమెంటుకు సంబంధించినవి కాబట్టి వాటికికూడా యీ బిల్లును వర్తింప చేయడం న్యాయం.

SRI A. MADAN MOHAN (Siddipet) :— Sir, we have co-operative Societies Act under which we have already prevented the Judiciary from exercising its powers. We have various other clauses where the Government has been clothed with sufficient sanctity in respect of making in-roads into the judiciary. Now if the executive is clothed with such an arbitrary power and if it is to be extended even to the Corporations, what should be the role of the judiciary in this country ? Since it is a matter pertaining to our State, what should happen to judiciary of our State ? I do not know, whether the Hon'ble Minister for Public Works is feeling justified in his contention that it should be extended to the Corporations. My friend Mr S. Jaipal Reddy, seems to have said, of course in my absence, that it should be extended only unto Corporations, where the Government's interest is more than 51%. I am totally opposed to extending this to any Corporations, whatsoever It would in another way mean that you are also clothing those Corporations with the powers of an executive which should be vested only with the Government This is a very unfortunate situation. Government should have best of its intentions if it formulates a legislation. Unless we guarantee ourselves of the exercise of its powers not being misused, it becomes very difficult This hss been our experience - this has been our observation that many such well intended laws when given in the hands of the executive, they were more mis-used and abused than used in a proper manner I am not blaming the whole executive. We are all members of the society' varying in our temperments, varying in our psychological attitudes' varying in our sense of judgement about a particular issue. So, if this power is given to a bad executive, naturally what would happen? These are all the experiences before us not only in our State but in the rest of the country also.

Now you tell me, if this power is extended even to the Corporations, what would be the plight ? It becomes very difficult. First

of all I object on the first count because it would make enormous in-roads into the judiciary. It would be curtailing the powers of the judiciary It would be curtailing the powers of an institution which is meant for looking into the defects of legislation as well as the powers for the Corporations by the executive, or exercise of a jurisdiction which is not vested in the executive Keeping these factors into consideration, my feeling is, left to myself, even if I were in the Government, I should not have discussed the samething. It is far in excess even if this power has to be vested with the Government. I can understand, since it is done with an intention and naturally we also point out certain instances where the people, tresspassers or the third parties have occupied the Government properties or the public properties and they have not been able to settle and it would naturally lead into a protracted multiplicity of litigation by the Civil Courts, which takes decades and decades for the adjudication. So, with that purpose if you have really intended, the intention is good and to that extent I support the Bill, but if you have to extend it even to the Corporations - there I have a feeling that it is being deliberately done Yesterday also I said the same thing Sir, and I only hope the Minister for Public Works in consultation with his colleagues i, e. the Law Minister and if necessary with their Chief Minister, reconsider this aspect and bring back in an amended form.

శ్రీ బి. సమ్మయ్య :— ఈ యాక్టు అమలు పేదవారికి ఎఫెక్టు చేసేటప్పుడు వారికి ఆల్టర్నేటివ్ సైట్స్ చూపించడానికి ప్రయత్నం చేస్తామన్నారు. ఈ రోజు ఈ మంత్రిగారు వుంటారు. మరొకరోజు మరొక మంత్రిగారు వుంటారు. ఈరోజు ఈ ప్రభుత్వం వుండి మరొకరోజు మరొక ప్రభుత్వం వుంటుంది. కాబట్టి యాక్టులోనే పేద వారికి ప్రత్యామ్నాయంగా యీ సైట్స్ ప్రొవైడ్ చేయడానికి ప్రొవిజన్ పెడుతూ ఎమెండుమెంటు తీసుకురావాలి. లేకపోతే యీ పేదప్రజలు మంత్రిగారిమీద, అధి కారుల దయాదక్షిణ్యాలమీద ఆధారపడవలసి వస్తుంది. కాబట్టి మంత్రిగారికి పేద వారికి ప్రత్యామ్నాయంగా స్థలాలు యివ్వాలనే చిత్తశుద్ధితో వుంటే యీ యాక్టులోనే ఎమెండుమెంటు తిసుకురావాలని కోరుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఇది బిల్లులో పొందుపరచవలసిన అవ

వరం లేదు. తప్పకుండా యీ ప్రభుత్వం వున్నంతవరకూ ప్రత్యామ్నాయంగా వీరి వారికి యిళ్ళ స్థలాలు యేర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇస్తున్నాను. మదన్‌మోహన్‌గారు మాట్లాడుతూ యీ బిల్లు ద్వారా కోర్టు జూరిస్‌డిక్షన్‌ను కర్టయిల్ చేస్తున్నారని అన్నారు. కాని యింతకుముందు యాక్టు 1968లో చేసినది స్టేటు గవర్నమెంటు ఆస్థిపాస్తులకు సంబంధించి అన్ ఆథరైజ్డ్ అక్యుపెంటును ఎవిక్టు చేయడానికి కోర్టులకు పోకుండా పారు స్టే తెచ్చుకోకుండా బార్ చేస్తూ ఒక ఎస్టేటు ఆఫీసర్‌ను దానికి ఏర్పాటుచేశారు. యాక్టులో ఆ విధంగావున్న ప్రొవిజన్ ప్రకారం అన్ ఆథరైజ్డ్‌గా వున్నవారిని ఎవిక్టు చేయడానికి ఎర్రియర్స్ ఆఫ్ రెంటు, డామేజస్ కలెక్షన్‌కొరకు పెట్టిన ప్రొవిజన్‌ను యిప్పుడు కార్పొరేషన్స్‌కు, కంపెనీలకు ఎక్స్‌టెండు చేస్తున్నాము తప్ప వేరే ఏమీలేదు. కార్పొరేషన్‌లకు, కంపెనీలకు లోకల్ అథారిటీలకు ఎక్స్‌టెండు చేస్తున్నాము. ఎక్స్‌టెండు చేస్తున్నాము. అనేకమంది పెద్దవారే ఆక్రమణలో వున్నారు. అనేక కేసులు పెండింగులో వున్నాయి. ఆర్. టి. సి. కి సంబంధించి 91 కేసులూ, అన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు సంబంధించి 70 కేసులూ పెండింగులో వున్నాయి. ఈ విధంగా అనేక కార్పొరేషన్‌లు ఇబ్బందిపడుతున్నాయి. కోర్టులో కేసులు వెకేట్ చేయించాలంటే ఎంతో సమయం పట్టడమేకాక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. నిజంగా అవి పబ్లిక్ ప్రాపర్టీలు, స్టేట్ గవర్నమెంటు ప్రాపర్టీలు కంపెనీల ప్రాపర్టీలు, అటువంటి వాటిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీదా, కార్పొరేషన్‌ల మీద, కంపెనీలమీద వుంది. పబ్లిక్ ఇంట్రెస్టు చూపడం అవసరం. ఎవరికీ హాని తలపెట్టడం ప్రభుత్వ వుద్దేశం కాదని మనవి చేస్తున్నాను. కనుక యథాతథంగా బిల్లును ఆమోదించాలని కోరుతున్నాను.

SRI A. MADAN MOHAN :— Sir there is a saying in Urdu -

غلطی کبھی کوئی نظیر نہیں ہو سکتی :-

A wrong thing cannot be a precedence. Supposing there was an Act which has clothed the executive with such an enormous power, if a relook is necessary - a relook can be made. We are amending so many Bills. We are bringing new Bills and we are bringing new legislation, naturally keeping pace with the time, with the social

requirements, with the social demands and with social aspirations. So there is nothing wrong that you are sticking on to the old traditions and then say that was there and you will have to continue Then, I would only leave it at that. Now I would not also like to go further, since the Hon'ble Minister for Public Works seems to be firmly bent upon in trying to introduce this Bill-come what may. He does not even bother to have a second look when I have actually suggested him to consult the Chier Minister and bring this in a different form. Well, if ultimately what I say is accepted by him, I have nothing further to procede, but if he insists upon the Bill - to be introduced even without consulting or reconsidering, there is one suggesting I would like to make since he was very generous to say that this Government will provide an alternative remedy and alternative sites and also altenative accommodation to such of those poor people. Yesterday I brought this specific incidence to his notice. Now may I presume that the Assurance which the Hon'ble Minister has just now given, is being extended and made applicable to those R. T. C. employees who are now sought to be evicted ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అధ్యక్షా, ఇది ఆర్. టి. సి. ఎంప్లాయిస్‌కి వుద్దేశించి పెట్టిన బిల్లుకాదు. అక్కడ పరిస్థితి నాకు సరిగ్గా తెలియదు. మదన్‌మోహన్‌గారు సభ దృష్టికి కొన్ని విషయాలను తెచ్చారు. వాటిలో ఎంప్లాయిస్ వున్నారు. రిటైర్ అయినవారూ వున్నారు. వారి పేరుతో ఇతరులకు ఇచ్చారో రకరకాలుగా వుంది పరిస్థితి. 300 క్వార్టర్సు వున్నాయి. ఎక్కువ క్వార్టర్లు బినామీ పేరుతో వున్నాయి. కాని అసలు వారు లేరు. నిజాం గవర్నమెంటు నుంచి ప్రాపర్టీస్ పంచుకున్నారు. రైల్వే, ఆర్. టి. సి. ప్రాపర్టీస్ పంపకాలు జరిగాయి. ఎవిక్షన్ జరగడానికి అవకాశం లేదు. పెద్ద పెద్ద వారే వుంటున్నారు. పేదవారు కాదు. ఏవో పేర్లతో వుండవచ్చు. ప్రస్తుత పరిస్థితి ఇది. జెన్యుయన్ కేసయితే గెంటివేయడం జరగదు. ఆర్. టి. సి. బస్ డిపో కట్టుకోవడానికే అడ్డం వస్తున్నది. ఏమైనాకాని జన్యుయిన్ కేసు వుంటే మదన్‌మోహన్‌గారు వ్రాస్తే, పరిశీలించడానికి అభ్యంతరం లేదు.

CHAIRMAN :— The question is :

"that the Andnra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupation) Amendment Bill, 1983 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was considerad.

CHAIRMAN :— Now I request the Members to move their amendments, If any. Now I shall put the clauses to vote.

Clauses 2 to 8

There are no amendments to clauses 2 to 8.

The Question is :

"That clauses 2 to 8 do stand part of the Bill."

(pause)

The Motion was adopted and clauses 2 to 8 were added to the Bill.

Clause i

CHAIRMAN :— There is one official amendment to Clause I. The Minister for Works will move the same.

SRI Nallapareddy Srinivasul Reddy :— Sir, I beg to move the following official amendment.

"In Clauae I, for '1983'—substitute '1984'.

CHAIRMAN : Moved.

The Question is :

"that in Clause I, for k "1983" substitute "1984".

(pause)

The amendment was carried.

CHAIRMAN :— The question is :

"That Clause I as amended do stand part of the Bill."

(pause)

The Motion was adopted and Clause I, as amended was added to the Bill.

Enacting Formula and Long Title

CHAIRMAN :— There is one official amendment to the Enacting Formula, which will be moved by the Minister for Works.

SRI NALLAPAREDDY SREENIVASUL REDDY :— Sir, I beg to move the following Official amendment :—

"In the Enacting Formula, for the words "Thirty Fourth" substitute the words "Thirty-Fifth".

CHAIRMAN :— Moved.

The Question is :

"that in the Enacting Formula, for the words, "Thirty-fourth" substitute the words "Thirty-fifth".

(pause)

The Amendment was carried.

CHAIRMAN :— The question is :

"That the Enacting formula, as amended and the long title do stand part of the Bill."

(pause)

The Motion was adopted and the enacting formula as amended and the long title were added to the Bill.

CHAIRMAN :— Now, the Minister will move the Bill for passing.

SRI NALLAPAREDDY SREENIVASUL REDDY :— Sir, I beg to move :

"that the Andhra Pradesh Public Premises (Eviction of unauthorised occupants) Amendment Bill 1983" bepassed.

CHAIRMAN :— Motion moved.

The question is :

"That the Andhra Pradash Public Premises (Eviction of unauthorised occupants) Amendment Bill, 1983 be passed."

(pause)

The Motion was adopted and the Bill was passed.

THE HYDERABAD MUNICIPAL CORPORATION (Amendment) BILL, 1983. (L A. No 45 of 1983)

MINISTER FOR MUNICIPAL ADMINISTRATION (SRI Y. RAMAKRISHNUDU) :— Sir I beg to move

"that the Hyderabad Municipal Corporation (Amendement) Bill, 1983 be taken into consideration.

CHAIRMAN :— Motion moved.

There is one printing mistake in Clause II of Section 504-A of the Hyderabad Municipal Corporations (Amendment) Act, 1983, which should be read as "The Commissioner, may, on the report of the Medical Officer of Health, that cultivation of any description "

SRI A. MADAN MOHAN :— Sir, let the Minister explain the salient features as to what warranted for the amendment.

శ్రీ వై. రామకృష్ణుడు :— అధ్యక్షా, జంట నగరాలలోనూ, విజయవాడ, విశాఖపట్టణం కార్పొరేషన్‌లలో కాఫీ వెట్ కల్టివేషన్ బ్యాన్ చేయాలని ఈ బిల్లు ప్రవేశపెట్టాము. పబ్లిక్ నుంచి కాపీ లేకపోతే పబ్లిక్ రిప్రజంటేటివ్స్ నుంచి కానీ

అనేక రిప్రజంటేషనులు రావడం జరిగింది. గత ప్రభుత్వం కూడా ఎగ్జామిన్ చేసి ప్రపోజల్ ప్రపోజల్ పెట్టారు. 1970 లో ఎలెక్టెడ్ బాడీస్ ఒక రెసల్యూషన్ పాస్ చేసి, వెట్ కల్టివేషన్ బ్యాన్ చేయాలని ప్రభుత్వానికి సూచన చేస్తూ, పంపారు. దానిని దృష్టిలో పెట్టుకొని అప్పటి గవర్నమెంటు బిల్లు డ్రాఫ్ట్ ఎగ్జామిన్ చేశారు. దానికి అనుగుణంగా వెట్ కల్టివేషన్ బిల్లును తెచ్చాము. జంట నగరాలే కాకుండా విజయవాడ, విశాఖపట్టణం కార్పొరేషన్లకు కూడా అప్లయి చేయాలని మా ఉద్దేశము, ప్రస్తుతము మునిసిపాలిటీ ఆక్టు సెక్షన్ 238 ప్రకారం వెట్ కల్టివేషన్‌కి ప్రొవిజన్ ఉంది. అంతేకాక మస్కిటోస్ పెరగడానికి కూడా ఇదొక కారణమని భావించి, మస్కిటోస్ నివారించడానికి మిగతా చర్యలు తీసుకుంటూ, వెట్ కల్టివేషన్‌ను బ్యాన్ చేస్తూ ఈ బిల్లును తెచ్చాము.

SRI A. MADAN MOHAN :— Sir, at the outset I must compliment the Government and also the Minister for introducing this Bill. In fact, this Bill was pending consideraton even during the Congress rule. As Health Minister, I myself had really felt that if at all if we have to keep the city cleam and make the atmosphere healthy, this wet cultivation espacially on the river Musi bed and other wet cultivation nearer the twin cities should be banned. It might be a loss to a few individuals It is a different thing. Whenever general interest is involved and the society at large is being benefitted, the individual has to subordinate himself to deprivation of certain privileges I really feel that this one of the very few good legislations that this Government had contemplated and has got my party's approval. I personally support this Bill and extend our support to the Bill.

శ్రీ ఎం. రామకృష్ణారావు :— ఈ బిల్లు విశాఖపట్నం దోమల బెడద తొలగించడానికి అన్నారు. హైదరాబాదులో ఉన్నటువంటి కల్టివేషన్ ఆపడానికి బిల్లు వున్నప్పటికీ అమలు జరగడంలేదు. దానిని అమలు జరగేటట్లు చూడాలి. మూసీలో జరుగుతున్న అనాథరైజ్‌డు కల్టివేషన్ కూడా ఆపాలి. ఈ బిల్లు సపోర్టుచేయగలిగిందే. ఇక్కడకూడా తగిన చర్యలు తిసుకోవాలి.

శ్రీ పై. రామకృష్ణుడు :— ఈ బిల్లు మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు, సికిందరాబాదు, విజయవాడలలో అమలు చేయడానికి తీసుకురాబడినది. నేను చెప్పిన అదర్ మునిసిపాలిటీలలో కూడా వెట్ కల్టివేషను బ్యాన్ చేయడానికి అల్‌రెడీ

ప్రొవిజను వుంది. ప్రస్తుతం కార్పొరేషను యాక్టులో ప్రొవిజన్ తీసుకురావడానికి చేయబడింది.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, నేను ఈ బిల్లును బలపరుస్తున్నాను. దోమల బెడద అనేది జంటనగరాలలో పెద్ద ప్రాంతాలలో కూడా ఒక సమస్యగా ఉంది. మానవుల ఆరోగ్యం దెబ్బతింటున్నది. సెక్షను-3 లో ఇక్కడ వారు చెప్పినదానిని విశాఖ, విజయవాడ వీటికికూడా వర్తింపచేసారు. అదే సమయంలో సెక్షను-2 లో కాంపెన్సేషను యిచ్చే ప్రొవిజనువుంది. దానిలో 5 సంవత్సరాలనుంచి తగ్గకుండా అంటే యిది నోటిఫైచేసేనాటికి సాగుచేస్తున్నటువంటి వారికి ఇస్తామన్నారు. ఈ సందర్భంలో హైదరాబాదు సిటీ ప్రాంతాలలో చాలా కాలంనుంచి సాగు చేస్తున్నవారు వున్నారు. మధ్య మధ్య వర్షాలు లేనప్పుడు మాత్రం ఆపినప్పటికి సాగుచేస్తూనే వున్నారు. బిల్లు అమలుచేయండి, కాని సాగుచేసేవారిలో ధనికులకన్నా పేదలే ఎక్కువగా వుంటారు కనుక కాంపెన్సేషను ఇచ్చే విషయంలో వుదారంగా వుండి వారు నష్టపోకుండా చూడాలని కోరుతున్నాను. బిల్లు పౌరులయొక్క ఆరోగ్యాన్ని సంరక్షించే దృష్టితో తీసుకురాబడిన బిల్లు, మరియు దోమల బెడదను తొలగించేది కనుక వాటికి సంబంధించిన మునిసిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలను కూడా చెప్పవలసిన అవసరం ఉంది. ఈమధ్య డెక్కన్ క్రానికల్‌లో 23వ తారీఖున ఒక వార్త ప్రకటించారు. కామెర్ల రోగాలు హైదరాబాదు సిటీలో జంటనగరాలలో విస్తారంగా ప్రబలుతున్నాయని. ఇదిగాక ఇంకా రకరకాల జబ్బులు వస్తున్నాయి. ఈ సందర్భంలో ఒక సంగతి గమనంలో వుంచుకోవాలి. జంట నగరాలలో ఈ మురికి వ్యవహారం తొలగించడానికి రీమోడలింగ్ ఆఫ్ డ్రైనేజి వర్కు్స చేపట్టడానికి కూడా 1981 లో పెద్ద పథకం వేశారు. ఆ పథకం మూడు భాగాలుగా చేసారు. క్యాటగిరీ నెం-1, క్యాటగిరి నెం.-2, క్యాటగిరి నెం-3—క్యాటగిరి నెం. 3 లో ఏ అండ్ బి చేశారు. ప్రస్తుతం వున్న మినిష్టరుగారిని గాని, లేక స్పెషల్ ఆఫీసరుగారిని కాని ఏ దురుద్దేశమూ అంటగట్టడంలేదు. వాస్తవానికి వారు అన్ని విషయాలు సానుభూతితో విని పరిష్కారంచేయడానికి ప్రయత్నం చేస్తున్నారు, కాని ఏకారణంచేతనో పరిష్కారం కాకుండా ఆగిపోతున్నాయో కారణం అర్థం కావడంలేదు. ఈ స్కీము వచ్చినప్పుడు రెండు ప్రధానమయిన విషయాలు అడ్డంవచ్చాయి. ఒకటి కేవలం కేవలం ఇండియన్ హ్యూమ్‌పైపు కంపెనీ లిమిటెడ్, హిందుస్థాన్ కన్‌స్ట్రక్షను కంపెనీ రెండూ ఒకటే కానీ వేరు వేరుపేర్లు, వేరు వేరు శాఖలుగా వుండి వున్నాయి. బొంబాయి బేస్డ్, లోకల్ కాంట్రాక్టర్సును అణగద్రొక్కడానికి వారు ఈ రకమయిన వర్క్సు తీసుకోవడం మంచిదికాదని మేమంతా చెప్పాము. టాలెంట్ వున్న లోకల్ పీపుల్‌ని

టెండెన్సీ ఉన్నవారిని ప్రోత్సహించి, ఓపెన్ కాంపిటీషన్ పెట్టి తీసుకోమని చెప్పాము. ఒక లోకల్ ఇండస్ట్రీ వుంది. పైపులు వున్నాయి. స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీసునుంచి కొనాలని చెప్పాము. వాటిని మీరు మూతపెడితే లాభంలేదు. గవర్నమెంటు ఇచ్చిన అస్యూరెన్సుకు భిన్నంగా పోవడం బాగుండదు అన్నప్పుడు ఒక పరిష్కారానికి వచ్చారు. స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ తయారుచేస్తున్న పైపులను కొని వాటిని ప్రోత్సహించాలి అన్నారు. లోకల్ కంట్రాక్టర్సును ప్రోత్సహించాలి అన్నారు. గుత్తా కంపెనీలను అనుమతించడం మంచిదికాదు అన్నారు. పెద్దవర్క్సు వారికిఇచ్చి మిగతా వారికి వేరే వర్క్సు ఇవ్వాలనే ఒప్పందానికి వచ్చారు. ప్రీ క్వాలిఫైడ్ టెండర్సు అనే సిస్టం లోపభూయిష్టంగా వుంది. కోట్ల, లక్షలరూపాయలు పాలకపక్షంవారు సమకూర్చుకోవాలనే దురుద్దేశంతో పాత ప్రభుత్వం పెట్టిన దానిని రద్దు చేయండి అని చెప్పాము. దానిని ఇంతవరకూ రద్దుచేయలేదు. రూల్సుకు వ్యతిరేకంగా ఇంజనీర్సుయొక్క నిపుణుల కమిటీ సిఫార్సుచేయడం కూడా తప్పని చెప్పాం. రూల్సుకూడా నూపెట్టాము. స్పీకరుగారి ముందుకూడా సమావేశాలు జరిగాయి. అన్నీ జరిగినా ఈసమస్య అట్లాగే వుంది. పైగా దురదృష్టకరమైన విషయం ఏమిటంటే మొదటి వర్క్సు ప్రారంభించరు. మూడవ పని ప్రారంభించరు. మధ్యన వున్న వర్కును ప్రారంభం చేస్తారు. మురికి నీరుకు సంబంధించిన వర్కులేదు. కేవలం వచ్చిన మురికినీటిని శుద్ధిచేయవలసిన పని మాత్రం చేస్తారు. ఈ వర్క్సును కాంట్రాక్టర్సుకు ఇవ్వడానికి నిర్ణయించుకున్నారు. ఆరోజున 125 లక్షలరూపాయలయితే ఈరోజున ఇంకా రు. 6 లక్షలకు పెరిగింది. ఈ పనిని పీస్‌మీల్‌గా తీసుకుని రు. 125 లక్షల రూపాయల పని మాత్రం చేయించడానికి పూనుకున్నారు. మలాన్ని మురికి నీరును తీసుకువచ్చే పనికి పూనుకున్నారు. కేవలము శుద్ధిచేయవలసిన పనిలేదు. మొదటి పని, మూడవ పని వుండదు. రెండవ పని చేస్తున్నారు. 100 కి 60, 70 వంతులపని సివిల్‌వర్క్సు, కేవలం కంట్రాక్టరుకు లాభంకలిగించే ఉద్దేశంతో కార్యక్రమాలు ఇవ్వబోతున్నారు. హడావుడిగా ఇప్పుడు టెండర్సును ఫైనలైజ్‌చేసి ఇవ్వబోతున్నారు. మొదటి సమస్య తేలేవరకు వర్క్సు లేఅవుట్ వెంటనే ఆపండి. ఇది చాలా సీరియస్ విషయం. దీనిగురించి నేనుకూడా ఒక లెటరు పెడుతున్నాను. ఇలా చేస్తే మీ ప్రభుత్వం చాలా అప్రదిష్టపాలవుతుంది. ప్రీ క్వాలిఫైడు టెండర్సు విషయంలో ఏ సూత్రంప్రకారం మీరు చేస్తున్నారు? ఉదాహరణకు ఒక కంట్రాక్టరు విషయం తీసుకుందాము. ఇతను బేగంపేట రోడ్ బ్రిడ్జి కట్టాడు. ఆ బ్రిడ్జి నడుమ బొక్కపడింది. దానిని ఎవరూ చూడకుండా వుండడానికి తారు పూశారు. ఇంతకు ముందు అగ్రిమెంట్ ఫండ్సు విషయంలో అవన్నీ ఎందుకు పనికిరాకుండా వుంటే 6, 7 లక్షలు ఒక ఫండుకు, 6, 7 లక్షల రూపాయలు మరొక ఫండుకు అదనంగా కార్పొరే

షను డబ్బు పెట్టి చేయించబోతున్నారు. ఇంతపెద్ద ఎమౌంటులో ఆ డబ్బు పెద్ద లెక్కలోది కాదనుకోండి. కాని బ్రిడ్జి బొక్కపడడం ఏమిటి ? పైగా తారుపూస్తున్నారు. తెలియక దానిక్రింద పోయేవాడు చచ్చిపోతాడు. కనుక ఆ మొత్తం భాగాన్ని తొలగించి పునర్నిర్మాణం చేయవలసిన అవసరం వుంది. ఈ పనిచేసిన కంట్రాక్టరు గారే ....

చైర్మన్ :— మనం సబ్జక్టుకు డీవియేట్ అవుతున్నామేమో ?

శ్రీ ఎం. ఓంకార్ :— లేదండి. ఇదికూడా దానికి సంబంధించినదే. అదే విధంగా ఖైరతాబాదు రోడ్ బ్రిడ్జికు ఇచ్చిన వర్క్, సుల్తాన్‌బజార్‌లో సెంట్రల్ కాంప్లెక్సు వర్క్ శాంక్షన్‌చేశారు.

చైర్మన్ :— సబ్జెక్టు కాదుకదా. ఆ ఇన్ఫర్మేషను అంతా మినిష్టర్‌గారికి ఎందుకు పాస్ ఆన్ చేయకూడదు ?

12-00 Noon శ్రీ యం. ఓంకార్:— ఇన్ఫర్మేషన్ ఇచ్చి ఇచ్చి విసిగిపోయాము. డ్రైనేజ్ అండ్ షివరేజ్ వర్క్సు కాకుండా ఆరోగ్యం గురించి, దోమల బెడద గురించి ఎలా కాపాడతారు ? పని చాలా వుంది. మీరు కల్టివేషన్ ఆపడం ఒక భాగం మాత్రమే. నేను మాట్లాడే సబ్జెక్టు దీనికి సంబంధించినదే. కుళ్ళను బయటపెట్టకుంటే ఈ కార్పొరేషన్ బాగుపడదు. సిటీ వర్క్సు బాగుపడవు. ఆ బొక్కపొడిచిన కాంట్రాక్టర్లు ప్రీ క్వాలిఫైడ్ టెండర్సుగా వస్తారన్నమాట. అట్లాగే ఆయనే కమర్షియల్ కాంప్లెక్సు క్లాక్‌టవర్ సుల్తాను బజారులో తీసుకున్నారు. తీసుకుని 32 నెలలు అయినప్పటికీ ఆ పనిని పూర్తి చేయలేదు. ఆయన అర్నెష్టు మనీ డిపాజిట్‌కూడా కాన్సిల్ చేశారు. కోర్టుకు వెళ్ళితే కూడా ఆయనను నిరాకరించారు. అలాంటి బ్లాక్ స్పాట్ వున్న వ్యక్తి ఈ రోజున ప్రీ క్వాలిఫైడ్ టెండర్సుకు అర్హుడన్నమాట. ఈ రకంగా ప్రీ క్వాలిఫైడ్ టెండర్సు సిస్టమ్ ద్వారా ఒక ప్రత్యేకమైన మొనాపలేని, అవనీతిపరులను, అసమర్థులను అందులో చేర్చి ఏదో చేస్తున్నారు. వెనుకటి Expunged చేసుకున్నారంటే ఏదో అర్థం వుంది. వారు ఏదో డబ్బు కోసం చేస్తున్నారని ఒప్పుకున్నారు. మీ హయాంలో కూడా ఈ విధంగా సాగడం ఏమిటి ? మునిసిపల్ కార్పొరేషన్ ఆఫీసు ప్రక్కనే 6 కోట్ల రూపాయలతోటి........

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఇర్రెలవెంట్‌గా కాంగ్రెస్ వాళ్ళని యాజ్ ఎ క్లాస్ కాంగ్రెస్ వాళ్ల అని నిందించడం,

ఆరోపణ చేయడం అనుభవం కలిగిన ఓంకార్‌గారు చేసే పనికాదు. దయచేసి దీనిని ప్రొసీడింగ్స్ నుండి తొలగించండి.

CHAIRMAN :— Yes, it is expunged.

శ్రీ యం. ఓంకార్ :— అన్ పార్లమెంటరీ అయితే ఎక్స్‌ప్లంజ్ చేయండి. అన్ పార్లమెంటరీ కాకుండా పొలిటికల్ విమర్శ అయినట్లయితే దానిని ఎక్స్‌ప్లంజ్ చేస్తామంటే మీ అధికారాన్ని నేను కాదనను. కానీ అది ఒక్కడికే....

CHAIRMAN :— It leads to unnecessary bad blood. Why ?

శ్రీ యం. ఓంకార్ :— నేను వ్యక్తిగా ఫలానా ఎల్లయ్య, పుల్లయ్య అని అని కాకుండా

(ఇంటరప్షన్)

శ్రీ యం. ఓంకార్ :— నేను ఒక సంస్థను వుద్దేశించి మాట్లాడడంలేదు. సంస్థను వుద్దేశించి మాట్లాడుతున్నప్పుడు అందరు అని ఎవరన్నా అంటారా అండీ. అందరు మునిసిపల్ మంత్రులుగా వున్నారా? అందరూ ముఖ్యమంత్రులుగా ఉన్నారా ? సోదరుడు కాస్త అనుభవంగల సభ్యుడు వెంకటేశ్వరరావుగారు అపార్థంచేసుకున్నందుకు నేను విచారిస్తున్నాను. మొదటిసంగతి అంబర్‌పేట దగ్గరవున్న ఆ రెండు పనులు లేబొట్ చేయకుండా వెంటనే ఆపడానికి స్టే ఇవ్వండి. ఇదివరకు జరిగినవట్బందం ప్రకారం ఈ రీ మోడలింగ్ అఫ్ డ్రైనేజి వర్క్స్‌ను వెంటనే పూర్తి చేయండి. లేకపోతే అన్నిటిని క్యాన్సిల్ చేసి ఫ్రెష్ టెండర్స్‌ను పిలవండి. ఈ ప్రీ క్వాలిఫైయింగు టెండర్స్ పద్ధతిని రద్దు చేయాలని మళ్ళీ, మళ్ళీ కోరుతున్నాను. దారూషాబాద్ దగ్గర గేదెలు రావడానికి, పోవడానికి మూసీనదిలో ఒక రాంప్ నిర్మిస్తామని ఎల్. ఎ. క్వ. నం 2580 కు జవాబు యిస్తూ రెండు నెలల్లో పూర్తి చేస్తామని అసెంబ్లీలో మంత్రిగారు హామీ యిచ్చారు. ఆ రెండు నెలలు దాటిపోయినవి. ఇప్పటికి అదనంగా నాలుగు నెలలు దాటిపోయినవి. ఈ రకంగా హామీలకు విలువలేదు. పనులకు విలువలేదు. అది కూడా ఆరోగ్యంలో ఒక భాగమే. దయచేసి ఇది దృష్టిలో వుంచుకోవాలి. పేదలకు మాత్రం కాంపెటీషన్ ఉదారంగా వుండాలని కోరుతున్నాను.

CHAIRMAN :— I reqsest you (looking to the Minister) to make a note of what the Member has said.

శ్రీ డి. సత్యనారాయణ (నిజామాబాద్) :— అధ్యక్షా, హైదరుబాదులాంటి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోగల ముల్క్ వ్యవసాయానికి సంబంధించిన బిల్లులను, పంటలు పండించకుండా నిషేధించవలసిన బిల్లులను నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ఏ పంటలను అయితే మునిసిపాలిటి వాళ్లు రేపు ఆ వ్యక్తులనుంచి తీసుకోవడం జరుగుతుందో ఆ భూములకు కాంపెంజేషన్ అయినాకూడా చాలా లిబరల్‌గా వుండాలి. లేకపోతే ఈ పట్టణ ప్రాంతాలలోని భూములవిలువ ఎక్కువగావుంటుంది. కాబట్టి శ్రద్ధగా గమనించి వారికి వుదారంగా యివ్వాలని మనవి చేస్తున్నాను. అయితే ఈ బిల్లుకూడా మన అసెంబ్లీలో పాస్ చేసినా కొన్నిటిలో బిల్లు బిల్లులమాదిరిగానేవుండి పోతున్నాయి. వాటిని అమలు చేయడం లేదు. ఈ దోమల బెడద నివారించాలనే వుద్దేశంతో ప్రభుత్వం ఈ బిల్లును గట్టిగా అమలు చేయడానికి కృషిచేస్తారని కోరుతున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— అధ్యక్షా, రాజమల్లుగారు ఆరోగ్యమంత్రిగా వున్న రోజులలో కూడా ఈ ప్రయత్నం చేయడం జరిగింది. ఎందుకంటే సిటీమధ్యలో కల్టివేషన్ జరుగుతూ వుందని దానివలన దోమల బెడద ఎక్కువ అవుతుందని అప్పటి నుంచి ప్రయత్నం జరుగుతూ వుంది. అయితే మానసిక ప్రయత్నమే తప్ప ఇది అమలు జరగకపోవడం వల్ల ఈ అమెండుమెంటు తీసుకురావలసి వచ్చింది. మంచి పనే చేశారు. చాలా సంతోషం. ఇది సపోర్ట్ చేస్తున్నానని ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. అయితే చట్టం చేసిన తరువాత ఇది సరిగా చేయడం అనేది వుంది. నేను కొన్ని సూచనలు ఇవ్వాలని అనుకున్నాను. ఇప్పుడు 504-ఎ ను మనం ఇంట్రడ్యూజ్ చేసాము. ఇందులో కాంపెన్‌జేషన్ క్లాజ్‌కూడా పెట్టాము. ఇరిగేషన్ ఆఫ్ లాండ్ ఇన్ ఎనీ ప్లేస్ విత్‌ఇన్‌ది లిమిట్స్ ఆఫ్ ది సిటీ, ఇప్పటు సిటీ లిమిట్స్ అనేది మన రెసిడెన్షియల్ ఏరియాస్ దాటి ఇంకా కొంతవరకు వుంటుంది. రెసిడెన్షియల్ ఏరియా దాటిన తరువాత అగ్రికల్చరల్ ల్యాండ్స్ వుంటాయి. ఇప్పుడు ప్రొహిబిషన్ పెడితే రెసిడెన్షియల్ ఏరియా, అగ్రికల్చరల్ ల్యాండ్స్‌కు వర్తిస్తుంది. ఈ రీడింగ్ మనం తీసుకున్నట్లయితే రేపు ఎవరన్నా విలేజ్ ఆఫీసర్ కార్పొరేషన్‌లో వుండి ఇది సిటీ లిమిట్స్‌లో వున్నది, ఇరిగేషన్ జరుగుచున్నదని డిక్లేర్‌చేస్తే అది కూడా ప్రొహిబిట్‌చేసే ప్రమాదం వుంది. కల్టివేషన్ దెబ్బతింటుంది. కాబట్టి ఇక్కడ ''విత్‌యిన్ ది లిమిట్ ఆఫ్ ది సిటీ'' అనే బదులు ''విత్‌యిన్ ది రెసిడెన్షియల్ లిమిట్స్ ఆఫ్ ది సిటీ'' అని మనం గనుక పెట్టుకున్నట్లయితే మధ్యలో వున్న

కల్టివేషన్‌ను ప్రొహిబిట్ చేయవచ్చు. ఎవరు కాదనడానికి వీలులేదు. కాబట్టి మంత్రి గారు ఆలోచించి ఇక్కడ విత్ యిన్ ది రెసిడెన్షియల్ లిమిట్స్ ఆఫ్ ది సిటీ అని పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇక్కడ ప్రొవిజోలో కాంపెన్‌జేషన్ ఎవరయితే 5 సంవత్సరాలుగా కల్టివేషన్ చేసుకుంటూ వుంటారో వాళ్ళను ప్రొహిబిట్ చేసినట్లయితే వాళ్ళకు వచ్చిన నష్టాన్ని మనం భర్తీ చేయవచ్చని పెట్టారు. కొంత మంది బలవంతులు ఈ లిమిట్స్‌లో ఎప్పుడో ఆక్యుపై చేసుకుని దబాయించి అనాధ రైజ్డ్‌గా కల్టివేషన్ చేసుకుంటున్నారు. ఇప్పుడు మనం ఇది ప్రొహిబిట్ చేస్తే నేను 5 సంవత్సరాలనుంచి కల్టివేషన్ చేస్తున్నాను కాబట్టి నాకుకూడా కాంపెన్‌జేషన్ యివ్వాలనే ప్రమాదం వస్తుంది. కాబట్టి నా సూచన we might insert the word 'legally after the expression "Provided that when such cultivation or irrigation has been" అందుకని యాక్ట్ చేసినట్లయితే ఇలా ఇల్లీగల్‌గా కల్టివేషన్ చేసినవాళ్ళు దీనిని ఆసరాగా తీసుకుని కాంపెన్‌జేషన్ క్లైమ్ చేయకుండా అవుతుంది. అది ఏమన్నా యాడ్ చేయవచ్చేమో మంత్రిగారు ఆలోచించాలి. ఇది విజయవాడకు, విశాఖపట్టణానికి వర్తిస్తుందని మంత్రిగారు మనవి చేశారు. విజయవాడకు, విశాఖపట్టణానికి వేరే మునిసిపాలిటీలు అంటే కార్పొరేషన్ యాక్టేకాని వాళ్ళకు సెపరేట్‌గా ఉన్నది. ఇకపోతే సెక్షన్స్ మార్చకుండా వుంటే 504 అనేది వర్తించవచ్చు. లేదనేటట్లయితే ఆ కార్పొరేషన్‌కు వర్తించే యాక్ట్‌లో ఈ సెక్షన్ ప్రొవిజో నంబరు కానీ మారేటట్లయితే దానిని సెపరేట్‌గా మనం అమెండ్ చేసుకోవాలి కానీ ఈ 504-ఎ వాళ్ళకు వర్తిస్తుందని చెప్పడం మంచిది కాదు. ఆ అమెండ్‌మెంట్ చేసుకోవచ్చు. అదేకాకుండా వాళ్ళకు సపరేట్‌గా వుండేటట్లు అయితే దానికి సెపరేట్ అమెండ్‌మెంట్ చేసుకోవాలి తప్ప ఇక్కడ అమెండ్ చేసేది వాళ్ళకు వర్తిస్తుందనేది చట్టబద్ధంగా కరెక్ట్ కాదని మనవి చేస్తున్నాను. తరువాత కొన్ని, కొన్ని చోట్ల ఈ సెస్ పూల్ ఆఫ్ ఫిల్ది వాటర్ వస్తున్నది. కల్టివేషన్ వుండదు. అది కొల్యూషన్ క్రింద వస్తుందని రెకమెండ్ చేస్తున్నారు. కొల్యూషన్ బోర్డువాళ్ళకు రిఫర్ చేస్తే వాళ్ళు ఇది కెమికల్ వాటర్ కాబట్టి దీని క్రిందకు రాదని వాళ్ళు కొట్టివేస్తున్నారు. అయితే ఇది పబ్లిక్ హెల్తు యాక్టు క్రింద తీసుకురావచ్చు. అది చేయడం లేదు. ఎందుచేతనంటే ఇట్ ఈజ్ ఓన్లీ సెస్ పూల్ ఆఫ్ ఫిల్ది వాటర్. అది కూడా ఇందులో వర్తించే విధంగా చేయాలి. కాబట్టి ఈ చట్టాన్ని ఈ రెండుమాటలు యాడ్ చేసి, తరువాత ఈన్యూమరాజీ సెక్షన్ విజయవాడ, విశాఖపట్టణాలలో వర్తించడంలో

లీగల్ డిఫికల్టీస్ వస్తున్నవేమో ఎక్స్‌ప్లెయిన్‌చేసి, అవసరం అయితే దీనిని అమెండ్ చేసుకునే పద్ధతి వుందేమో సూచించవలసిందని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— అధ్యక్షా, ఈ బిల్లును మనస్ఫూర్తిగా నేను సమర్థిస్తూ వున్నాను. చాలా సంవత్సరాలుగా అసెంబ్లీఫ్లోరులో యింతకు ముందు వున్న ప్రభుత్వాలు ఈ ప్రభుత్వంకూడా హామీలు ఇచ్చి అవి కార్యరూపం ధరించని పరిస్థితులు వుంటే, ఇప్పుడు శ్రీ రామకృష్ణుడుగారు గత అసెంబ్లీ సమావేశం సందర్భంలో తాము ఇచ్చిన హామీని పురస్కరించుకొని ఈ బిల్లును ఈనాడు ప్రవేశ పెట్టడంవల్ల ఇది సార్థకం కాబోతున్నది. (వెనుకటి ఎష్యూరెన్సు కమిటీవారు కూడా దీన్నిగురించి చర్చించి గవర్నమెంటు దృష్టికి తేవడం జరిగింది.) ఈ విజయవాడ, విశాఖపట్టణం మునిసిపల్ కార్పొరేషన్సుకు కూడా వర్తింపజేస్తూ దాంట్లో ఒక అంశం పొందుపరచిన సంగతి నాతోటి శాసన సభ్యులు వెంకటరత్నంగారు మాట్లాడుతూ పాయింట్ అవుట్ చేసిన విషయం మాత్రం చాలా సందర్భోచితంగా వుంది. ఇది చట్ట సమ్మతం కాని పరిస్థితి ఏర్పడితే చివరకు మనం ఈరోజు తీసుకువచ్చే ఎనాక్టుమెంటు చెల్లకపోవచ్చు. అటువంటి పరిస్థితి దాపురించకుండా అవసరమైతే మరోసారి పునఃపరిశీలన చేసి తత్సంబంధమైన మార్పులు ప్రవేశపెట్టవలసిందిగా నేను కోరుతున్నాను. ఈ పెట్ కల్టివేషన్ ట్విన్ సిటీస్ లిమిట్స్‌లో పరిమితం చేయడంవల్ల నష్టం ఏమీలేదు. కేవలం రెసిడెన్షియల్ లిమిట్స్‌కు మాత్రమే దాన్ని పరిమితం చేయాలని చెప్పడం సబబుకూడా కాదు. దోమలవాడిని తట్టుకోవాలన్నా, దాన్ని శాశ్వతంగా నిర్మూలన చేయాలన్నా ట్విన్‌సిటీస్‌లో ఈ అర్బన్ అగ్లోమెరేషన్‌లోనే కలుషిత వాతావరణం సృష్టిస్తున్న, ఆరోగ్యానికి ప్రమాదం తెస్తున్న దోమలను పెరగకుండా. సంతతి వృద్ధి చెందకుండా కాపాడటానికి పెట్‌కల్టివేషన్‌ను అవసరమైనచోట నిషేధించవలసిన అవసరం వుంది. హెల్తు డిపార్టుమెంటువారి సలహా ప్రకారం యిలా చేయడం తప్పు కాదని నేను భావిస్తున్నాను. ఈ బిల్లును ప్రవేశ పెట్టినందుకు మంత్రిగారిని నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

శ్రీ బి. సమ్మయ్య :— అధ్యక్షా, ఈ యాక్టును హైదరాబాదు నగరానికే కాకుండా అటు విజయవాడ, ఇటు విశాఖపట్టణంకు కూడా వర్తింపజేయడం చాలా సంతోషం. కాని పెట్ ల్యాండ్స్‌ను కాకుండా సీటిపారుదలను రెగ్యులరైజ్‌జేసే విధానం ఈ యాక్టుద్వారా ముఖ్యంగా ఈ అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీస్ వచ్చాక

ఈ సిటీ ఏరియాను కొంతదూరం పెంచిన సందర్భాలు వున్నాయి. దానివల్ల ఈ మునిసిపల్ లిమిట్సులో, కార్పొరేషన్ లిమిట్సులో చాలా ఎగ్రికల్చరల్ ల్యాండ్సు పోయే అవకాశం వుంది. ఇలా ఎక్స్‌టెన్షన్ అవుతూ వుంటే ఎగ్రికల్చరల్ ల్యాండ్ మీద ఆధారపడేవారు కొంత నష్టపోయే అవకాశం వుంది. అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ ఫిక్సుచేసిన లిమిటేషన్సు, బౌండరీస్‌లోను ప్రస్తుతం ఈ పాపులేషన్ ఎంత వరకు ఫర్దర్ డవలప్ అవుతుందనేది లేకుండా, కంప్లీటుగా వెట్ ల్యాండ్సును నిషేధించడంవల్ల కొంత ఇబ్బంది కలిగే అవకాశం వుంది కాబట్టి, ఐదు సంవత్సరాలు వరుసగా కల్టివేట్ చేయాలనే నిబంధన ఒకటి వుంది కాబట్టి, నేను చెప్పేది ఏమంటే ఐదు సంవత్సరాలు వరుసగా కొందరు కల్టివేట్ చేయవచ్చు. కొందరు చేయక పోవచ్చు, అలా కాకుండా గత రెండు సంవత్సరాలుగా కల్టివేట్ చేసినప్పుడు కూడా వారు పేదవారైతే, చిన్నకారు రైతులైతే కాంపెన్‌జేషన్ యివ్వడానికి యాక్టులోపల చాలా వుదారంగా ప్రభుత్వం వ్యవహరించి కన్‌సిడర్ చేయవలసి వుంటుంది. అంతే కాకుండా యీ దోమలబెడద నివారణకు కేవలం వెట్ ల్యాండ్సును రిస్ట్రిక్టు చేసినంత మాత్రాన సరిపోదు. దానికి సంబంధించిన డ్రైనేజి పథకం కూడా సైమల్టేనియస్‌గా అమలుచేస్తేనే మీరు ఏ ఆలోచనతో ఈ అక్టు తీసుకువచ్చారో దాని పర్పస్ సర్వ్ కావడానికి అవకాశం వుంది. మీరు ఈ రాష్ట్ర ప్రభుత్వ పోలీస్ కమీషనర్‌ను హైదరాబాదులో కాకుండా విజయవాడకు కూడా ఎక్స్‌టెండ్ చేశారు. మునిసిపల్ అక్టు ఇంకో అడుగు ముందుకు వేసినందుకు సంతోషమే, దీన్ని వంతులవారీగా అన్ని జిల్లాలకు వర్తింపజేస్తే మంచిది. పాపులేషన్ పెరుగుతున్న మునిసిపాలిటీలకు దీన్ని వర్తింపజేస్తే మంచిదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. జంగారెడ్డి (శ్యామ్‌పేట) :— అధ్యక్షా, మంత్రిగారు జనాల్ని మలేరియా బారినుండి తప్పించడానికి ఈ చట్టం తెచ్చామన్నారు. వున్న రోగాలుపోయి కొత్తరోగాలు వచ్చే ప్రమాదం లేకపోలేదు. వ్యవసాయ భూములను అర్బన్ సీలింగ్ యాక్టు క్రింద మినహాయింపుతో దున్నుకుంటున్నారు. మీరు వ్యవసాయ భూములను దున్నుకోవడానికి వీలులేదన్నప్పుడు వారు అర్బన్ సీలింగు యాక్టు క్రిందకు వస్తున్నారు. మీరు ఆలోచిస్తే ఐదుకుంటలు, పది కుంటలు అంటే వెయ్యి యార్డులు ఐదు వేల యార్డులు వుంటే అందులో గడ్డి పెంచుకొని సంవత్సరానికి పన్నెండు వేలో యిరవై వేలో భుక్తికి మెయిను సంపాదించుకొని జీవనోపాధి చేసుకుంటున్నారు. మీరు ఈ నిషేధం తెచ్చి వాడికి కనీసం అమ్ముకోవడానికి అవకాశం కూడా యివ్వడం

లేదు. ఒక్క గజం రెండు వేలు పలికేదగ్గర మీరు ఎకరానికి రెండు వేలు కూడా కాంపేనేజేషన్ యివ్వరు. నలుగురికి భోజనం పెట్టేటప్పుడు యిద్దరికి భోజనం లేకున్నా ఫరవాలేదనే పద్ధతిలో వ్యవహరిస్తే ఎట్లా? పోచంపాడు కెనాల్ వలన చాలా మందికి లాభం కలిగితే కలగవచ్చు, కాని ఆ కాల్వ క్రింద భూములను కోల్పోయే వారి సంగతి ఏమిటి? ల్యాండు ఎక్విజిషన్ క్రింద పది ఎకరాల నేల పోతే కనీసం బైట అయిదు ఎకరాల భూమి అయినా యివ్వవద్దా? పోచంపాడు కెనాల్ క్రింద నా యిల్లు మునిగిపోతే నా యింటికి సరిపోయేంత జాగా వరంగల్ పట్టణంలో నాకు లభించకపోతే ల్యాండు ఎక్విజిషన్ యాక్టు ఎవరికోసం? అదే విధంగా విజయవాడ విశాఖపట్టణం మొదలయిన చోట్ల మునిసిపల్ లిమిట్స్‌లో వుంటే మీరు ఎగ్రికల్చరల్ ల్యాండును నిషేధించండి. అలా నిషేధించినప్పుడు వాటికి కనీసం అర్బన్ సీలింగు నుంచి ఎగ్జమ్షన్ యిచ్చి వారికి అమ్ముకోవడానికి అవకాశం కల్పించండి. వారు కనీసం హౌస్ సైట్స్ క్రింద అమ్ముకుంటారు. అర్బన్ సీలింగు యాక్టు క్రింద హైదరాబాద్, వరంగల్ లాంటి చోట్ల వెయ్యి యార్డుల కంటే ఎక్కువ వుండకూడదు. నేను అనేది ఏమంటే మీరు డబ్బు యివ్వవద్దు. సిటీ లిమిట్స్‌లోవున్న ఎగ్రికల్చరల్ ల్యాండుకు మీరు అర్బన్ సీలింగు యాక్టు క్రింద ఎగ్జమ్షన్ యివ్వండి. ఈ అర్బన్ సీలింగ్ యాక్టు క్రింద అథారిటీస్ యిచ్చేది గజానికి మాగ్జిమమ్ పదిహేను రూపాయలు. ప్రస్తుతం పదిహేను రూపాయలకు కనీసం యించ్ జాగాకూడా రాదు. ఉదాహరణకు వుప్పల్ దగ్గర గజం వంద రూపాయలకు పైన అమ్ముతుంటే అర్బన్ సీలింగు యాక్టు ప్రకారం మీరు గజానికి హైదరాబాదులో యాబిడ్ సెంటర్‌లో అయితే పదిహేను రూపాయలు అవుట్‌స్కర్ట్సులో అయితే పది రూపాయలు యిస్తారు. అంతే కాకుండా అర్బన్ సీలింగు యాక్టు క్రింద వెకెంటు ల్యాండు ఎంతవుందీ డిక్లేర్ చేయవలసి వుంటుంది. దీనివలన ఏకరం పోగొట్టుకున్నవారికి రు. 4000/లు యిస్తే భుక్తికాదు. వాటిగురించి ఆలోచించేటప్పుడు డబ్బు ఎక్కువ యిచ్చి ల్యాండు అక్వయిర్ చేయలేరు. సిటీ లిమిట్స్‌లో వున్న అగ్రికల్చర్ ల్యాండుకి అర్బన్ ల్యాండు సీలింగు అక్టు క్రింద ఎగ్జమ్షన్ యిస్తే వారు ఆ భూములను అమ్ముకొంటారు. వ్యవసాయం చేసుకొనడానికి వీలులేదు, అమ్ముకొనడానికి వీలులేదు అంటే ప్రభుత్వం వారిని దోచుకొనడం తప్ప యింకేమీ కాదు. ప్రభుత్వం చేసేపని మంచిది కావచ్చు. అయినా అర్బన్‌ల్యాండు సీలింగు అక్టు క్రింద మినహాయించి వారు అమ్ముకొనే దానికి అవకాశం యివ్వండి. ఉపాధి కల్పించకుండా భూమి లాక్కొంటే అరాచకానికి దారితీస్తుంది.

శ్రీ డి. సాంబశివరావు చౌదరి (బోధన్) :— మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్‌లో వెట్ కల్టివేషన్ పైన బ్యాన్ పెడుతూ మునిసిపల్ శాఖ మంత్రిగారు ప్రవేశ పెట్టిన బిల్లు హర్షించదగినదే. ఆరోగ్య రీత్యాకూడ చాలా అవసరం. వెట్ కల్టివేషన్ బ్యాన్ చేసినందు వలన ఈ ప్రాంతంలో ఉష్ణం పెరిగే అవకాశం వుంది. వెట్ కల్టివేషన్‌ని బ్యాన్ చేస్తూ వేరే గార్డెన్స్ యూకలిప్టస్, నరుగుడు చెట్లు పెంచుకోవడానికి ఆ రైతులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తే వారికి ఉపాధిపోదు. సిటీ లిమిట్స్‌లో అన్ ఆథరైజ్‌డ్ కల్టివేషను వుంది. అవి దోమల బ్రీడింగు స్థలాలు. వెట్‌కల్టివేషను బ్యానుచేస్తూ ఆ ల్యాండ్స్‌లో తోటలు పెంచితే ఆరోగ్యానికి బాగుంటుంది. వాతావరణములో వున్న ఉష్ణమును తగ్గించడానికి వీలు వుంటుంది. వెట్ కల్టివేషన్‌ను బ్యాను చేస్తూ వారి జీవనోపాధికి యిబ్బంది లేకుండా వుండేట్లు కార్యక్రమాలను చేక్ అప్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) :— అధ్యక్షా, మునిసిపల్ శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును హృదయపూర్వకముగా సమర్థిస్తున్నాను. టెక్నికల్‌గా వుండే కొన్ని లోపాలను వివరించవలసిందిగా కోరుతున్నాను. పంట అన్నారు. అంటే వెట్ కల్టివేషనా ? డ్రై కల్టివేషనా ? ఫ్రూట్ గార్డెన్స్ వున్నాయి. అది కూడ పంట క్రిందకు వస్తుంది. వెట్ కల్టివేషన్ అంటే మూసీనది పరీవాహక ప్రాంతాన్ని కన్సిడరేషన్‌లోకి తీసుకొని మాట్లాడినట్లు కన్పిస్తున్నది. హైదరాబాదు నగరం 20, 30 కిలోమీటర్ల విస్తీర్ణముతో వుంది. చాలచోట్ల గార్డెన్స్ వేశారు. అక్కడ కూడా నీరు పారుతుంది. ల్యాండ్ అక్విజిషన్ అక్టు క్రింద ఫ్రూట్ గార్డెన్స్‌నిఅక్వైయిర్ చేసుకొనడానికి వీలులేదు. ఈ బిల్లు క్రింద ఎట్లా అక్వయిర్ చేస్తారు ? ఎట్లా కాంపెన్సేషన్ ఇస్తారు ? కాంపెన్సేషన్ 5 సంవత్సరాలలో అన్నారు. మూసీ నది క్రింద ఎక్కడ చూచినా అన్ ఆథరైజ్డు కల్టివేషన్. మట్టి పేరుకుపోయినచోట కల్టివేషన్ చేసుకుంటారు. దానికి సర్వేనంబరు వుండదు నీరు పారే భూమి రెవిన్యూరికార్డ్సు చూస్తేగాని సర్వేనంబరు వుందో లేదో తెలియదు. అక్కడ కాంపెన్సేషన్ యివ్వడానికి వీలు వుండదు. మురికినీరు వుండే చోట అక్కడ నీరు లేకుండా చేయడానికి చర్యలు తీసుకోవాలి. చాదర్‌ఘాట్ బ్రిడ్జి క్రింద ఆనకట్టు కట్టారు. అక్కడ ఆనకట్ట కట్టి కెనాల్ తీసుకొని ఊరు బయట పంటలకు నీరు యిస్తున్నారు. ఆ ఆనకట్ట కట్టినపుడు సిటీ పెరగకపోయి వుండవచ్చు. ఇప్పుడు సిటీ బాగా పెరుగుతున్నది. ఆ ఆనకట్టను తీసివేయాలి. ఆ మురుగునీరు నయా

ఫూల్‌వరకు వుంటుంది. ఆనకట్ట వుండడంవల్ల మురుగు ప్రవహించే అవకాశం లేకుండా వుంది. ఇక్కడున్న ఫ్రూట్ గార్డెన్స్ అన్నింటికి కాంపెన్సేషన్ ఇవ్వాలంటే ఎక్కువ డబ్బు అవుతుంది. దాని ప్రకారం ఎంత ఇవ్వగలుగుతారు ? ఈ విషయం మంత్రిగారు స్పష్టము చేయాలని కోరుతున్నాను.

శ్రీ పై. రామకృష్ణుడు :— అధ్యక్షా, ఈ బిల్లును అందరు సభ్యులు ఆమోదించినందుకు నా ధన్యవాదాలు. కల్టివేషను అంటే అర్థము ఏమిటని శ్రీ చంద్రశేఖర్‌గారు అడిగారు. కల్టివేషన్ అంటే వెట్ ఆర్ డ్రై కల్టివేషన్. దానిలో సమస్య లేదు. వెట్ కల్టివేషన్ అల్ డ్రై కల్టివేషన్ అని కల్టివేషన్ డెఫినిషన్‌లో అక్విజిషన్ గురించి రెయిజ్‌చేశారు. ఇప్పుడు ఈ ఆక్టుక్రింద అక్విజిషన్ ప్రోబ్లం లేదు. వెట్ కల్టివేషన్‌ని బ్యాన్‌చేసేటప్పుడు ల్యాండుని అక్వైయిర్ చేయవలసిన అవసరం లేదు. కాబట్టి దీనిలో అక్విజిషన్ అఫ్ ల్యాండు ఎరైజ్ కాదు. చాలామంది కార్పొరేషన్ లిమిట్సుగురించి రెయిజ్ చేశారు. హైదరాబాదు మునిసిపల్ కార్పొ

12-30 P.M. రేషన్ ఆక్టును అమెండు చేస్తున్నాం. ఆ ఆక్టులో లిమిట్సు స్పెసిఫై చేసి వుంది. దానికే అప్లయి అవుతుంది. అర్బన్ ల్యాండు ఆక్టుప్రకారం దీనికి కాంపెన్సేషను ఇచ్చేబదులు వేరే హౌస్‌సైట్సు క్రింద ఆ ల్యాండ్సుని అమ్ముకోవడానికి అనుమతి యివ్వాలని శ్రీ జంగారెడ్డిగారన్నారు. దీనిలో 504-ఎ లో రెగ్యులేట్ అర్ ప్రొహిబిట్ ది కల్టివేషన్ అని ప్రొవిజన్ పెట్టడం జరిగింది. అన్‌శానిటరి కండిషన్స్ లేకుండా వుండేవిధంగా రెగ్యులేటుచేసే ప్రొవిజన్ పెట్టడం జరిగింది. కాబట్టి ఆటువంటి భయము అక్కర్లేదు. పూర్తిగా వెట్ కల్టివేషన్‌ని ప్రొహిబిటు చేస్తున్నాం. డ్రై కల్టివేషన్ చేసుకొనే అభిప్రాయం వుంటే ఆ డ్రై కల్టివేషను పబ్లిక్‌హెల్తుకి ఇంజూరియస్‌గా లేకుండా దానిని రెగ్యులేటు చేయడానికి ప్రొవిజను పెట్టడంజరిగింది. అందుచేత అర్బన్ ల్యాండు సీలింగుక్రింద ఎగ్జెంప్షన్ ఇచ్చే సమస్య లేదు. నష్టపరిహారం ఇంత యివ్వాలని యాక్టులోలేదు. రూల్సు ఫ్రేంచేసేటపుడు రీజనబుల్ నష్టపరిహారం పేచేయడం జరుగుతుందని, పేద ప్రజానీకానికి అన్యాయం జరుగకుండా చూస్తామనీ మనవి చేస్తున్నాను. లీగల్‌గా కల్టివేటుచేస్తున్న భూములకే నష్టపరిహారం ఇవ్వాలని సమ్మయ్యగారు చెప్పారు. అనాథరైజ్డుగా కల్టివేటు చేస్తున్నవారికి ఇవ్వడం జరుగదని, ప్రయివేటు భూములకు, ప్రభుత్వ భూములు లీజుకు తీసుకుని సాగుచేస్తున్న వారికి నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ర్యాంప్ గురించి ఎందుకు ఆలస్యం అయిందో తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా స్పెషల్ అఫీసర్‌కు ఆదేలు ఇస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. జంగారెడ్డి :— డ్రై, వెట్ కల్టివేషన్‌లలో పచ్చగడ్డి దేనిక్రింద కు వస్తుంది ?

శ్రీ వై. రామకృష్ణుడు :— ఇన్‌జూరియస్ టు పబ్లిక్ ఏది వుంటుందో అది వస్తుంది. గడ్డివల్ల దోమలు ఎక్కువగా వస్తాయి. యాక్టులో ప్రొహిబిటు ఆర్ రెగ్యులేట్ అని క్లియర్‌గా వుంది.

శ్రీ సిహెచ్. జంగారెడ్డి :— హెల్తు ఇన్‌స్పెక్టరుకు పదిరూపాయలిస్తే ఆరోగ్యం అని సర్టిఫికెట్టు ఇస్తాడు. ఇవ్వకపోతే, సర్టిఫికెట్టు యివ్వడు. సిటీలో అర ఎకరం వుంటే అందులో గ్రౌండునట్ పండించడుకదా. ఒక్క పూలమొక్కలు తప్ప ఏ మొక్కవేసినా దోమలు వస్తాయి.

శ్రీ వై. రామకృష్ణుడు :— నాకు తెలిసినంతవరకూ గడ్డి కల్టివేషన్‌క్రిందకు రాదు, ఇన్‌జూరియస్ టు పబ్లికుహెల్తు అన్నప్పుడే ప్రొహిబిటు చేస్తారు. మునిసిపల్ కార్పొరేషన్ లిమిట్సులో 25 లక్షల జనాభావుంది. దోమలబాధ ఎక్కువగావుంటున్నది కనుక ఒక స్టెప్‌గా యిది తీసుకరావడం జరిగింది. పబ్లిక్ యింటరెస్టుకోసమే ఈ ఎమెండుమెంటు తీసుకరావడం జరిగినది.

శ్రీ సిహెచ్. జంగారెడ్డి :— గడ్డి అంటే పార్కులలో పెంచేగడ్డి కాదండీ. హాయిగా కూర్చునేందుకు లాన్సులో పెంచే గడ్డిగురించి కాదు నేను చెప్పేది. పశువుల మేతకు పెంచేగడ్డి గురించి నేను చెబుతున్నాను. గడ్డి పెంపకం కూడా వ్యవసాయం క్రిందకే వస్తుంది.

SRI P. RAMACHANDRA REDDI :— Definition of agriculture includes pasture land growing grass also. I don't know whether the definition of the Corporation tallies with it

SRI Y. RAMAKRISHNUDU :— The basic idea of bringing this is that we want to ban it in the municipal limits.

(Mr. Speaker in the Chair)

జంగారెడ్డిగారు యాక్టును సరిగా చదివివుండరు. అక్కడవుండే కండిషన్సుబట్టి రెగ్యులరైజ్ చేయడం, ప్రొహిబిటుచేయడం జరుగుతుంది. యిన్‌జూరియస్ టు పబ్లికు హెల్తు అయితే ప్రొహిబిటు చేస్తారు. ఇందువల్ల ఎవరికీ అన్యాయం జరగదు.

శ్రీ సి హెచ్. జంగారెడ్డి :— ఎగ్రికల్చరల్ ల్యాండ్‌గా డిక్లేర్‌చేసి కల్టివేషన్ ప్రొహిబిట్ చేసినప్పుడు అర్బన్ సీలింగ్ క్రింద ఎగ్జెమ్షన్ ఇవ్వండి. అమ్ముకోడానికి అధికారం ఇవ్వండి.

శ్రీ వై. రామకృష్ణుడు :— సభ్యుల సలహాను రెవిన్యూ వారికి తెల్పుతాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :— గడ్డి వెట్ కల్టివేషన్‌తో సమానం. జంగారెడ్డి చెప్పినదానిలో వేలిడ్ పాయింట్ వుంది. అర్బన్ సీలింగ్ యాక్టు నుండి మినహాయింపు ఇస్తే వారు అమ్ముకుని డబ్బు చేసుకుంటారు. కనుక అది చేయడం మంచిది. రిమోడలింగ్ విషయంలో నేను చెప్పిన దానికి సమాధానం రాలేదు. అంబర్‌పేటలో రెండవ కేటగిరి క్రింద ఉన్నదానిని కోటి 25 లక్షల దానిని 6 కోట్లకు పెంచి పీస్ మీల్‌గా చేయబోతున్నారు. అలా చేయడంవల్ల లాభం లేదు. కంట్రాక్టరును బాగు చేయకండి. ఆ వర్క్‌ను నడవనివ్వకుండా స్టే ఇవ్వండి. ప్రి క్వాలిఫైడ్ టెండర్ సిస్టమ్ గురించి పునరాలోచించండి.

శ్రీ వై. రామకృష్ణుడు :— స్టే గురించి గౌరవ సభ్యులు చెప్పింది పిటిషను గాని కంప్లైంటుగాని అందజేస్తే దాని గురించి తగిన చర్య తీసుకుంటాను. అర్బన్ ల్యాండు సీలింగు గురించి వారు యిచ్చిన సలహాను తప్పకుండా రెవిన్యూ డిపార్టు మెంటుకు పాసాన్ చేస్తానని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER :— The question is :

"That the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1983 be taken into consideration."

(pause)

The Motion was adopted.

SRI Y. RAMAKRISHNUDU :— Sir, I beg to move.

"In Clauae I, for '1983'—substitute '1984'..

MR. SPEAKER :— Amendment Moved.

SRI Y. RAMAKRISHNUDU :— Sir, I beg to move :

"in the Enacting Formula, for the words, "Thirty-fourth' substitute the words "Thirty-fifth".

MR SPEAKER :— Amendment Moved.

Clause 2

MR. SPEAKER :— The Question is :

"That clauses 2 do stand part of the Bill."

(pause)

The Motion was adopted and Clause 2 was added to the Bill.

CLAUSE 1

MR. SPEAKER :— There is one official amendment. The Question is :

"In Clause 1 for "1983" substitute "1984".

The amendment was carried.

MR. SPEAKER :— The Question is :

"That Clause I as amended do stand part of the Bill."

The Motion was adopted and Clause 1 as amended was added to the Bill.

ENACTING FORMULA

MR. SPEAKER :— There is one official amendment The question is :

"In the Enacting Formula, for the words "Thirty Fourth" substitute the words "Thirty-Fifth".

The amendment carried.

MR. SPEAKER :— The question is :

"That the Enacting formula, as amended do stand part of the Bill."

(pause)

The Motion was adopted and the enacting formula as amended was added to the Bill.

LONG TITLE

MR. SPEAKER :— The question is :

"That long title do stand part of the Bill"

The Motion was adopted and the Long Title was added to the Bill.

SRI Y. RAMAKRISHNUDU :— Sir I beg to move

"That the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1983 be passed."

MR. SPEAKER :— Motion moved. The question is :

"That the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1983 be passed."

The motion was adopted and the Bill was passed.

THE CODE OF CRIMINAL PROCEDURE (ANDHRA PRADESH AMENDMENT) BILL, 1984 (L. A. Bill No. 24 of 1984)

SRI Y. RAMAKRISHNUDU :— Sir, I beg to move :

That the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 1984 be taken into consideration."

MR. SPEAKER .— Motion moved

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లు రాజ్యాంగ చట్టం ప్రసాదిచించినటువంటి ప్రాథమిక హక్కులకు పూర్తిగా వ్యతిరేకమైనటువంటి బిల్లు. మనందరికి తెలుసు. జ్యుడిషియరీ, ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచరు, యీ మూడు వాటి వాటి పరిధులో స్వతంత్రంగా వ్యవహరించవలసి వుంటుంది. అది ప్రజాస్వామ్యంయొక్క పరిరక్షణకు అవసరం. ముఖ్యంగా యిక్కడ జ్యుడిషియర్‌కి ఎగ్జిక్యూటివ్‌కు అందులో పోలీసు డిపార్టుమెంటుకు సంబం

ధించిన సమస్య వస్తున్నది. ఇదివరకు వున్నటువంటి చట్టాలకే అనేక పరిమితులు విధించబడినాయి. నేరాలు ఆపడం అవసరమే, నేర ప్రవృత్తిని అరికట్టడం చాలా అవసరమే. కొన్ని కొన్ని సందర్భాలలో పోలీసు డిపార్టుమెంటువారి అభీష్టానికి భిన్నంగా కోర్టులు బెయిల్ ఇవ్వడంవల్ల వారు చికాకుపడుతున్న మాట వాస్తవమే. ఇప్పుడు దీనివలన ఎక్కడ నుండి ఎక్కడకు పోతున్నారు ? పబ్లిక్ ప్రాసిక్యూటరును అడగకుండా సెషను కోర్టుగాని హైకోర్టుగాని హత్యానేరాలలో 302, 307, 376, 395 సెక్షన్స్ క్రింద శిక్షించబడిన లేక శిక్షింపబడవలసి వున్న వాటికి బెయిల్ ఇవ్వాలంటే వారిని అడగకుండా యివ్వకూడదని తీసుకువస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే పోలీసు డిపార్టుమెంటు ఏది ఒప్పుకుంటే అది మాత్రమే హైకోర్టు చేయాలి. అంతే గాని జ్యుడిషియరీ స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవడం వుండకూడదన్నమాట. అదేగనుక అయితే యింకా వేరే చెప్పవలసిన పనిలేదు. ఈనాడు జ్యుడిషియరీకి వున్నటువంటి అధికారాలే చాలా తక్కువ, ఎగ్జిక్యూటివ్ వాటి అన్నింటిని కాజేస్తున్నది. అనేక సవరణలద్వారా వారి అధికారాలను తీసుకోవడం జరిగింది. ఈ సందర్భములో బిల్లులో లేకపోయినా, యీ అంశానికి సంబంధించి చెప్పాలి. పరిపాలన యొక్క తీరుతెన్నులు చూస్తున్నప్పుడు పోలీసు డిపార్టుమెంటును కేవలం భూస్వాముల, పెట్టుబడిదారీ, దోపిడీవర్గాలవారి ప్రయోజనాలను కాపాడడానికి వారి అంగరక్షకులుగా తయారుచేసి వుంచడం జరిగింది. ఆ వర్గ ప్రయోజనాలు రాను రాను ఎంతవరకు పోయాయంటే సంఘ వ్యతిరేక శక్తులనుకూడా పాలకవర్గం తమ అవసరాల నిమిత్తం వుపయోగించుకున్నప్పుడు ఆ పాలకవర్గ పరిరక్షణలో భాగంగా ఆ సంఘ వ్యతిరేక శక్తులను బలపరచి వారికే అనేక అవకాశాలు యివ్వడం జరుగుతున్నది. ఎవరిమీద చర్యలు తీసుకుంటున్నారు ? పాలక వర్గానికి ప్రతికూలురుగా వున్న రాజకీయ పార్టీల మీద. ఆ పరిస్థితులలో కోర్టుకుపోయి లాభం పొందాలంటే అక్కడ కూడా అవకాశం లేకుండా చేసే పద్ధతి మంచిదికాదు. పోలీసు డిపార్టుమెంటు వైఖరిని పూర్తిగా ప్రజలకు అనుకూలంగా వ్యవహరించేటట్లు మార్చవలసిన అవసరం వుందని పదే పదే చెప్పాము. దాని ఓరియంటేషన్‌లో మార్పు రావాలి. ప్రజలకు న్యాయసమ్మతంగా చెందవలసిన హక్కులను వాటికి సంబంధించిన చట్టాలను అమలు జరపడంలో వారి తరపున నిలబడటానికి గ్యారంటీశక్తిగా పోలీసుడిపార్టుమెంటును మార్చినప్పుడు నూటికి 90 నేరాలుతగ్గిపోతాయి. నేరాలలో పెద్ద నేరాలు, చిన్న నేరాలు వున్నవి. ఉదయం ఈ సభలో

పెద్ద నేరం గురించి చెప్పడం జరిగింది. ఉత్తరప్రదేశ్‌నుండి వచ్చిన బందిపోట్లు యిద్దరు పోలీసులను చంపిన సంఘటన. ఇక చిన్న నేరాలు అంటే సామాన్యులు కూడు లేక ఆకలిబాధ భరించలేక కొద్దిపాటి నేరాలు చేసే బాపతు. పోలీసు డిపార్టు మెంటులో కూడ మంచి వారు వున్నారు, కాదనడంలేదు. కాని సాధారణంగా చూచి నప్పుడు చిన్న నేరాలు చేసినవారిని పోలీసువారు పట్టుకొని ఉతకడం మొదలుపడతారు. పెద్ద నేరాలు చేసేవారిని వదలి వేస్తారు. లక్షల రూపాయలు ఎగవేసి పోయినవారిని పట్టుకోరు. దొంగవస్తువులను పట్టుకొన్నా కేసులు లేకుండా వదలిపెడతారు. కాని 5, 10 రూపాయలు పిక్‌పాకెట్ చేసినవానినో, యింట్లో పనిచేసే కుర్రాడు 5, 10 రూపాయలు ఎత్తుకుపోతేనో వాళ్ళను పట్టుకొని వుతుకుతారు. అంతేగాదు, పెద్ద నేరస్తులను కప్పిపుచ్చడానికి బజారులో పోయే అమాయకులను పట్టుకొని లేనిపోని సాక్ష్యం పెట్టి జైళ్ళకు పంపుతారు. వారికి బెయిల్ యిచ్చే దిక్కు కూడా వుండదు. ఒకసారి జైలుకు పోయివస్తే వాడు నేరస్తుడుగా మారిపోతున్నాడు. జైలుకు వెళ్ళి వచ్చిన తరువాత వాడిలో పరివర్తన రావడానికి అనుకూలమైన పద్ధతులు లేవు. పైగా వాడు ఒకసారి జైలుకు వెళ్ళి బయటకు రాగానే, ఒకసారి నీవు జైలుకు పోయినావు గాబట్టి ఎక్కడ ఏ దొంగతనం జరిగినా నీవే చేసి వుంటావని వాడిని పట్టుకొని రావడం చిత్రహింసలకు గురిచేయడం జరుగుతుంది. అయ్యా, నేను చేయలేదు అన్నప్పటికీ లేదు. నీ పేరు మా లిస్టులో వుంది, కె. డి. లిస్టులో వుంది అని అమాయకులను పట్టు కొని పోవడం కేసులను బనాయించడం జైలునుండి బయటకు వచ్చి ఏదైనా వృత్తి చేసుకొని బ్రతుకుదామనుకున్నా వాడికి అవకాశం యివ్వకుండా ఎక్కడ ఏ నేరం జరి గినా వాడిని పట్టుకొని చితకబాది దొంగకేసులు పెట్టి వ్యవహారం చేస్తున్నది. పోలీసు డిపార్టుమెంటు. ఈ పద్ధతిలో నడుస్తున్నప్పుడు శిక్షించడానికి లేక శిక్ష తగ్గించడానికి లేక తాత్కాలికంగా నిలుపుదల చేయడానికి కోర్టులకు వున్న అధికారాన్ని పురస్క రించుకొని అవి బెయిల్ యివ్వాలనుకున్నప్పుడు ఆ యిచ్చేముందు పబ్లిక్ ప్రాసిక్యూట రును అడిగి యివ్వాలనే షరతు పెట్టడం అంటే కోర్టులనుకూడా తమ వుపాంగాలుగా దిగజార్చడం తప్ప మరొకటికాదు. ఇది దుర్మార్గమైనటువంటి బ్లాక్ లా, రెకోని యల్ లా, పూర్తిగా పోలీసు రాజ్యములో వుండవలసిన లా, అందుకని దీనిని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ తరపున పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. దీనిని హౌస్ త్రోసివేయాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

SRI P RAMACHANDRA REDDY (Sangareddy) :— Sir, As far as this amendment is cocerned, you are also aware as a Lawyer all the procedures of the court, I do not think any Sessions Judge or any High Court Judge without serving a notice will grant any Bill. Invariably I can say in 100 percent cases that unless notification is given to the P Ps. and heard both the sides, this kind of offences, definitely, nobody passes the order. Now, because there is no provision of Law they have brought this amendment. I personally feel that this was unnecessary to introduce. Instead of that, we can leave it to the Court and in practice when they are following the procedure as to what purpose this Law is intended for and as such there is no need of it. Secondly by adding this clause, we are neither taking away the powers of the Court nor giving any additional powers. When many States have not implemented, this being a Central Act, there is no necessity to Andhra Pradesh to rush for this amendment when we are not at all affected and by realising that the Courts in rare cases do so, without notice .. But in some cases, inspite of the repeated adjournments taken by the Public Prosecutors, non-co-ordination and non-cooperation and due to communication gap between the P. Ps and the Police Station, Officers or the Police Department who are more responsible for allowing these petitions, without hearing the facts from either side. Invariably, the P. Ps will report the Courts and take time once or twice for calling for the records and for waiting for them Then, for the third time, the Court will be in an embrrassing situation to grant time and there will be no option left to them - except in granting the petition.

If they canrectify the Departmental mistakes and the communication gap between the Public Prosecutors or the Police Officers and if the records are made available in time to the P. Ps., - all the factors can be put up before the Courts Instead of rectifying those defects, they have come with this amendment which will not solved because, in practice we are doing this. Therefore this law is quite unnecessary. Any way, the Government has proposed this and by doing this, they are not going to gain anything. If they rectify the communication gap between the person i e' the Advocate/Public

The Code of Criminal Procedure
(Andhra Pradesh Amendment)
Bill, 1984.
(Referred to Select Committee)

Prosecutor and the officers who are investigating the cases and if you expedite the material and matter - that will help them in refusing the Bail in genuine case, where the people who are professional offenders etc., are involved and the grave offences like these are involved By merely bringing this legislation, I respectfully submit to the Hon'ble Minister through you - that the purpose for which they are intending - will not be served.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— అధ్యక్షా, సెక్షన్ 389 క్రింద వచ్చేటటువంటి యీ అమెండుమెంటులో 389 applies for suspension of the sentence. ఇప్పుడు కొంతమంది సభ్యులు యీ బెయిల్స్‌కు అన్నీ కలిపి మాట్లాడడం జరుగుతోంది. ఈ బెయిల్స్, బెయిలబుల్ అఫెన్సెస్ 436 క్రింద, నాన్‌బెయిలబుల్ అఫెన్సెస్ 437 క్రింద ఇస్తారు.

మిస్టర్ స్పీకర్ :— 439 కూడా ఉంది కదా.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— ఇప్పుడది క్రొత్తగా వచ్చింది. తర్వాత ఒక 389 కే అమెండుమెంటు తీసికొని వస్తున్నారు. 389 అంటే ఒకసారి వారికి కన్విక్షన్ పడిన తర్వాత అపీలుకు వెడితే ఆ అపీలు అడ్మిట్ అయ్యే లోపల పీరియడ్‌లో సస్పెన్షన్ యేదైతే కన్విక్ట్ చేస్తారో తర్వాత వారే అపిలేట్ కోర్టు యిస్తారు. ఈ సస్పెన్షన్ వరకే వర్తిస్తుంది. ఇప్పుడు 436, 437, 438, లేక 389 క్రిందకాని యేదైనాసరే కోర్టులో ప్రాక్టీస్ యేమిటంటే ఎ. పి. పి. గారికి నాన్‌బెయిలబుల్ అఫెన్స్ అయితే, ఎ. పి. పి. - గారికి నోటీసు ఇచ్చి యాంటీక్‌గా చేస్తున్నారు. బెయిలబుల్ అఫెన్సెస్‌లో వారికి ఉండే అధికారం యెట్లాగూ ఉంది. మినిస్టరుగారు దానివల్ల సాధించదలుచుకున్న దేమిటో క్లియర్‌గా చెప్పాలి. ఒకవేళ 302, 307, 376 సెక్షన్స్ మర్డర్‌కు అది తమకు తెలిసిన విషయమే. ఈ 307 ను మర్డర్‌కు అని, దీనిని అట్లా చేర్చడంలో ప్రమాదం యేమిటంటే యీనాడు పోలీసువారు నాన్‌బెయిలబుల్ అఫెన్సెస్ చేయడానికి ప్రతిదానికి 323 రెడ్ విత్ 307 అని చెప్పి ఇంకొకటి యాడ్ చేసినారు.. అందులో ఒక పెద్ద ప్రమాదం ఉంది. చెంపమీద కొట్టినా కూడా రెడ్ విత్ 307 అని నాన్‌బెయిలబుల్ అఫెన్సెస్ చేస్తున్నారు. దీనికోసం పోలీసువారు అడ్వాంటేజెస్ తీసుకుంటున్నారు. 376 అంటే అది రేప్ అని, 395 డెకాయి

టీస్‌కు అని, ఇది తమకు తెలిసిన విషయమే. ఈ సెక్షన్స్ క్రింద మాత్రమే సస్పెండ్ చేసేటప్పుడు ప్రాసిక్యూషన్ వారికి కోర్టు నోటీసు యివ్వాలని పెట్టినారు. ఇది యెందుకు పెట్టినారో మనకు తెలియవలసిన అవసరం ఉంది. ఈ 4 సెక్షన్స్ క్రింద వచ్చేటటువంటి అఫెన్సెస్ ఘోర ప్రమాదమయినవని గవర్నమెంటు కూడా అనుకొనేటట్లయితే, యిప్పుడు సెక్షన్ 376 రేప్ క్రింద ఉందనుకుంటే వారిని వదిలి పెట్టడంవల్ల వారు రేప్ చేస్తారనే ప్రమాదం లేదు. అట్లాగే డెకాయిటీస్‌ను వదిలి పెడితే యేమైనా ప్రమాదం వుండవచ్చును. అదే యిన్‌టెన్షన్ కనుక గవర్నమెంటుకు ఉంటే దీనికంటే పెద్దపెద్ద అఫెన్సెస్ ఉన్నాయి. దానికికూడా యిది వర్తింపచేయాలి. ఉదాహరణకు చాప్టర్ 5 అఫెన్సెస్ ఎగెనెస్ట్ ది స్టేట్ ఉంది. కుట్ర కేసు ప్రభుత్వాన్ని పడగొట్టేటటువంటి అఫెన్సెస్ ఉన్నాయి. అటువంటి వారిని వదిలిపెడితే మరీ ప్రమాదం వుంది. ఇప్పుడు యీ రేప్ చేసేవారు డెకాయిటీ చేసేవారు వీరికంటే ప్రమాదకరమైన అఫెండర్స్ ఉన్నారు. వారికి కూడా యిది వర్తింప చేయాలి. ఇందులో ఒక 302, 307 కే వర్తింప చేస్తున్నారు. ఇందులో యిన్‌టెన్షన్స్ కరెక్టుగా రిఫ్లెక్టు కాలేదు. ఇది కనుక మనము చేయదలచుకున్నట్లయితే, యింతకన్నా మంచి అఫెన్సెస్ ఉన్నటువంటివి అయినా చేర్చాలి; లేకపోతే మనము బ్లాంకెట్‌గా కనుక చేయదలచుకుంటె యిక్కడ conviction for nonbailable offences అని యాడ్‌చేసుకుంటే ఒక పర్పస్ సర్వ్ అవుతుంది. అన్నీ నాన్ బెయిలబుల్ అఫెన్సెస్‌కు వర్తిస్తుంది. వాస్తవానికి అది అవసరంలేదు. మన రామ చంద్రారెడ్డిగారు చెప్పినట్లుగా నాన్‌బెయిలబుల్ అఫెన్సెస్ అయితే ఆటోమేటిక్‌గా నోటీసు యిస్తున్నారు. దానివల్ల మనము సాధించగలిగేదేమీలేదు. ఒకవేళ మనం వుంచదల్చుకున్నట్లయితే నాన్‌బెయిలబుల్ అఫెన్సెస్ అన్నిటికి వర్తింప చేసేటట్లు చేయండి. లేదా నాన్‌బెయిలబుల్ నాన్ అఫెన్సెస్ అన్నీ కూడా మా పర్వ్యూ క్రింద రాదని మీరు అనుకుంటే యిందులో యింకాకొన్ని నేను చెప్పినట్లుగా చాప్టర్ 5 క్రింద వచ్చేటటువంటి అఫెన్సెస్ ఎగెనెస్టు ది స్టేట్ అటువంటివి అయినా యాడ్‌చేయాలి. ఇప్పుడు కన్విక్షన్ అయినతర్వాత సస్పెండుచేయడం విషయంలో అది అంత ప్రమాదకరం కాదు. మనం మొదట కోర్టుకు ప్రొడ్యూస్ చేసినప్పుడు బెయిల్ యివ్వడం, యివ్వకపోవడం అనేది అటువుంచి అసలు ఇనిషియల్ స్టేజిలోనే స్ట్రిన్‌జంటుగా చర్య తీసుకోవాలి. ఈ అమెండుమెంటు అక్కడపెడితే 436, 437 వీటిక్రింద పెట్టండి. వీటిక్రింద పెడితే అప్పుడు పర్పస్ సర్వ్ అవుతుంది. ఇందులో యింకొకటి యేమిటంటే ప్రాసిక్యూషనుకు నోటీసు యివ్వాలన్నారు. మనకు కోర్టులో జరుగుతున్న

మిస్చీఫ్ యేమిటంటే ప్రాసిక్యూషనువారు, ఎక్యూజ్డుకు వ్యతిరేకంగా ఉంటే సాధ్యమై నంతవరకు వారిని మంచిచేసుకోవడానికి ప్రయత్నం చేస్తారు. ఆ విధంగా ఉంటే ఎ. పి. పి. కాని పి. పి. కాని అసలు కనబడకుండా తప్పించుకుంటారు. ఆయనకు నోటీసు యివ్వడానికి వీలులేదు కనుక ఆయన నోటీసు అందుకోలేదు. కాబట్టి దీనిని రేపు వేస్తాము, ఎల్లుండి వేస్తామని కోర్టువారు అడ్జర్న్ చేస్తారు. అందువల్ల దీనిని లిమిట్ చేయగలిగివుండాలి. అంటే— an attempt should be made to give notice to the Public Prosecutor and if he evades, యేదో టైము లిమిట్ పెట్టి ఆ టైములోపల తీసుకుంటే తీసుకున్నట్లు లేకపోతే it must be deemed to have been served on the P. P. and the accused must be given an opportunity to be heard by the court ఇదయినా లిమిట్ చేయగలిగి ఉండాలి. కనుక యివన్నీ మన రామచంద్రారెడ్డిగారు చెప్పినట్లుగా దీనివల్ల మనం సాధించగలిగింది చాలా తక్కువ. ఒకవేళ సాధించగలిగితే యింతకంటే మంచి చట్టం మనం చేయగలిగి వుండాలి. ఈ రెండింటిలో యేదో ఒకటి చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను.

శ్రీ జి. వెంకటేశ్వరరావు (వినుకొండ) :— అధ్యక్షా, ఈ అమెండుమెంటు పూర్తిగా నిరర్థకం కాకుండా చాలా హాస్యాస్పదంగా వుంది. ఎక్స్పీరియన్సులో (ముఖ్యముగా మన అడ్వకేట్సు అందరికీ తెలుసు.) ఇప్పుడున్న చట్టంబట్టి కేసు పెట్ట గలిగితే, ఒక మనిషి మర్డర్ అయినాడు అని వార్తరాగానే 25 మందిని ఎక్యూజ్డు క్రింద చేరుస్తారు. వారక్కడ వుండవలసిన అవసరంలేదు. ఒకరేమో తలమీద దెబ్బతీసి నాడు, ఒకరేమో మొలమీద దెబ్బతీసినాడు, యింకొకడు యింకొక దెబ్బతీసినాడు అని అంతా డైరెక్టు ఎవిడెన్సును పెట్టి ఎఫ్. ఐ. ఆర్. లో తాపీగా రిజిష్టరు అవుతున్నాయి. అట్లాగే అన్ని కేసులలో అవుతున్నాయి. వీటన్నిటికి కోర్టు ఆలోచించి రైటింగ్ కేసు అంటే 30 మందిని, 40 మందిని, 50 మంది పెడుతూ వున్నారు. 307 అంటే ఎక్యూజ్డుయొక్క స్టేటస్‌నుబట్టి ఆధారపడివుంది. అది కనకపోయినా కూడా చిన్న వాడు కొడతానన్నాకూడా 307 క్రింద 10 మందిని పెట్టవచ్చును, ఇద్దర్ని పెట్టవచ్చును. ఆ స్థితిలోవుంది. Nobody has got any respect for the Law which is already in existence and we have got so many laws. Why nobody is respecting the Law? We are not thinking about it అది ప్రధానంగా చూడాలి. ఇప్పుడు కాస్తోకూస్తో the hope of the country is only the Court కాస్త అక్రమంగా చేయబడినాడు, అక్రమంగా శిక్షచేయబడినాడు అంటే, కోర్టుకు వెడితే

ఒకరోజుకాకపోతే, యింకొకరోజున అయినా కొద్దిమందికి న్యాయంజరుగుతుందనే భావన వుంది. దీనినికూడా మనము ఈవిధంగా చేస్తూవచ్చే పక్షంలో కోర్టులోకూడా ఇంకేమీ జరగదు. ఇష్టంవచ్చినట్లు మనుష్యులను యెవరిని అయినా యేమైనా చేయవచ్చుననే, పరిస్థితి వస్తున్నది. ఈనాడు దేవుడు ఎదుట ప్రమాణంచేసి నిజంచెబుతానని చెప్పి అబద్ధాలు చెప్పడం ప్రారంభిస్తారని, అందరికి తెలిసినవిషయమే. వానిని అవతల చెట్టుక్రింద చెప్పమంటే కొంతవరకు నిజంచెబుతారు. ఊర్లో చెప్పాలంటే చాలా నిజంచెబుతారు. కోర్టులలో యెక్కువమంది అబద్ధాలు చెబుతారనేది మనందరికీతెలుసు. మినిస్టరు గారు ఇక్కడ చెప్పిన కారణాలు మరీ బాగాలేవు. "It is proposed to amend the provisions of granting bails so as to make it more difficult for the habitual criminals and criminal committing serious offences to obtain the bail" ఇప్పటికీ ఆ అవకాశముంది. నిజంగా హాబిచువల్ అఫెండర్స్ డేంజరస్ ఎలిమెంట్ అంటే వాళ్ళకు ఎలాగైనా ఏవిధంగాను బెయిల్ యివ్వడంలేదు. బెయిల్ ఇవ్వవలసిన 1-00 P.M
అవసరముకూడా లేదు. ప్రాసిక్యూషన్ ఏజెన్సీ వాళ్ళతో మిలాకత్ అయితే తప్ప అలాంటి వారికి ఎట్టాగూ ఇవ్వరు. డిమాండు రిపోర్టులో వారిని గురించి చాలాక్షుణ్ణంగా వ్రాస్తారు. ఎవ్వరు, ఏ కోర్టు యివ్వరు బెయిల్. ఇపుడు నోటీసు అక్కడాకూడా ఇస్తున్నట్లు లేదు. ఇది సుద్ధ అనవసరము. ఒక చిన్న ప్రమాదం ఇక్కడుంది. మనము ఇక్కడ చేయదమనేది, 389 క్రింద 307 క్రింద అలాగే 376 క్రింద కేసు పెట్టినా 395 క్రింద పెట్టినా, వీటన్నింటిల్లో కూడా అబద్ధం జొప్పడానికి బాగా అవకాశముంది. ప్రస్తుతపరిస్థితుల్లో, రేప్‌చేయకపోయినా చేశారని చెప్పమని ఒకఅమ్మాయిచేత ఈవాళ చెప్పే అవకాశాలు గ్రామాలలో వున్నాయి. ఆ విధంగా చెబుతున్న సందర్భములు కూడా వున్నాయి. అలాంటి దానిలో కోర్టు విన్నతరువాత, ఇది న్యాయం కాదని అయినాకూడా, ఎనార్మస్ ఎవిడెన్స్‌వుంటే, డైరెక్టు ఎవిడెన్స్‌వుంటే ఆ అమ్మాయి ఎవిడెన్స్‌గాని, డాక్టరు ఎవిడెన్స్‌గాని ఆ అమ్మాయి భర్తతో వున్నాకూడా అలాంటి ఎవిడెన్స్‌కు స్కోపు వుంది. ఆ మనిషి ఇలాంటివి చెప్పడానికి స్కోపు వుంది. ఎవిడెన్స్‌లో సంవత్సరమో, అరు నెలలో మూడు ఏండ్లో వేస్తే, అప్పుడు కోర్టుకు వీడు వెళ్ళటానికి అవకాశముంటుంది. ఇప్పటివరకు సెక్షన్ 385 క్రింద. ఆ అవకాశము లేకుండా చేస్తున్నామని అంటున్నారు. సెక్షన్ 307 వినడానికి పెద్దగా వున్నా, దానికికూడా కోర్టు విచారణ మీదట, ఆరు నెలలో, మూడు నెలలో, సంవత్సరమో వేసిన వారున్నారు చాలామంది. అటువంటివారు వెంటనే బెయిల్‌మీద హైకోర్టుకు

వెళ్ళడానికి అవకాశముంది ఇప్పటివరకు. 395 కూడా వినడానికి బాగావున్నా, అసలు డెకాయిటీస్, అసలు హైవేరాబరీస్ వారిని ఎవరినీకూడా ఇంప్లికేట్ చేసే కేసులు చాలా తక్కువగా వున్నాయి. మామూలువాటిమీద పడక కేసులు పెట్టడానికి వీలుంది. ఎఫ్. ఐ. ఆర్. రావడానికి వీలుంది. డైరెక్టు ఎవిడెన్సు రావడానికి వీలుంది. ఆ సందర్భములో అటువంటి వాడికి కోర్టు విన్నమీదట, విచారణమీదట, తక్కువ శిక్ష వేయటానికి అవకాసముంది. అప్పుడు కూడా జామీన్‌మీద అతను బయటకు పోవడానికి వీలులేదని అంటున్నారు. వీటితో ఇంత పొలిటికల్ ఎనిమీస్, ఇంత డిఫరెన్సు బిట్వీన్ వన్ సెక్షన్ అండ్ అదర్ సెక్షన్ వున్నటువంటి చోట్ల చాలా ప్రమాదాలకు దారితీస్తాయి. ప్రజలనందరిని ఇనావాల్వ్ చేయడానికి వీలుంది. కాబట్టి, 385 ఇప్పటికే ఆ సెక్షన్ దారుణంగా వుంది; యదాతథంగా వుంచడం మంచిది. చట్టాలు, అమెండుమెంటులు వీటన్నిటికంటే అసలు ఈ క్రయింకు కారణం ఏమిటి రిజల్టు చూస్తున్నారు గాని క్రయింకుగల కారణాలను ఏమయినా మీరు కలుగనీయకుండా ప్రయత్నం చేయడంలేదు. ఆ ప్రయత్నం చేయండి. విచ్చలవిడిగా బార్లు ఎక్కడబడితే అక్కడ ప్రొహిబిషన్ లేకుండా వుంచడం, ఎక్కడబడితే అక్కడ ప్రభుత్వము యొక్క సారా డిపోలు ఉంచడం, ఈ కార్యక్రమం వల్ల మనకు రు. 300 కోట్లు 400 కోట్లు ఆదాయం వస్తుందని ఎంచడంలో 15 వేల కోట్లు 20 వేల కోట్లు మన మోరల్స్ పడిపోతున్నాయని మనము ఆలోచించడం లేదు. ఈనాడు ఎవరు ఏ క్రైం చేసినా, మీరు వెంటనే చూస్తే వాడు త్రాగి చేస్తున్నాడని కనబడుతున్నది. వాడికి అవలక్షణాలు చేరినందువల్ల చేస్తున్నాడని కనబడుతున్నది. క్లబ్‌లవల్ల చేస్తున్నాడని కనబడుతున్నది. ఇది లేకుండా తగ్గించడానికి ప్రయత్నం చేయండి. చట్టాలను ప్రభుత్వం ఇష్టము వచ్చినట్లు చేస్తూపోతే అవి దుర్వినియోగ మవుతాయి కాని సద్వినియోగము కావు. ముఖ్యంగా దీనిని విత్‌డ్రా చేసుకోవడం చాలా అవసరం. "తెలుగుదేశం అభ్యుదయకరమైన కిపభుత్వమని చెప్పుకొనే వారు ఇంత స్ట్రింజెంట్ లాను తీసుకొని రావలెనని ఎయిమ్ చేయడమే తప్పు. అందుచేత ముఖ్యంగా క్రైంకు కారణం ఏమిటో ప్రధానంగా చూడాలి. ఈవాళ విద్యార్థులు, ఎడ్యుకేటెడ్, నిరుద్యోగులు అందరిలో క్రయింకు దారితీసే పరిస్థితులు మనకు కనబడుతున్నది. షార్టుకట్‌లో డబ్బు సంపాదించాలని, సుఖం పొందాలని అనుకోవడం. ఇవన్నీకూడా నిత్యం ఈ ప్రభుత్వ సారాడిపోల, వచ్చేటటువంటి సినిమాలు మనకు కనబడేవి అన్నీకూడా

కుట్రాళ్ళను ఈ విధంగా చేస్తున్నాయి. All the future is actually eclipsed on account of the things that you are introducing in the society. దీని విషయంలో మనము జాగ్రత్త తీసుకోవలెను. ఒక అమ్మాయి ప్రాస్టిట్యూట్ అని అనగానే తీసుకొనివచ్చి రు. 10 లు జరిమానా వేస్తున్నారు. ప్రాసిక్యూషన్ అని ఏజెన్సీ కోర్టు దగ్గరకు తీసుకొని రాగానే అయిపోయిందని, అక్కడున్న నలుగురు నవ్వగానే అయిపోయిందనీ, శిక్ష వేయగానే అయిపోయిందని అనుకొంటున్నారు. కానీ బయటకు రాగానే ఆమె తిరిగి ఎందుకు చేస్తున్నది? It is not the result that is more important. It is the "Cause" for that particular crime and offence which is more important. So, try to eradicate the particular reasons which are actually creating so many criminals and actually giving way to so many criminals. That is the only request I have to make

శ్రీ ఎం. కిషన్‌రావు (సికింద్రాబాద్) :— అధ్యక్షా, నిజానికి ఈ బిల్లును ఒక అడ్వకేటుగా సమర్థించడానికి కొంత కష్టమైన విషయం. గౌరవ సభ్యులు పెద్దలు ఎన్. వెంకటరత్నంగారు, రామచంద్రారెడ్డిగారు వారు చెప్పిన అభిప్రాయాలు, వాస్తవములో మనము ఒక శాసనాన్ని చేసేటప్పుడు ఆలోచన చేయవలసిన అవసరముందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. సెక్షన్ 302 మర్డర్, 307 అటెంప్ట్ టు మర్డర్, 378 రేప్, 395 డెకాయిటీ ఇవి కాకుండా నానుబెయిలబుల్ సెక్షన్స్ ఎన్నో వున్నాయనేది తెలుసు. దానికంటే ప్రత్యేకంగా వీటికి ఒక అపర్చునిటీ యివ్వాలనేది ఈవేళ నాకు క్రొత్తగా వినబడుతున్నది. ప్రాక్టీసుచేసే లాయరుకు తప్పకుండా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు లేకపోతే ప్రభుత్వముయొక్క అడ్వకేటుకు నోటీసు ఇచ్చిన తరువాత మాత్రమే వారు బెయిల్ గ్రాంట్ చేయడమనేది వచ్చేటటువంటి పద్ధతి. ప్రిన్సిపుల్స్ ఆఫ్ నాచురల్ జస్టిస్ అనండి లేకపోతే అపర్చునిటీ అనండీ అది ప్రతి కోర్టులో ఫాలో అవడం జరుగుచున్నది. దీన్ని తీసుకొని రావలసిన అవసరము ఎందుకు వచ్చింది? ఇది అర్థము కావడంలేదు. ఇందులో 'హాబిచువల్ అఫెండర్స్' అనేటటువంటిది, రేప్ చేసేవాడు హాబిచువల్ అఫెండర్ అవునా కాదా అనేదానికి డెఫినిషన్ చూస్తే కొంచెము కష్టమయినదే. అదేవిధంగా అటెంప్ట్ టు మర్డర్ - మర్డర్ కాని ఇవన్నీ కాదు. అసలు హాబిచువల్ అఫెండర్ ఎవరు అంటే థెఫ్ట్ వుంటుంది లేకపోతే ఇంకేదయినా వుంటుంది. కాని ఇలాంటిది మాత్రమే హాబిచువల్ అఫెండర్

అని అనడం సరియైనది కాదు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకోండి. గౌరవ సభ్యులు ఓంకార్‌గారు చెప్పిన దానితో నేను అంగీకరించను గాని, అసలు వాస్తవంలో లీగల్‌గా చూస్తే, ఇపుడు ఆపర్చునిటీ డిసిప్లినరీ పవర్స్ ఏపైతే జడ్జిగారికి వుందో వారు డిసిప్లినరీ పవర్స్ యూజ్‌చేసి, వారు చార్జిషీట్ చేసిన తరువాతనో లేక ఎఫ్.ఐ.ఆర్ చూచిన తరువాతనో వాటిని చూడగానే వెంటనే ప్రభుత్వముయొక్క ప్లీడరుకు ఇన్‌ఫార్మ్‌చేసి ఇవ్వడం అది అంతా సహజమైన విషయం, జరుగుచున్న విషయం కూడా. దీనిని ప్రత్యేకంగా తీసుకొని రావలసిన అవసరము ఎందుకు వచ్చిందన్న విషయం క్షుణ్ణంగా ఆలోచించవలసిన అవసరమున్నది. అందువల్ల గౌరవనీయులైన మంత్రిగారికి సవినయంగా మనవి చేసేది ఏమిటంటే ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపి మొత్తము నాన్‌బెయిలబుల్ అఫేన్స్‌కు పెట్టాలా లేకపోతే ఇకదేనికి పెట్టాలి? ఏదివుంటే బాగుంటుంది? ఇదిలేకపోతే బాగుండదు? అనేది దీర్ఘంగా ఆలోచించిచేస్తే బాగుంటుంది. నిజంగా క్రిమినల్ ప్రొసీజర్‌కోడులో దానిని మనము వ్యతిరేకిస్తున్నామనేది అనుమానము కలుగుతున్నది నాకు. ఇలాంటి 'లా' ను తయారు చేయడం అంత సమంజసము కాదేమో, గౌరవ అమాత్యవర్యులు దయచేసి తిరిగి దీని కన్సిడర్‌చేసి - విత్‌డ్రా చేసుకోవడం కంటె కొంచెము సెలెక్టు కమిటీకి పంపితే బాగుంటుందేమోనని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

SRI A. MADAN MOHAN :— Sir first of all the Government does not seem to be clear as to why it is proposing this amendment Now from the Hon'ble Members, speaking from both the benches, it gives me an impression that enough home work was not done or least the members of the Ruling Party were also not apprised of the proposals of the amendment There seems to be some confusion prevailing. First of all if the Hon'ble Minister can enlighten the House as to what necessitated to bring this amendment and as to what are the compelling reasons which prompted the Government or the Minister to hasten this process in this particular situation. What are the extraordinary situations that have arisen in our State, particularly that warranted such an amendment. If that is made clear, other exercise in this House can be averted.

Now, as Mr. Kishan Rao has suggested it should be referred

to the Select Committee My feeling is, once you go on doing, then you can find - there is a justif cation in bringing such an amendment - or at least a relook is very essential. The exercise by the Select Committee would be of a greater value - otherwise it will be only an exercise in futility I hope the Hon'ble Minister would enlignten the House as to what necessitat d him brirg this amendment.

MR. SPEAKER : He will do so, in his reply.

SRI MADAN MOHAN :— Sir, I do not mind for it.

శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీ :— అధ్యక్షా, ఇది వాస్తవంగా సెంట్రల్ యాక్టు. దీనిని మొట్టమొదటిగా ఇక్కడ మన రాష్ట్రములో దీనికి ఈ రకమైన సవరణ తీసికొని రావడం అధికారాలను మరింత విస్తృత పరచటానికి ఉపయోగపడు తుంది. చాలా మంది గౌరవ సభ్యులు చెప్పారు. అడ్వకేట్స్‌కూడా చెప్పారు. కిషన్‌రావుగారు సెలెక్టు కమిటీకి పంపమని అంటున్నారు. లంచగొండుల అనర్థములు చాలా వున్నాయి. మాల్‌ప్రాక్టీస్ చేసే అధికారులకు పెద్ద అవకాశాలు ఇప్పటికీ వున్నాయి. దానిని అరికట్టడానికి కొంత స్కోపు వున్నప్పటికీ మనమే త్వరపడి మన రాష్ట్రములోనే ఈ అమెండ్‌మెంట్‌ని తీసుకురావలసిన అగత్యము, అవసరము అంతరార్థము అంతగా కనబడలేదు. అందుకని ఈ బిల్లు తీసుకురావలసిన అవసరం లేనపుడు యిపుడు తొందరపడి యీ బిల్లును పాస్ చేసేదానికన్నా సభ్యులు చాలామంది యిక్కడ చెప్పినట్లుగా యిది జాయింటు సెలెక్టు కమిటీకి రిఫర్ చేసి క్షుణ్ణంగా అక్కడ చర్చలు జరిపిన తరువాత పాస్ చేస్తే మంచిది. లేకపోతే ఈ యాక్టును అమలు పరచే అధికారులకు యింకా ఆయుధాలు సమకూర్చి తరువాత వారిముందు శరణు కోరడం అవుతుంది. అటువంటి యాక్టును తెచ్చి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి చెడ్డ కీర్తిని తెచ్చుకోకుండ సెలక్టు కమిటీకి దీనిని పంపితే మంచిదని నా అభిప్రాయం.

శ్రీమతి గ్రంధి మాధవి (విశాఖపట్నం-1) :— అధ్యక్షా, ఈ రోజున ప్రవేశ పెట్టిన 1984 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌కు తెస్తున్న ఎమెండుమెంటును నేను సమ రిస్తున్నాను. ఎందుకంటే యిక్కడ ఆబ్జెక్టివ్స్ అండ్ రీజన్స్‌లోకూడా క్లియర్‌గా తెలియజేసారు. కమ్యూనల్ అఫెండర్స్‌గాని, హాబిట్యువల్ అఫెండర్స్‌గాని ఎవ

రయినా వుంటే వారు ఎప్పుడు అయితే నేరాలు చేస్తారో మరల తిరిగి చేయకుండా వారికి కోర్టువారు బెయిల్ యివ్వకుండా చేయాలనే వుద్దేశంతో యీ ఎమెండుమెంటు తీసుకు వచ్చారు. అది హర్షింపదగినదే కాని యిందులో కొన్ని సెక్షన్స్ 302, 307 సెక్ష న్సులో ఎమెండుమెంటు క్లియర్‌గా పెట్టారు. అదే కాకుండా కమ్యూనల్ రైట్స్ చేసి వారిని పబ్లిక్ న్యూసెన్స్ చేసే వారికికూడా బెయిల్ యివ్వకుండా వుంటే వారు కూడా యిమీడియట్‌గా నేరాలు చేసే అవకాశం వుండదు. ఇక్కడ కొంతమంది సభ్యులు వారి వుద్దేశ్యాలు తెలియజేశారు. ఈ బిల్లువల్ల జ్యుడిషియరీ పవర్సులో ఇంటర్‌ఫియరెన్స్ అవుతుందన్నారు. అది సరయినది కాదు. ఏ చట్టాన్ని రూపొం దించిన తరువాత సమాజంలో వచ్చిన మార్పుల ప్రకారంగా ఆ చట్టాలను మెరుగు పరచవలసిన అవసరం వుంటుంది. సాంఘిక మార్పులు మెరుగు చేయడానికి చట్టంలో మార్పులు తీసుకురావాలి. సాధారణంగా ఎవరికయినా బెయిల్ యిచ్చేటప్పుడు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు కూడా నోటీసు యివ్వడం జరుగుతుంది. అయితే నాన్ బెయిలబల్ అఫెండర్స్ వున్నప్పుడు మాత్రమే దానికి సంబంధించిన కొన్ని సెక్షన్సుకు ఎమెండు మెంట్సు తెస్తూ కోర్టులు బెయిల్ యివ్వకుండా అరికట్టడానికి యిది చేయడం జరిగింది. సభ్యుల సూచనల ప్రకారంగా ఏ సవరణలు ప్రభుత్వం తీసుకువచ్చినా సర్కమస్టెన్సెస్ ఆఫ్ ది కేసెస్ చూచుకుని చేస్తే యీ చట్టం ఇంప్లిమెంటేషన్‌లో స్ట్రిక్ట్‌గా అమలు జరిపినప్పుడు అందులో కమ్యూనల్ అఫెండర్స్‌ను, పబ్లిక్ న్యూసెన్స్ కలుగజేసే వారిని కూడా చేరిస్తే అందరి అపోహలు తొలగిపోతాయి. నేను ఈ సవరణ ఆమో దిస్తున్నానని తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. రామకృష్ణారావు :— ఈ సవరణ తీసుకురావడానికి యిప్పుడే ఉన్న అధికారాలు చాలక కొత్త అధికారాలను అధికారులకు కావాలని అప్పచెప్పటానికి ఈ ఎమెంటుమెంటు తీసుకువచ్చినట్లు అవుతుందని మనవి చేస్తున్నాను.

SRI A. MADAN MOHAN :— The Hon. Lady Member was referring to Communal Offenders and those committing public nuisence But nothing is mentioned about that in the statement of objects and reasons. Probably, she has misunderstood it for habitual offenders They are two different and distinct things.

శ్రీమతి గ్రంధి మాధవి :— నేను అన్నది కమ్యూనల్ అపెండర్స్, పబ్లిక్ న్యూసెన్సు చేసేవారిని కూడా నాన్‌బెయిల్‌లబుల్ అఫెండర్స్‌గా చేర్చాలన్నది నా ఉద్దేశ్యము.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— హైకోర్టుగాని సెషన్స్ జడ్జిగాని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు నోటీసు యివ్వకుండా వారు చెప్పినది వినకుండా బెయిల్ ఇస్తారా ? అందువలన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ చెప్పినది విని జడ్జిలు బెయిల్ యివ్వాలని పెట్టడం మంచిది కాదు. అటువంటి పరిస్థితులలో ఈ ఎమెండుమెంటును ఎందుకు తీసుకువచ్చారో నాకు అర్థం కావటంలేదు. After hearing them or giving an opportunity, కోర్టులలో జడ్జిలు బెయిల్ యివ్వడానికి రీజనబుల్ కారణాలు ఉంటేనే యిస్తున్నారు. అందువలన ఇప్పుడు ఈ ఎండుమెంటు తీసుకురావడానికి గల ప్రత్యేక కారణాలు ఏమిటి ? అనేది చెప్పాలి. Even now opportunity is being given to the Prosecution to argue its case You cannot bar it Even if they oppose the bail vehemently, still the Court can give bail.

శ్రీ వై. రామకృష్ణుడు :— నేను అది క్లారిఫై చేస్తాను. జడ్జిలు ప్రాసిక్యూటర్సు చెప్పిన తరువాతనే బెయిల్స్ యిచ్చి వుండవచ్చును. కాని దాని కొరకు యాక్టులో ప్రొవిజన్ లేదు. ఇప్పుడు డెఫినెట్‌గా ప్రాసిక్యూటర్స్‌కు నోటీసు ఇచ్చి నాన్ బెయిలబుల్‌గా ఉన్న కేసులలో బెయిల్స్ యివ్వాలనే ఈ ఎమెండుమెంటు ఉద్దేశ్యం. జడ్జిలు బోత్ సైడ్స్ ఆర్గ్యుమెంటు విన్నతరువాతనే బెయిల్ ఇవ్వాలని దీని ఉద్దేశ్యం.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— మీరు యీ బిల్లును యాక్టు చేస్తున్నప్పుడు ఎవరు అయితే బెయిల్‌మీద తప్పించుకుంటున్నారో వారిని తీసుకురావడంలేదు. ఆర్థికపరమైన నేరాలు చేసేవారు వుంటారు. వారికి బెయిల్ యివ్వకూడదు. ఆహారంలో కల్తీ చేసేవారు ఉంటారు. బెయిల్ ఇవ్వకూడదు. అప్పుడు గోపాల్‌రెడ్డి అనే స్మగ్లర్ విషయంలో ఏమి జరిగిందంటే గ్రౌండ్సు తెలుగులో యిచ్చారని ఇంగ్లీషులో యివ్వలేదనే సాకుతో వారిని వదలిపెట్టడం జరిగింది. అటువంటివారి విడుదల విషయంలో పబ్లిక్ ఇంటరెస్టు చూచుకొని వారిని విడుదల చేయకూడదు. When there is an opportunity for further appeal to the highest court when the Court is satisfied that there is no harm in setting this man at liberty till the case is finally heard. అనే విషయంమీద ఒకరు ఒక ఒపీనియన్‌కు

వస్తున్నప్పుడు దానికి యీ ఎమెండుమెండు పెట్టి ఇంకా యింపార్టెంటు విషయాలను వదలిపెట్టడం మంచిది కాదు. అందువల్ల ఈ ఎమెండుమెంటు తీసుకువచ్చే ముందు లా డిపార్టుమెంటు దీనికి కాజువల్‌గా పెట్టకుండా దీని పూర్వాపరాలు ఆలోచించి చేసి వుంచే బాగుండేది. The only way for the Minister is to withdraw the Bill or refer it to the Select Committee so that a comprehensive report is given by the Select Committee so as to enable to bring back fresh legislation

శ్రీ వై. రామకృష్ణుడు :— ఇది గవర్నమెంటు అన్నీ ఎగ్జామిన్‌చేసే చేసినది. గౌరవ సభ్యులు కొన్ని విషయాలు చెప్పారు. అందువల్ల దీనిని సెలెక్టు కమిటీకి పంపించడానికి నాకు అభ్యంతరం లేదు. ఇప్పుడు పోలీసువారికి ఫుల్ పవర్సు యివ్వడం కాని, జుడిషియరీనుంచి పవర్సు తీసివేయడంకాని యిందులో ఏమీలేదు. ఇందులో వున్న ఎమెండుమెంటు ఏమిటంటే సింపుల్‌గా పబ్లిక్ ప్రాసిక్యూటరుకు నోటీసు యిచ్చి మాత్రమే బెయిల్ యివ్వాలని తీసుకరావడం జరిగింది. సభ్యులు చెప్పిన సూచనలను పరిశీలించడానికి ప్రభుత్వానికి ఏమీ అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్ :— దీనిని తీసుకరావడానికి కారణాలు ఏమిటని సభ్యులు అడుగుతున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు :— ఉత్తరప్రదేశ్‌లో, మధ్యప్రదేశ్‌లో డెకాయిట్స్ చేసిన పనులవల్ల వారు ఆర్డినెన్సుచేసి సి.ఆర్.పి.సి. కి ఎమెండుమెంటు తీసుకువచ్చారు. మన రాష్ట్రంలో లా అండ్ ఆర్డరు సిట్యుయేషన్‌ను కూడా దృష్టిలోపెట్టుకొని యీ అమెండుమెంటు తీసుకరావడం జరిగింది.

SRI A. MADAN MOHAN :— Uttar Pradesh and Madhya Pradesh have Chambal valleys and dakus. Can he name any valleys and dakus here

శ్రీ వై. రామకృష్ణుడు :— ఈ డెకాయిటీ కేసులు జరిగినవి ఉత్తర ప్రదేశ్ మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోనే కాకుండా మన ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాదు నగరంలో చాలా డెకాయిటీలు జరిగాయి.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్. ఇప్పుడు పబ్లిక్ ప్రాసిక్యూటర్సుకి నోటీసు యిచ్చినతరువాత, విన్న తరువాత బెయిల్ యివ్వడం జరుగు

తోందని గౌరవ సభ్యుడు చెప్పారు. చట్టంలో లేదన్నారు. అడ్మినిస్ట్రేటివ్ ఇన్‌స్ట్రక్షన్సు వున్నాయి. ఇప్పటికే వుండడంవల్ల పబ్లిక్ ప్రాసిక్యూటర్సు కావాలని హాజరుకాకుండా, ఆ బెయిల్ పిటిషనుకు రిప్లయి యివ్వకుండా, కోర్టుజడ్జీతో సహకరించకుండా చాలా అవస్థలు పెడుతున్నారు. ఇంక ఆక్టులోకూడా చేస్తే, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వచ్చేవరకూ, అదికూడా ఆమోదించేవరకూ, జడ్జి తీర్పు విడుదలచేయలేని స్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే పబ్లిక్ ప్రాసిక్యూటర్ల అబ్జెక్షన్సువల్ల న్యాయంగా విచారించవలసిన వాటికి న్యాయం చేయలేక పోతున్నట్లుగా కనిపిస్తున్నది. చట్టంలో లేదుకనుక పెడుతున్నామని మంత్రిగారు అంటున్నారు. ఇంకా విశేష అధికారాలు ఇస్తే ఎట్లా ?

శ్రీ పై. రామకృష్ణుడు :— అధ్యక్షా, పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు విశేషాధికారాలు ఇవ్వడంలేదు. నోటీసు యిచ్చి, వారేంచెబుతారో విని, ఆ తరువాత ఉభయుల ఆర్గ్యుమెంట్సు విని, తీర్పుయివ్వడం జరుగుతుంది. తీర్పు విషయంలో జడ్జిగారికే అధికారం ఉంటుంది.

SRI A. MADAN MOHAN :– I requested the Minister through you, first of all to spell out the impelling reasons which warranted him to bring forward this amendment Till now he has not said anything more than notice will be served Where is the need even to introduce this amendment of creating a situation where notice becomes essential to the Public Prosecutor. ? We should know the circumstances which warrant us He should able to cite here such things where in offences they are left free without proper restriction with the result the crime is on the increase He should be able to substantiate with the statistics of crimes. Without saying anything, if he just says they have a right, that right is also subject to the democratic norms and also the scrutiny of the Assembly.

శ్రీ పై. రామకృష్ణుడు :— అధ్యక్షా, ఇటువంటి హాబిట్యువల్ అఫెండర్సు శిక్ష పడినప్పుడు బెయిల్ తెచ్చుకుని అనేక నేరాలు చేస్తున్నారనే ఉద్దేశంతో ఈ సవరణ తెచ్చాము. కంపల్సరీగా నోటీసు యిస్తే, కొంత ఆర్గ్యుమెంటు జరిగి, ఏది న్యాయమో చూసి జడ్జిగారు తీర్పు ఇస్తారని ఈ సవరణ తెచ్చాము. ఉదాహరణకు ఒక కేసులో నేరస్తుడు బెయిల్ తెచ్చుకుని 45 డెకాయిట్సు చేశాడు. అటువంటివారి గురించే ఇది

తెచ్చాము. ఉత్తరప్రదేశ్ డెకాయిట్ యాక్టు ఆధారంగా ఇది చేయడం జరిగింది. ఏది ఏమైనా సెలెక్టు కమిటీకి పంపడానికి నాకు అభ్యంతరం లేదు. కమిటీ అభిప్రాయం విన్నతరువాతే చేద్దాము.

SRI E. VASUDEVA RAO :— Under the Criminal Procedure Code rules have been framed where every bail application has got to be opposed by the Public Prosecutor or the Assistant Public Prosecutor. Therefore, I think to get into the purview of the Cr. P. C., the main Act itself, this provision must have been introduced

శ్రీ పి. చంద్రశేఖర్ :— అధ్యక్షా, దీనితో రెండుక్లాజులు తీసుకువస్తున్నారు. 2 (ఎ) లో సస్పెన్షన్‌కోసముంది. ప్రాసిక్యూషన్‌కి ఛాన్సు ఇవ్వాన్నారు. కానీ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు గవర్నమెంటు సర్వెంట్సు కాదు. ఎన్ని గంటలు పనిచేస్తే ఆ ప్రకారం పే చేస్తారు. ఉదయం గం. 10-00 నుండి సాయంత్రం గం. 5-00 వరకు వారు కోర్టులో ఉండరు. జడ్జీలుమాత్రమే ఉంటారు. సమయం ప్రకారం పని జరుగదు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లని వెదకాలంటే అడ్వకేట్లు పరుగెత్తాలి. అంటే అడ్వకేట్సుని మనం డిగ్రేడ్ చేస్తున్నామన్నమాట. సస్పెన్షన్ తర్వాత బెయిల్ తీసుకోవడం అనేది అతని రైట్. సుప్రీంకోర్టు జడ్జి కృష్ణయ్యర్ గారు స్పష్టంగా చెప్పారు. 'Bail is a fundamental right of a person'. How can you restrict ? F. I. R. is only a document అలిగేషన్ ఉంటుంది కాని డీటెయిలుగా వుండదు. అటువంటి దానిపైన ఎఫ్. ఐ. ఆర్. లో ....

SRI A. MADAN MOHAN :— Point of order, Sir. My friend has not really read the amendment. It is not in respect of bail. It is at the final stage, in respect of suspension of the sentence ...

SRI P. CHANDRASEKHAR :— Section 30 is there. So, in my opinion

MR SPEAKER :— Let us refer the Bill to the Select Committee.

శ్రీ జి. వెంకటేశ్వరరావు :— అధ్యక్షా, సెలెక్టు కమిటీకిగూడా పంపవలసిన పనిలేదు. అమెండుమెంటే దారుణమైనది. 389 అనేది సస్పెన్షన్‌కి సంబంధించి

నది. బెయిల్‌కి సంబంధించినది కాదు. కోర్టు ఒక కన్‌క్లూషన్‌కు వచ్చినతరువాత యిచ్చేది. దానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ని పిలవడం అనేది ....

మిస్టర్ స్పీకర్ :— సెలెక్టు కమిటీలో మీ అభిప్రాయాలు చెప్పండి. మిమ్మల్నికూడా మెంబర్‌గా వేస్తాము.

SRI Y. RAMAKRISHNUDU :— Sir, I beg to move :
"That the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 1984 be referred to a Select Committee consisting of the following members :

1. Sri Y. Ramakrishnudu,
   Minister for Law and Municipalities,
2. „ M. Kishan Rao,
3. „ P. Chandrasekhar,
4. „ Nissankararao Venkataratnam,
5. Smt. Grandhi Madhavi,
6 Sri D Satyanarayana,
7. „ E Vasudeva Rao,
8. „ K Ramachandra Reddy,
9. „ M. M J. Thomas Choudary,
10. „ K. Appala Naidu,
11. „ P. Ramachandra Reddy,
12. „ K. Venkateswara Rao,
13. „ D. Munuswamy,
14. „ G. Venkateswara Rao,
15. „ M. Venkaiah Naidu
16 „ Mohd. Rajab Ali."

MR. SPEAKER :— Motion moved.

The question is :

" That the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Code Bill, 1984 be referred to a Select Committee consisting of the following Members :

1. Sri Y Ramakrishnudu,
   Minister for Law and Municipalities,
2. ,, M. Krishna Rao,
3. ,, P. Chandrasekhar,
4. ,, Nissankararao Venkataratnam,
5. ,, Smt. Grandhi Madhavi,
6. Sri D. Satyanarayana,
7. ,, E. Vasudeva Rao,
8. ,, K. Ramachandra Reddy,
9. ,, M. M. J. Thomas Chowdary,
10. ,, K. Appala Naidu,
11. ,, P. Ramachandra Reddy,
12. ,, K Venkateswara Rao,
13. ,, D. Munuswami,
14. ,, G. Venkateswara Rao,
15. ,, M. Venkaiah Naidu,
16. ,, Mohd. Rajab Ali."

(Pause)

The motion was adopted and the Bill was referred to Select Committee.

MR. SPEAKER :— I nominate Sri Y. Ramakrishnudu, as Chairman of the Committee.

The House now stands adjourned till 8-30 a. m. to-morrow.

1-29 p m.

(The House then adjourned at 1-39 p. m. till 8-30 a. m. on Thursday, the 28th June, 1984).